


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

GSTIN 37AMRPM5719R1ZX

RNI-APTEL/2023/88162


## ఎల్‌నినోతో పెరిగిన విద్యుత్ డిమాండ్




ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 197 | గురువారం 23- 07 -2026 | పేజీలు : 12 | వెల-3 | No: KNL/3-77(D)/2026-2028









# మూడోరోజూ పార్లమెంట్‌లో గందరగోళం

### విపక్షాల నిరసనలతో హోరెత్తిన సభ

### నల్ల చొక్కలాతో పార్లమెంట్ ముందు విపక్షాల నిరసన

వరుసగా మూడో రోజు కూడా పార్లమెంట్‌లో గందరగోళం నెలకొంది. విపక్ష సభ్యులు వాయిదా తీర్మానాలపై చర్చకు పట్టబట్టడంతో ఉభయ సభలు వాయిదా పడ్డాయి. బుధవారం కూడా లోక్‌సభ, రాజ్యసభలో గందరగోలం నెలకొన్నది. దీంతో రెండు సభలు 12 గంటల వరకు వాయిదా పడ్డాయి.తాము ఇచ్చిన వాయిదా తీర్మానాలపై చర్చ చేపట్టాలని లోక్‌సభలో విపక్షాలు డిమాండ్ చేశాయి. సభను ఆర్డర్‌లోకి తెచ్చేందుకు స్పీకర్ ఓం బిర్లా ప్రయత్నించారు. కానీ ఫలితం కనిపించలేదు. ప్రశ్నోత్తరాల సమయం జరిగే రీతిలో విపక్షాలు సహకరించాలని ఆయన కోరారు. ఎటువంటి సమస్యపైన అయినా చర్చ చేపట్టేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని అన్నారు. కానీ విపక్ష సభ్యులు వినిపించుకోలేదు. నినాదాలు చేశారు. దీంతో సభను మధ్యాహ్నం 12 గంటలవరకు వాయిదా వేశారు. రాజ్యసభలో కూడా విపక్షాలు సీజేపీపై లాఠీచార్జ్ అంశాన్ని చర్చించాలని పట్టుపట్టాయి. కానీ చైర్మెన్ సీపీ రాధాకృష్ణన్ వ్యతిరేకించారు. గందరగోళ నేపథ్యంలో సభను 12 వరకు వాయిదావేశారు. మరో వైపు విపక్ష ఎంపీలు ఇవాళ నల్ల దుస్తులు ధరించి నిరసన వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఆవరణలో ప్లకార్డులు పట్టుకుని ప్రదర్శన చేశారు. నీట్ పేపర్ లీకేజీ అంశంలో చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులపై లాఠీఛార్జ్‌కు నిరసనగా నల్ల దుస్తులు ధరించినట్లు కాంగ్రెస్ ఎంపీ పవన్ ఖేరా ఆరోపించారు.



# భోగాపురం రండి !

## భోగాపురం విమానాశ్రయ ప్రారంభోత్సవానికి ఆహ్వానం

- ఢిల్లీలో ప్రధానితో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ
- ఆగస్ట్ 1న జరగనున్న కార్యక్రమానికి ప్రభుత్వం భారీ ఏర్పాట్లు
- ప్రత్యేక బాధ్యతలతో నలుగురు ఐఏఎస్ అధికారుల నియామకం
- ఉత్తరాంధ్ర అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తుందని అంచనా

ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ఆగస్ట్ 1వ తేదీన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాల్సిందిగా ప్రధానిని స్వయంగా ఆహ్వానించారు. రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై కూడా ఇరువురు నేతల మధ్య చర్చ జరిగినట్లు తెలుస్తోంది. ఇవాళ మధ్యాహ్నం ఢిల్లీలోని పార్లమెంట్ హౌస్‌లో ప్రధాని మోదీతో చంద్రబాబు భేటీ అయ్యారు. ముఖ్యమంత్రితో పాటు కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, భూపతిరాజు శ్రీనివాసవర్మ, ఎంపీలు లావు శ్రీకృష్ణదేవరాయలు, కలిశెట్టి అప్పలనాయుడు ఈ సమావేశంలో పాల్గొన్నారు. భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధికి అత్యంత కీలకమని, దీని ప్రారంభోత్సవానికి తప్పక రావాలని వారు ప్రధానిని కోరారు.మరోవైపు భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోంది.


మిగతా2లో


## పిల్లలను చదివించే ప్రతి తల్లికి వందనం



### తల్లికి వందనం నిధుల విడుదలపై లోకేశ్

రాష్ట్రవ్యాప్తంగా 'తల్లికి వందనం' నిధులను కూటమి ప్రభుత్వం బుధవారం విడుదలకు రంగం సిద్ధం చేసింది. అర్హులైన విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.13 వేలు జమ చేయనుంది. తల్లికి వందనం

## 'అమ్మఒడి'తో జగన్ వెన్నుపోటు.. 'తల్లికి వందనం'తో వెలుగులు



### తల్లికి వందనం పథకం కింద రెండో ఏడాది నిధులు విడుదల

# పదేళ్లలో 152 పేపర్ లీక్ కేసులు



- ఒక్క దాంటలో కూడా దోషులను తేల్చలేదు
- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందే
- ప్రధాని మోడీ క్షమాపణలు చెప్పాల్సిందే
- మీడియా సమావేశంలో రాహుల్ గాంధీ డిమాండ్

గత 10 ఏళ్లల్లో 152 పేపర్ లీక్ ఉదంతాలు వెలుగు చూశాయని కాంగ్రెస్ నేత, లోక్‌సభలో విపక్షనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఒక్క కేసులో కూడా దోషులు ఎవరో తేలలేదని అన్నారు. నీట్ పేపర్ లీక్ ఉదంతంపై ఉద్యమిస్తున్న యువతకు మద్దతుగా రాహెల్ గాంధీ బుధవారం ఏర్పాటు చేసిన పత్రికాసమావేశంలో కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. ప్రస్తుత ప్రభుత్వ పాలనలో విద్యావ్యవస్థ మొత్తం రిగ్గింగ్ బారిన పడిందని ఆరోపించారు. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పనితీరు అసమర్థంగా, అవినీతిమయంగా ఉందని

## కాంగ్రెస్ అగ్రనేతల అరెస్ట్‌కు నిరసన

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ తదితరుల అరెస్ట్‌ను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో భారీ నిరసన ప్రదర్శనలు చేపట్టింది. కొడంగల్ ర్యాలీలో సిఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..భాజపా అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ప్రశ్న పత్రాలను అమ్ముకుంటున్నారని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. దిల్లీలో నిన్న రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ అరెస్టును వ్యతిరేకిస్తూ కొడంగల్‌లోని అంబేద్కర్



**కొడంగ్‌లో రేవంత్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ**

**ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు సిఎం డిమాండ్**

## విద్యార్థులను తప్పుదోవ పట్టిస్తున్నారు.. ప్రతిపక్షాలపై రాజ్‌నాథ్ సింగ్ ఫైర్

- యువతను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారన్న రక్షణ మంత్రి
- యువతకు అన్యాయం జరగనివ్వబోమని రాజ్‌నాథ్ భరోసా
- విద్యార్థులు, యువత సంక్షేమానికి పూర్తిగా కట్టుబడి ఉందని హామీ
- చర్చ జరగాల్సిన వేదిక పార్లమెంటేనని వ్యాఖ్య
- ప్రతిపక్షాలు తమ అభిప్రాయాలను వీధుల్లో కాకుండా సభలో వెల్లడించాలని హితవు



## చైనా ఓపెన్‌లో సింధు, ఆయుష్ శుభారంభం

- రెండో రౌండ్‌కు చేరిన పీవీ సింధు
- ఉన్నతి హూడాపై 21-14, 9-21, 21-10 తేడాతో విజయం
- గతేడాది ఇదే టోర్నీలో ఉన్నతి చేతిలో ఎదురైన ఓటమి



## పోలీసును పాయింట్ బ్లాంక్ రేంజ్‌లో కాల్చి చంపిన ఉగ్రవాది

- వెలుగులోకి సీసీటీవీలో ఉగ్రదాడి దృశ్యాలు
- పోలీసు వద్దకు వచ్చి పాయింట్ బ్లాంక్‌లో కాల్పులు
- కాల్పుల తర్వాత ఉగ్రవాది పరార్
- ఘటనతో లాల్‌చౌక్ ప్రజల్లో భయాందోళన
- దాడి బాధ్యత వహించిన టీఆర్ఎఫ్ ఉగ్రసంస్థ



## తమ్మినేని సీతారాంపై సమగ్ర విచారణకు ఆదేశించాం

- స్పీకర్‌గా ఉన్నప్పుడు నీతులు చెప్పిన తమ్మినేని దారుణాలకు ఒడిగట్టాడన్న అచ్చెన్నాయుడు






# కాంగ్రెస్ అగ్రనేతల అరెస్ట్‌కు నిరసన

కూడలిలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈసందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ... నీట్ ప్రశ్నపత్రాలను పల్లీబఠానీల్లా కోట్ల రూపాయలకు అమ్ముకున్నారని ధ్వజమెత్తారు. రాజకీయ పార్టీలకతీతంగా దేశవ్యాప్తంగా నిరసనలు జరుగుతున్నాయని, ప్రజా ఆందోళనలు పరిగణనలోకి తీసుకుని ధర్మేంద్ర ప్రదాన్‌ను కేంద్ర మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. నీట్ ప్రశ్నపత్రాలు అమ్ముకున్న వారిని అరెస్టు చేసి జైల్లో పెట్టాలన్నారు. లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో ధర్మేంద్రప్రదాన్ చెలగాటం ఆడారు. ఆయన రాజీనామా చేయాలని దిల్లీలో యువత ఆందోళన చేపట్టింది. పార్లమెంటరీ వ్యవస్థలో ప్రజా సమస్యల్ని ప్రస్తావించడం ప్రజాప్రతినిధుల బాధ్యత. 20వ తేదీ నుంచి ప్రారంభమైన పార్లమెంట్ ఉభయసభల్లో.. ప్రశ్నపత్రాల లీకేజీ అంశంపై చర్చించాలని కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి అడిగినా ప్రభుత్వం అనుమతించడం లేదు. లోక్‌సభ స్పీకర్ అంగీకరించడం లేదు.ప్రజాస్వామ్యానికి ఇది దురదృష్టకరమైన పరిస్థితి. దిల్లీ పోలీసులు రాహుల్‌గాంధీని కొడితే ఆయన ముక్కులో నుంచి రక్తం కారింది. ఈ దేశం కోసం రక్తం చిందించడంలో రాహుల్ గాంధీ మొదటివారు కాదు.. చివరివారూ కాదు. ఆనాడు మహాత్మాగాంధీ తెల్లదొరలతో కొట్లాడి దేశానికి స్వాతంత్య్రం తెచ్చారు. గాంధీజీని పొట్టన పెట్టుకున్న గాడ్సే వారసులు మీరు అంటూ భాజపాపై తీవ్ర విమర్శలు చేశారు. అంబేద్కర్ అందించిన రాజ్యాంగం సాక్షిగా రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీపై కేంద్ర ప్రభుత్వ, పోలీసుల పాశవిక దాడికి ఖండిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నీట్ పరీక్ష పేపర్ లీక్‌తో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు.విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడారని మండిపడ్డారు. ధర్మేంద్ర ప్రధాన్‌ను అరెస్టు చేసి, పేపర్ లీక్ చేసిన వాళ్లను జైల్లో పెట్టాల్సింది పోయి.. విద్యార్థులపై పాశవిక దాడి జరిపారని ఫైర్ అయ్యారు. ఆడపిల్లలపై దాడి చేశారని.. విద్యార్థుల తలలు పగలగొట్టారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. పదుల సంఖ్యలో విద్యార్థులు కనిపించడంలేదని, వారిని ఎక్కడికైనా తీసుకెళ్లారా? లేక కిడ్నాప్ చేశారో తెలియదన్నారు. విద్యార్థులకు మద్దతుగా రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ.. ప్రధాని ఇంటి ముందు నిరసన చేపట్టారని తెలిపారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలపడం అంబేద్కర్ రాజ్యాంగంలో కల్పించిన హక్కు అని చెప్పుకొచ్చారు. పేపర్ లీక్‌పై పార్లమెంటులో చర్చ జరగకుండా అడ్డుకున్నారని.. రాహుల్ గాంధీపై పాశవిక దాడితో ఆయన రక్తం నేలకు చిందిందన్నారు. దేశం కోసం రక్తం చిందించడం గాంధీ కుటుంబానికి కొత్త కాదని తెలిపారు. పదేళ్లు అధికారంలో ఉన్నా సోనియా గాంధీ ప్రధాని పదవి తీసుకోలేదని.. మంత్రి పదవి కూడా చేపట్టలేదన్నారు. ప్రతిపక్షంలో ఉన్నా ప్రతిపక్ష నాయకుడిగా ఖర్గేను నియమించారు తప్ప పదవులు తీసుకోలేదని చెప్పుకొచ్చారు. 2019 ఇంటర్ ఫలితాల్లో కేటీఆర్ బినామీ సంస్థ గ్లోబరీనా అవకతవకలకు పాల్పడి విద్యార్థుల ప్రాణాలు బలిగొందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తెలంగాణలో పప్పులు ఉడకవని పేరు మార్చుకుని గ్లోబరీనా సంస్థ కేంద్రం వద్దకు వెళ్లిందని.. అప్పుడే ఆ సంస్థపై క్రిమినల్ కేసులు పెట్టి ఉంటే ఇప్పుడు ఇలా జరిగి ఉండేది కాదన్నారు. నీట్ పరీక్ష నిర్వహించడంతో దొంగతనం చేయొచ్చన్న ధైర్యం వాళ్లకు వచ్చిందని విమర్శించారు. అఃఘాఇలో జరిగిన అక్రమాలు, నీట్ పరీక్ష పేపర్ లీకేజ్‌పై విద్యార్థులు నిరసన తెలిపారని అన్నారు. లాఠీలు కాంగ్రెస్‌కు కొత్త కాదని.. ఆంగ్లేయులతో పోరాడి తరిమికొట్టిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని తెలిపారు. దేశాన్ని దోచుకుంటుంటే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. యువత పక్షాన నిలిచి మోదీపై పోరాటానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందన్నారు. ధర్మేంద్ర ప్రధాన్‌ను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేసే వరకు ఈ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. అందరం కలిసి పోరాటం చేసి మోదీని గద్దె దించి.. రాహుల్ గాంధీని ప్రధానిని చేసుకుందామని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. తొలుత రేవంత్‌రెడ్డి నివాసం నుంచి కొడంగల్‌లోని అంబేద్కర్ కూడలి వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో స్థానిక నేతలు భారీ ఎత్తున పాల్గొన్నారు. బిజెపికి, కేంద్రానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# విద్యార్థులను తప్పుదోవ పట్టిస్తున్నారు.. ప్రతిపక్షాలపై రాజ్‌నాథ్ సింగ్ ఫైర్

నీట్-యూజీ 2026 ప్రశ్నపత్రం లీక్ వ్యవహారంపై దేశ రాజధానిలో విద్యార్థుల ఆందోళనలు కొనసాగుతున్న వేళ కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రతిపక్షాలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. విద్యార్థులు, యువతను రాజకీయ ప్రయోజనాల కోసం సాధనంగా ఉపయోగించేందుకు ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. విద్యార్థులకు ఎలాంటి అన్యాయం జరగకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు.ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం విద్యార్థులు, యువత సంక్షేమానికి పూర్తిగా కట్టుబడి ఉందని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. విద్యార్థుల ప్రతి ఆందోళనను విని పరిష్కరించడం ప్రభుత్వ బాధ్యత అని చెప్పారు. ప్రతిపక్ష నేతలు సృష్టిస్తున్న ఆగ్రహ వాతావరణం ప్రజలను, ముఖ్యంగా యువతను తప్పుదోవ పట్టించే విఫలయత్నమేనని విమర్శించారు. నీట్ ప్రశ్నపత్రం లీక్ అంశంపై చర్చకు ప్రభుత్వం మొదటి నుంచే సిద్ధంగా ఉందని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఇలాంటి అంశాలపై చర్చ జరగాల్సిన వేదిక పార్లమెంటేనని, వీధుల్లో కాకుండా సభలోనే ప్రతిపక్షాలు తమ అభిప్రాయాలను వెల్లడించాలని సూచించారు. పార్లమెంట్ సజావుగా నడిచేలా ప్రతిపక్షాలు సహకరించాలని కోరారు. నీట్-యూజీ ప్రశ్నపత్రం లీక్, విద్యార్థుల ఆందోళనలపై చర్చ చేపట్టాలంటూ ఇండియా కూటమి సభ్యులు పార్లమెంట్ ఉభయసభల్లో నిరసన వ్యక్తం చేశారు. దీంతో లోక్‌సభ పలుమార్లు వాయిదా పడగా, రాజ్యసభ కూడా అంతరాయానికి గురైంది. అయితే ఈ అంశంపై చర్చకు ప్రభుత్వం పూర్తి సిద్ధంగా ఉందని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మరోసారి స్పష్టం చేశారు.

# చైనా ఓపెన్‌లో సింధు, ఆయుష్ శుభారంభం

చైనా ఓపెన్ బ్యాడ్మింటన్‌లో భారత స్టార్ షట్లర్ పీవీ సింధు రెండో రౌండ్‌కు చేరుకుంది. తొలి రౌండ్‌లో భారత యువ క్రీడాకారిణి ఉన్నతి హూడాపై 21-14, 9-21, 21-10 తేడాతో విజయం సాధించింది. 56 నిమిషాల పాటు సాగిన ఈ మ్యాచ్‌లో రెండో గేమ్‌ను కోల్పోయినా, నిర్ణయాత్మక గేమ్‌లో సింధు పూర్తి ఆధిపత్యం చెలాయించింది. గత ఏడాది ఇదే టోర్నీలో ఉన్నతి చేతిలో ఎదురైన ఓటమికి ఈ విజయంతో సింధు ప్రతీకారం తీర్చుకున్నట్లైంది. జపాన్ ఓపెన్‌లో టైటిల్ గెలిచిన జోరును కొనసాగిస్తున్న సింధు.. రెండో రౌండ్‌లో చైనా స్టార్, నాలుగో సీడ్ చెన్ యుఫేతో తలపడనుంది. ఇటీవల జపాన్ ఓపెన్‌లో చెన్‌ను ఓడించిన ఆత్మవిశ్వాసంతో ఈ మ్యాచ్‌కు సిద్ధమవుతోంది. పురుషుల సింగిల్స్‌లో యువ ఆటగాడు ఆయుష్ శెట్టి సంచలన విజయం నమోదు చేశాడు. ప్రపంచ 11వ ర్యాంకర్, ఇండోనేషియా క్రీడాకారుడు అల్వీ ఫర్హాన్‌ను 21-17, 5-21, 21-17తో ఓడించి ప్రీక్వార్టర్స్‌కు చేరాడు. 2023 ప్రపంచ జూనియర్ ఛాంపియన్‌షిప్ సెమీఫైనల్లో ఎదురైన ఓటమికి ఈ విజయంతో ప్రతీకారం తీర్చుకున్నాడు. అయితే డబుల్స్‌లో భారత్‌కు నిరాశ ఎదురైంది. మిక్స్‌డ్ డబుల్స్‌లో రోహన్ కపూర్-రుత్విక శివానీ గద్దె, ధ్రువ్ కపిలా-తనీషా క్రాస్టో జోడీలు తొలి రౌండ్‌లోనే నిష్క్రమించాయి. పురుషుల డబుల్స్‌లో ఎం.ఆర్.అర్జున్-హరిహరన్ అంసకరుణన్ జోడీ కూడా ఓటమితో టోర్నీకి వీడ్కోలు పలికింది. కాగా, తర్వాత జరిగే పురుషుల సింగిల్స్ తొలి రౌండ్‌లో లక్ష్యసేన్ జపాన్‌కు చెందిన యుషి తనాకాతో తలపడనున్నాడు.

# పోలీసును పాయింట్ బ్లాంక్ రేంజ్‌లో కాల్చి చంపిన ఉగ్రవాది

జమ్మూకశ్మీర్‌లో పోలీసు కానిస్టేబుల్‌పై ఉగ్రవాది అత్యంత సమీపం నుంచి కాల్పులు జరిపిన ఘటనకు సంబంధించిన సీసీటీవీ దృశ్యాలు తాజాగా వెలుగులోకి వచ్చాయి. లాల్‌చౌక్ ప్రాంతంలోని సీసీటీవీలో రికార్డైన ఈ వీడియోలో ఉగ్రవాది పోలీసు వద్దకు నేరుగా వచ్చి పాయింట్-బ్లాంక్ రేంజ్‌లో కాల్పులు జరిపి అక్కడి నుంచి పారిపోతున్న దృశ్యాలు కనిపించాయి. ఈ ఘటనతో అక్కడున్న ప్రజలు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు.కాల్పుల్లో తీవ్రంగా గాయపడిన కానిస్టేబుల్ ఆశిఖ్ హుస్సేన్‌ను వెంటనే ప్రభుత్వ వైద్య కళాశాల ఆసుపత్రికి తరలించినప్పటికీ, అప్పటికే ఆయన మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ దాడికి పాకిస్థాన్‌కు చెందిన లష్కరే తోయిబా అనుబంధ ఉగ్రసంస్థ 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్' (టీఆర్ఎఫ్) బాధ్యత వహిస్తున్నట్లు సోషల్ మీడియాలో ప్రకటించింది.దాడి అనంతరం భద్రతా బలగాలు ప్రాంతాన్ని పూర్తిగా చుట్టుముట్టి విస్తృత గాలింపు చేపట్టాయి. నిందితుణ్ని గుర్తించి పట్టుకునేందుకు అదనపు బలగాలను మోహరించగా, కీలక రహదారులపై తనిఖీలు కూడా చేపట్టారు. ఈ ఘటనను జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా తీవ్రంగా ఖండించారు. ఉగ్రవాదాన్ని కఠినంగా ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. అమర్‌నాథ్ యాత్ర నేపథ్యంలో ఇప్పటికే భద్రతను మరింత కట్టుదిట్టం చేసిన పరిస్థితుల్లో ఈ దాడి చోటుచేసుకోవడం ఆందోళన కలిగిస్తోంది.

# తమ్మినేని సీతారాంపై సమగ్ర విచారణకు ఆదేశించాం

వైసీపీ నేత, అసెంబ్లీ మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం భూ భాగోతాలపై సమగ్ర విచారణకు ఆదేశించినట్లు ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. అమరావతిలో మీడియాతో మాట్లాడిన ఆయన... స్పీకర్‌గా ఉన్నప్పుడు నీతులు చెప్పిన తమ్మినేని ఇలాంటి దారుణాలకు ఒడిగట్టడం దారుణమన్నారు. బతికి ఉన్న వ్యక్తిని చనిపోయినట్లు చిత్రీకరించి సాక్ష్యాలు తారుమారు చేసేందుకు ప్రయత్నించారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీకాకుళం జిల్లా పరువు తీసిన వారిని ధర్మాన వంటి నేతలు వెళ్లి పరామర్శించడం, జగన్ వారిని సమర్థించడం సిగ్గుచేటని మండిపడ్డారు. రాజకీయ కక్షసాధింపులు తమ సంస్కృతి కాదని, తప్పు చేసిన ఎవరినైనా కూటమి ప్రభుత్వం చట్టప్రకారం శిక్షించి తీరుతుందని స్పష్టం చేశారు. గతంలో వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిన జగన్, ఇప్పుడు వైసీపీ కార్యకర్తలకు రైతు కండువాలు వేసి ఉత్తుత్తి సమావేశాలు నిర్వహిస్తున్నారని అచ్చెన్నాయుడు ఎద్దేవా చేశారు. పొగాకు, ఆక్వా రైతుల సమస్యలు తమ ప్రభుత్వం దృష్టికి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు తక్షణమే స్పందించి కేంద్రంతో మాట్లాడారని తెలిపారు. కేంద్ర మంత్రులు కూడా నేరుగా సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టారన్నారు. ఢిల్లీ స్థాయిలో ఈ చర్చలు ఫలవంతం కావడంతో, ఆ క్రెడిట్ ఎక్కడ చంద్రబాబుకు దక్కుతుందోనన్న భయంతోనే జగన్ సరికొత్త రాజకీయ నాటకాలకు తెరలేపారని మంత్రి విమర్శించారు. ప్రభుత్వం రైతుల ప్రతి సమస్యను చిత్తశుద్ధితో పరిష్కరిస్తుందని హామీ ఇచ్చారు.

# కాంగ్రెస్‌కు పేరొస్తుందనే మెట్రోపై వివక్ష!

హైదరాబాద్ మెట్రో రైలుపై బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం తొలి నుంచీ వివక్ష చూపుతూనే ఉన్నది. కేంద్ర, రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు 2007లో హైదరాబాద్ మెట్రోకు పునాది పడింది. నాటి కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ మంత్రి జైపాల్‌రెడ్డి చొరవతో ప్రారంభమైన హైదరాబాద్ మెట్రో మొదటి దశ ప్రాజెక్టును సకాలంలో పూర్తి చేయడంలో కేసీఆర్ ప్రభుత్వం విఫలమైంది. ఒకప్పుడు దేశంలో ఢిల్లీ మెట్రో తర్వాత రెండో స్థానంలో ఉన్న హైదరాబాద్ మెట్రో.. బీజేపీ, బీఆర్ఎస్ నిర్లక్ష్యం ఫలితంగా నేడు తొమ్మిదో స్థానానికి పడిపోయే పరిస్థితి ఏర్పడింది. కేంద్ర ప్రభుత్వం హైదరాబాద్ మెట్రోపై వివక్ష చూపుతోందనేది రాజకీయ విమర్శ ఎంతమాత్రం కాదు. దేశంలోని ఆరు ముఖ్య నగరాలైన ఢిల్లీ, ముంబయి, కోల్‌కతా, చెన్నై, బెంగళూరు, హైదరాబాద్‌ల్లో మెట్రో రైళ్ల ట్రాక్ పొడవు.. విస్తరణ పనులు పరిశీలిస్తే అర్థమవుతుంది. ఢిల్లీ మెట్రో ఇప్పటికే 395.81 కి.మీ దూరం ఉండగా, మరో 157.75కి.మీ మేర విస్తరణ పనులు సాగుతున్నాయి. ముంబయిలో ఇప్పటికే 110కి.మీ మేర మెట్రో ఉండగా (141.4 కి.మీ విస్తరణ పనులు), కోల్‌కతాలో 72.98 కి.మీ మేర ఇప్పటికే మెట్రో (60.26 కి.మీ మేర విస్తరణ పనులు) ఉంది. చెన్నైలో 54.24కి.మీ మేర మెట్రో (118.9 కి.మీ మేర విస్తరణ పనులు) ఉంది. బెంగళూరులో 96.1 కి.మీ మేర మెట్రో ఉండగా, 121.13 కి.మీ మేర విస్తరణ పనులు సాగుతున్నాయి. హైదరాబాద్‌లో మాత్రం కేవలం 69 కి.మీ మేర మాత్రమే మెట్రో రైలు ఉంది. ఫేజ్2 విస్తరణలో హైదరాబాద్‌కు చోటు దక్కలేదు. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన మరుక్షణం నుంచే హైదరాబాద్ మెట్రో ఫేజ్2పై ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. ప్రధాన మంత్రి, కేంద్ర పట్టణ వ్యవహారాలశాఖ మంత్రులను పలుమార్లు కలిసి హైదరాబాద్ మెట్రో ఫేజ్2కు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. విస్తరణ పనులకు సంబంధించి నియమించిన కార్యదర్శుల కమిటీలో ఉత్తరప్రదేశ్ మెట్రో ఎండీ సుశీల్ కుమార్‌ను కేంద్రం నియమించినా, తర్వాత రకరకాల కొర్రీలు వేయడం ప్రారంభించింది. మొదట మెట్రో ఫేజ్1 నిర్వహణ చూస్తున్న ఎల్&టీని సంప్రదించాలని సూచించింది. కేసీఆర్ ప్రభుత్వంలో ఎదుర్కొన్న చేదు అనుభవాలతో ఫేజ్2 విస్తరణ అటుంచి ఫేజ్1 నుంచే తప్పుకుం టామని ఎల్&టీ సంస్థ స్పష్టం చేసింది. దాంతో ఫేజ్2 విస్తరణకు అనుగుణంగా ఫేజ్1ను స్వాధీనం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఎల్&టీకి చేయాల్సిన చెల్లింపులకు సంబంధించిన మొత్తానికి అవసరమైన వనరుల సేకరణకు రాష్ట్ర ప్రభుత్వం చూపిన చొరవతో హైదరాబాద్ మెట్రో రైలుకు తక్కువ వడ్డీతో రుణం ఇచ్చేందుకు ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ సిద్ధమైంది. కానీ అక్కడి నుంచి సకాలంలో నిధులు విడుదల కాలేదు. ఎట్టి పరిస్థితుల్లోనూ మెట్రో విస్తరణ చేపట్టాలని భావించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పట్టువీడకుండా గత జూన్ 22, 23 తేదీల్లో కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్, రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో రెండు రోజుల పాటు ఢిల్లీలో వరుసగా భేటీ అయ్యారు. నాటి చర్చలు పూర్తి సానుకూలంగా సాగాయి. హైదరాబాద్ మెట్రో ఫేజ్1 వాల్యుయేషన్, ఫేజ్1 స్వాధీనానికి అవసరమైన రుణ సేకరణ, రుణ సంస్థ ఎంపిక, మెట్రో ఫేజ్2 విస్తరణ, నిర్మాణ వ్యయం, అందుకు అవసరమైన రుణ సేకరణ అంశాల అధ్యయనానికి కన్సల్టెంట్‌ను నియమించాలన్న అంశంపై కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రి ఏకాభిప్రాయానికి వచ్చారు. కన్సల్టెంట్‌గా ాదీ×జూూాాను ఎంపిక చేశారు. కన్సల్టెంట్ అధ్యయన సమయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయానికి కేంద్రం, రాష్ట్రం నుంచి చెరో అధికారిని నియమించాలని నాడు నిర్ణయించారు. ఆ నిర్ణయానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సీనియర్ అధికారి జయేశ్ రంజన్‌ను నియమించింది. కానీ కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకు తమ తరపు అధికారిని నియమించలేదు. కన్సల్టెంట్‌గా ాదీ×జూూాాను నియమిస్తూ ఎటువంటి ఆదేశాలూ జారీ చేయలేదు. ఏ రాష్ట్రం నుంచైనా ప్రాతినిధ్యం వహించే కేంద్ర మంత్రులు ఆయా రాష్ట్రాల ప్రయోజనాల కోసం ప్రయత్నిస్తారు. కానీ తెలంగాణలో ఆ పరిస్థితి లేకుండా పోయింది. గత ప్రభుత్వ హయాంలో ప్రధానమంత్రి మోదీ రాష్ట్రానికి వస్తే ముఖ్యమంత్రి కేసీఆర్ కనీసం స్వాగతం పలికేవారు కాదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపట్టే పథకాలకు సంబంధించి రాష్ట్ర వాటాను విడుదల చేసేవారు కాదు. ఫలితంగా రాష్ట్రానికి రావాల్సిన నిధులు దక్కేవి కావు. కానీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇందుకు భిన్నంగా, సైద్ధాంతికంగా పొసగకపోయినప్పటికీ, ప్రొటోకాల్ ప్రకారం ప్రధానమంత్రికి స్వాగతం పలుకుతున్నారు. రాష్ట్ర వాటాలు ఎప్పటికప్పుడు విడుదల చేస్తూ కేంద్రం నుంచి నిధులు రాబడు తున్నారు. సమాఖ్య స్ఫూర్తిని పాటిస్తున్నారు. అయినప్పటికీ చట్టబద్ధంగా ఇవ్వాల్సిన అనుమతుల విషయంలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణపై వివక్ష చూపుతూనే ఉన్నది. తెలంగాణ నుంచి కేంద్ర మంత్రిగా ఉండడమే కాకుండా సికింద్రాబాద్ ఎంపీగానూ కిషన్‌రెడ్డి ఉన్నారు. మెట్రో సేవలు అందే, మెట్రో విస్తరణతో లాభం పొందే హైదరాబాద్ మహానగరం పరిధిలోనే సికింద్రాబాద్, చేవెళ్ల, మల్కాజిగిరి, మెదక్ లోక్‌సభ నియోజకవర్గాలున్నాయి. ఈ నియోజకవర్గాల నుంచి కిషన్‌రెడ్డి, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఈటల రాజేందర్, రఘునందన్‌రావు ఎంపీలుగా ఉన్నారు. వీరంతా బీజేపీ ఎంపీలే. తెలంగాణ నుంచి బీజేపీకున్న ఎనిమిదిమంది ఎంపీల్లో నలుగురు హైదరాబాద్ మహానగర పరిధి నుంచే ఉన్నారు. వీరంతా మెట్రో విస్తరణపై ఎందుకు నోరు విప్పరు? ఎందుకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురారు? ఎందుకంటే మెట్రో విస్తరణ చేపడితే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పేరు వస్తుంది, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ఖ్యాతి దక్కుతుంది కాబట్టి! అలా జరగడం వారికి ఇష్టం లేదు. ఇంతకుమించి మరే కారణం కనిపించడం లేదు. హైదరాబాద్ మహానగరంలో ప్రజా రవాణాపై భారం తగ్గించడానికి మెట్రో విస్తరణ అత్యంత అవసరం. ఇప్పటికైనా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, బీజేపీ ఎంపీలు మెట్రో ఫేజ్2 విస్తరణకు వెంటనే అనుమతులు ఇప్పించాలి. లేదంటే తెలంగాణ ప్రజలు వారిని క్షమించరు.

# బల్కంపేట ఎల్లమ్మ కల్యాణం... హైదరాబాద్‌లో ట్రాఫిక్ ఆంక్షలు

హైదరాబాద్‌లో జులై 21, 22 తేదీల్లో పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు నగర ట్రాఫిక్ పోలీసులు వెల్లడించారు. బల్కంపేట ఎల్లమ్మ ఆలయంలో నిర్వహించనున్న ఎల్లమ్మ కల్యాణం, రథోత్సవం నేపథ్యంలో ఈ రెండు రోజుల పాటు ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయని ప్రకటించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి ఆటంకం కలగకుండా, అటు వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ రెండు రోజుల పాటు వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల్లో ప్రయాణించాలని పోలీసులు సూచించారు. ఆంక్షలు అమలులో ఉండే ప్రాంతాల్లో రద్దీని నివారించేందుకు, ప్రజలు తమ ప్రయాణాలను ముందుగానే ప్రణాళికాబద్ధంగా సిద్ధం చేసుకోవాలని కోరారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ఆలయ పరిసరాల్లో రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున, ఆయా మార్గాలను కాకుండా ఇతర ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని వాహనదారులకు దిశానిర్దేశం చేశారు.

# భోగాపురం రండి !

ఈ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు నలుగురు సీనియర్ ఐఏఎస్ అధికారులకు ప్రత్యేక బాధ్యతలు అప్పగించింది. ఈ మేరకు పురపాలక శాఖ ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసింది. జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, విజయవాడ మున్సిపల్ కమిషనర్ ధ్యాన చంద్ర, రాజమండ్రి కమిషనర్ రాహుల్ మీనా, గుంటూరు కమిషనర్ మయూర్ అశోక్‌లు ప్రజా అవసరాలు, పారిశుద్ధ్య వ్యవహారాలు పర్యవేక్షిస్తారు. వీరికి సహకారం అందించేందుకు మరో 26 మంది నాన్-క్యాడర్ అధికారులను కూడా నియమించారు. వీరంతా విజయనగరం జిల్లా కలెక్టర్‌కు రిపోర్ట్ చేస్తూ ఏర్పాట్లను సమన్వయం చేయనున్నారు. విజయనగరం జిల్లాలో పూర్తిస్థాయిలో అందుబాటులోకి రానున్న ఈ 'అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం' ఉత్తరాంధ్ర ప్రాంతానికి మణిహారంగా నిలుస్తుందని నిపుణులు భావిస్తున్నారు. హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయం ఏర్పాటు తర్వాత ఆ ప్రాంతంలో వచ్చిన అభివృద్ధి తరహాలోనే భోగాపురం పరిసరాలు కూడా శరవేగంగా అభివృద్ధి చెందుతాయని అంచనా వేస్తున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా స్థానిక ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడటంతో పాటు వేలాదిగా ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు లభిస్తాయని ప్రభుత్వం ఆశిస్తోంది. ఈ నేపథ్యంలోనే ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని చరిత్రలో నిలిచిపోయేలా ఘనంగా నిర్వహించాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు.

# పిల్లలను చదివించే ప్రతి తల్లికి వందనం

నిధుల విడుదల సందర్భంగా మంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ఏ ఒక్క చిన్నారీ విద్యకు దూరం కాకూడదనేది కూటమి ప్రభుత్వం లక్ష్యమని స్పష్టం చేశారు. 'పిల్లలే మన సంపద. వారి చదువులే మనకు తరగని ఆస్తి. విద్యే మన రాష్ట్రానికి వెలకట్టలేని పెట్టుబడి' అని చెప్పుకొచ్చారు. ఒక ఇంట్లో ఎంతమంది పిల్లలు చదివితే అంతమందికి ఎటువంటి ఆంక్షలు లేకుండా ఇచ్చేలా తల్లికి వందనం పథకాన్ని రూపొందించినట్లు మంత్రి తెలిపారు. వరుసగా రెండో ఏడాది తల్లికి వందనం నిధులను విద్యా సంవత్సరం ఆరంభంలోనే విడుదల చేశామన్నారు. తల్లికి వందనం ద్వారా ఈ ఏడాది 67.47 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి చేకూరనుందని తెలిపారు. 42.70 లక్షల మంది తల్లుల బ్యాంకు ఖాతాల్లో రూ.10,120.78 కోట్లు జమ చేస్తున్నామన్నారు. నేటి నుంచి ఈనెల 24 వరకు ఈ పక్రియ కొనసాగుతుందని తెలిపారు. 'పిల్లలను చదివించే ప్రతి తల్లికీ నా వందనం' అని ఎక్స్‌లో మంత్రి లోకేశ్ పోస్ట్ చేశారు.

# పదేళ్లలో 152 పేపర్ లీక్ కేసులు

ఆరోపించారు. ఆయన రాజీనామా చేయాల్సిందేనని స్పష్టం చేశారు. ఆయన రాజీనామాకు విద్యార్థులు పట్టుబడుతున్నారని, ఇది సరైన డిమాండేనని వ్యాఖ్యానించారు. ఈ దుస్థితికి ప్రతిబింబంగా మారిన ధర్మేంద్ర ప్రధాన్ తప్పుకోవాల్సిందేనని తేల్చి చెప్పారు. గత పదేళ్లల్లో సుమారు 152 పేపర్ లీక్ ఉదంతాలు వెలుగు చూశాయి. అంటే.. సగటున వారానికి ఒక పేపర్ లీక్ జరిగింది. కోట్ల మంది విద్యార్థులపై ప్రతికూల ప్రభావం పడింది. కానీ ఒక్క కేసులో కూడా దోషులెవరో తేలలేదు. ఇలా ఎందుకు జరిగిందని విద్యార్థులు ప్రశ్నిస్తున్నారని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఒకప్పుడు దేశానికి సంపదగా ఉన్న విద్యారంగం ఎన్డీయే పాలనలో ధ్వంసమైందని రాహుల్ గాంధీ ఆరోపించారు. పేద, మధ్యతరగతి వర్గాలకు విద్య భారంగా మారిందని చెప్పారు. కోచింగ్‌పై నీట్ అభ్యర్థుల వార్షిక ఖర్చు రూ.1.32 లక్షల కోట్లని అన్నారు. ఇది విద్యారంగం వార్షిక బ్జడెట్ రూ.1.42 లక్షల కోట్లకు దాదాపు సమానమని వ్యాఖ్యానించారు. సంపన్నుల కోసమే ఉద్దేశించిన ఈ వ్యవస్థలో పేదలకు స్థానం లేదని అన్నారు. సోమవారం నిరసనల సందర్భంగా విద్యార్థులపై లాఠీ చార్జి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రధాని మోదీ విద్యార్థులకు క్షమాపణలు చెప్పాల్సిందేనని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. విద్యార్థుల విషయంలో ఏం జరుగుతోంది. పారదర్శకమైన విద్యా వ్యవస్థ కావాలని యువత కోరుతోంది. కానీ, ఈ ప్రభుత్వం శాంతియుతంగా నిరసనలు చేస్తున్న వారిపై లాఠీఛార్జ్ చేయించింది. మధ్యతరగతి కుటుంబాలకు చదువు ఆర్థిక భారంగా మారింది. విద్యపై రూ.1.4లక్షల కోట్ల బడ్జెట్‌ను కేటాయించినట్లు కేంద్రం చెబుతోంది. కానీ, గత దశాబ్ద కాలంలో దేశవ్యాప్తంగా 152 పరీక్షల పత్రాలు లీక్ అయ్యాయి. దీని వల్ల 7.50కోట్ల మంది విద్యార్థులు నష్టపోయారు. విద్యార్థులు ఎంత బాధపడుతున్నా.. ఈ ప్రభుత్వం లెక్కచేయట్లేదు. ఈ పేపర్ లీకేజీ ఘటనల్లో ఇప్పటివరకు శిక్షపడిన నేరస్థుల సంఖ్య సున్నా అని రాహుల్ విమర్శించారు. దేశ యువతకు ఉద్యోగాలు లేవు. విద్యార్థుల ఆశలు, ఆకాంక్షలను ఈ ప్రభుత్వం నాశనం చేస్తోంది. మన దేశంలో చైనా వస్తువుల సంఖ్య పెరిగింది. పరిశ్రమలు మూతపడుతున్నాయి. బ్యాంకులను బడా వ్యాపారులు లూటీ చేస్తున్నారు. ఏఐ వల్ల కార్పొరేట్ రంగంలో ఉద్యోగాలు పోతున్నాయి. కేంద్రం విధానాల వల్ల పేదలు, విద్యార్థులు నష్టపోతున్నారు. విద్యార్థులంటే మనకు శత్రువులు కాదు. ఈ దేశ భవిష్యత్తు అన్న విషయం కేంద్రం గుర్తుంచుకోవాలని మండిపడ్డారు. విద్యాశాఖ మంత్రిగా ధర్మేంద ప్రధాన్ పూర్తిగా విఫలమయ్యారు. లీకేజీకి బాధ్యత వహిస్తూ ఆయన రాజీనామా చేయాలని యువత డిమాండ్ చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం నుంచి జవాబుదారీతనాన్ని యువత కోరుకుంటోంది. ఆందోళన చేస్తోన్న యువతపై దాడి చేసిన వారికి శిక్ష పడాలని కోరుతోంది. ఇక, ఈ వైఫల్యాలకు గానూ ప్రధాని క్షమాపణలు చెప్పాలని వారు కోరుతున్నారు. విద్యార్థుల డిమాండ్లకు మేం పూర్తి మద్దతు ప్రకటించాం అని రాహుల్ వెల్లడించారు. విద్యార్థుల ఆందోళనను మేం రాజకీయాలకు వాడుకోవట్లేదు. ప్రతిపక్ష నేతగా ప్రజల గళం వినిపించడం నా బాధ్యత. దీనిపై పార్లమెంట్‌లో మాట్లాడేందుకు కేంద్రం అవకాశం ఇవ్వట్లేదు. అందుకే విద్యార్థులకు మద్దతుగా వీధుల్లోకి వచ్చాం. నిన్న నిరసనల్లో నా పట్ల జరిగిన దానికి బాధపడటం లేదు. విద్యార్థులకు జరుగుతోన్న నష్టం విషయంలోనే బాధగా ఉంది. పరీక్షల విధానంలో మార్పులు రావాలి. ప్రజల కోసం ఎన్ని దెబ్బలు తినేందుకైనా నేను సిద్ధం అని కాంగ్రెస్ ఎంపీ తెలిపారు

# 'అమ్మఒడి'తో జగన్ వెన్నుపోటు.. 'తల్లికి వందనం'తో వెలుగులు:

బడుగు, బలహీన వర్గాల పిల్లల ఉన్నత చదువులకు భరోసా ఇస్తూ, కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'తల్లికి వందనం' పథకం రెండో ఏడాది నిధులను విజయవంతంగా జమ చేసిందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు తెలిపారు. ఈరోజు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని 67.47 లక్షల మంది విద్యార్థుల చదువుల కోసం రూ.10,120 కోట్లను నేరుగా 42.70 లక్షల మంది తల్లుల ఖాతాల్లో జమ చేశామని వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో ఎలాంటి అవినీతికి తావులేకుండా ఈ ప్రక్రియ పూర్తిచేశామన్నారు.

### ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా వర్తింపు

గత ప్రభుత్వంలో ఒక ఇంట్లో ఒక్కరికి మాత్రమే పథకం వర్తించేదని, దానివల్ల ఇద్దరు, ముగ్గురు పిల్లలున్న నిరుపేద కుటుంబాలు ఇబ్బంది పడ్డాయని కాలవ శ్రీనివాసులు గుర్తుచేశారు. కానీ, కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంతమందికీ 'తల్లికి వందనం' పథకాన్ని వర్తింపజేస్తున్నామని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకున్నామని అన్నారు. దీనికి తోడు ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్ద మనసుతో అదనంగా 17,000 మంది అంగన్‌వాడీల పిల్లలకు కూడా ఈ పథకాన్ని వర్తింపజేశారని తెలిపారు.

### జగన్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు

గత వైసీపీ ప్రభుత్వంపై కాలవ శ్రీనివాసులు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. 2019 ఎన్నికల సమయంలో ఇంట్లో ఎంతమంది ఉంటే అందరికీ అమ్మఒడి ఇస్తామని హామీ ఇచ్చిన జగన్ రెడ్డి, అధికారంలోకి వచ్చాక మాట తప్పారని ఆరోపించారు. కేవలం 42 లక్షల మందికే పథకాన్ని పరిమితం చేసి, దాదాపు 25 లక్షల మంది విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు వెన్నుపోటు పొడిచారని ధ్వజమెత్తారు. ఐదేళ్ల పాలనలో కేవలం నాలుగుసార్లు మాత్రమే నిధులు ఇచ్చారని, అప్పట్లో బటన్లు నొక్కడం తప్ప లబ్ధిదారుల ఖాతాల్లోకి డబ్బులు జమ కాలేదని విమర్శించారు.

### బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకే అధిక ప్రయోజనం

ఈ పథకం ద్వారా అత్యధికంగా లబ్ధి పొందుతున్నది బడుగు, బలహీన వర్గాల వారేనని కాలవ గణాంకాలతో సహా వివరించారు. లబ్ధిదారులలో 34.89 లక్షల మంది బీసీ విద్యార్థులు, 13.85 లక్షల మంది ఎస్సీలు, 5,010 మంది ఎస్టీలు, 78,928 మంది మైనార్టీ విద్యార్థులు ఉన్నారని తెలిపారు. ప్రస్తుతం ఏ గ్రామానికి వెళ్లినా, తమ పిల్లలందరికీ తల్లికి వందనం డబ్బులు అందాయని తల్లులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. పేద కుటుంబాల్లో విద్యా వెలుగులు నింపుతున్న సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ లకు పేద కుటుంబాల తరఫున ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

## నంద్యాల ప్రభుత్వ ఐ.టి.ఐ. లో రెండవ విడత ప్రవేశములకు ఆన్ లైన్ దరఖాస్తుల ఆహ్వానం.

**నంద్యాల సిటీ బ్యూరో జులై 22 ( నంది పత్రిక )** నంద్యాల ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థలో (ప్రభుత్వ ఐ.టి.ఐ. నంద్యాల) రెండవ విడత ప్రవేశములకు ధరఖాస్తులు ఆహ్వానిస్తునట్లు కళశాల ప్రిన్సిపాల్ శ్రీ పి.ప్రసాద్ గారు తెలిపారు. నంద్యాల ప్రభూత్వ ఐటిఐ లో చేరదలుచుకున్న విద్యార్థిని, విద్యార్థులు జూలై 22 వ తేది నుండి ఆగష్టు 3 వ తేది రాత్రి 11:55 గంటల వరకు ఉఖుసఎఆంంఆశీఅం.ఖజూ.స్త్రశీజ.ఱఅ/ఉఱ అను వెబ్‌సైట్ లో ధరఖాస్తు చేసుకోగలరు. వెబ్‌సైట్ లో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఆగష్టు 4 వ తేది సాయంత్రం 5:00 గంటల లోపు నంద్యాల ప్రభుత్వ ఐటిఐ నందు తమ సర్టిఫికేట్లు వెరిఫికేషన్ చేసుకోవాలని తెలిపారు. సర్టిఫికెట్లను వెరిఫికేషన్ చేయించుకున్న విద్యార్థులు. 06-08-2026 వ తేది ఉదయం 09.00 గంటలకు నంద్యాల ప్రభుత్వ ఐటిఐలో జరుగు కౌన్సిలింగ్ నకు విద్యార్థులు తమ ఓరిజినల్ సర్టిఫికేట్లతో హజరు కావాలని ప్రిన్సిపాల్ కోరారు. ఐ.టి.ఐ. విద్యార్హతతో కేంద్ర, రాష్ట్ర, ప్రభూత్వ మరియు ప్రవేట్ సంస్థల యందు అనేక ఉద్యోగ అవకాశాలు కలవు. 10 వ తరగతి పాస్ & ఫెయిల్ అయిన విద్యార్థులు అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరు.

**ఒక సంవత్సరం కోర్సులు** 1.మెకానిక్ డీజిల్ 2.వెల్డర్

**రెండు సంవత్సరాల కోర్సులు** 1. డ్రాఫ్ట్ మెన్ సివిల్2. ఎలక్ట్రీషియన్ 3. ఫిట్టర్ 4. రెఫ్రిజిరేషన్ అండ్ ఎయిర్ కండిషనింగ్ టెక్

అడ్రెస్స్ : న్యూ పెట్రోల్ బంక్ ఏదురుగా,
కేసీ రోడ్ నూనెపల్లి నంద్యాల. ప్రిన్సిపాల్ ప్రభుత్వ ఐ.టి.ఐ. నంద్యాల 9866022451,9030657957,9666712370, 9581255243.

## మండలం తహసీల్దార్ కువినతి పత్రం అంద జేసిన రైతు కార్మిక సంఘం.



**బేతంచెర్ల జులై 22 ( నందిపత్రిక ).** గౌరవనీయులు భారత రాష్ట్ర పతి శ్రీ మతి ద్రోపది ముర్ము గారికి భారత ప్రభుత్వం అమెరికాతో స్వేచ్చా వాణిజ్య ఒప్పందం చేసుకొనుటకు సిద్ధం అవుతున్నదని,ఈ స్వేచ్చా వాణిజ్య ఒప్పందంద్వారా 11 కోట్ల మంది రైతులు,8 కోట్ల మంది పాడి రైతులు, వివిధ రకాల పంటలు సాగుచేసే రైతులు పూర్తిగా దివాళా తీస్తారు. కనుక,ఈ ఒప్పందంపై రాష్ట్ర పతి గారు సంతకం చేయ వద్దని కోరుతూ,ఉన్నతా ధికారులకు తెలియ జేయ వలయునని,బేతంచెర్ల మండల తహసీల్దార్ నాగమణి గారికి, ఎపి. రైతుసంఘం బేతంచెర్ల మండల కమిటి ఆధ్వర్యంలో బుధవారం వినతిపత్రం సమర్పించడ మైనది.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వి. సుబ్బరాయుడు, మండల కార్యదర్శి పి. రామమోహన్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మధు శేఖర్, సిఐటియు నాయకులు బి. రామాంజనేయులు, ఎ.మధు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం అమెరికాతో చేసుకుంటున్న స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందం రద్దు చేసుకోవాలి.




**బేతంచెర్ల జులై 22 ( నంది పత్రిక ).** కేంద్ర ప్రభుత్వం అమెరికా తో చేసు కుంటున్న స్వేచ్చా వాణిజ్య ఒప్పందాన్ని వెంటనే నిలిపివేయాలని, బేతంచెర్ల పట్టణంలోని పాత బస్టాండ్భారత్ బేకరీ కూడలి నందు, ఎపి.రైతు సంఘం మండల కార్యదర్శి రామ మోహన్ అధ్యక్షతన నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. . ఈ సందర్భంగాఎపి రైతు సంఘం=ఎఐకెఎస్) జిల్లా ఉపాధ్యక్షులు వి.సుబ్బరాయుడు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై.ఎల్లయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మధుశేఖర్, సిఐటియు నాయకులు రామాంజనేయులు మాట్లాడుతూ ఈ ఒప్పందం జరిగితే, అమెరికా నుండి పన్నులు లేకుండా వచ్చే చౌక దిగుమతుల వల్ల మొక్కజొన్న, మామిడి, పత్తి, పాలు పౌల్ట్రీ రంగం తదితర పంటల ధరలు పడిపోయి,భారత దేశ రైతులు తీవ్రంగా నష్టపోతారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ద్వైపాక్షిక ఒప్పందం వల్ల దేశంలోని 11 కోట్ల మంది రైతులు, 8 కోట్ల మంది పాడి రైతులు దివాళా తీసే ప్రమాదం ఉందన్నారు. అన్ని పంటలకు జ2+50 ప్రకారం మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేయాలని,రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికుల రుణాలు రద్దు చేయాలని, పేద, మధ్య తరగతి రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులకు నెలకు 10 వేల పెన్షన్ ఇవ్వాలని నాలుగు లేబర్ కోడ్లను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, నారాయణ, బాబయ్య, రాజేష్,వెంకటపుల్లారెడ్డి,అయ్యన్న,ఎస్టి గఫార్, మధు, బ్రహ్మం,ఆంజనేయులు రైతులు, కార్మికులు పాల్గొన్నారు.




## వైయస్సార్ జిల్లా కడపలో రిజిస్ట్రేషన్ స్టాంపులు శాఖ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా మరియు దస్తావేజు లేఖరుల డిమాండ్లు...




**నంది ప్రతినిధి, జూలై 22,** వైయస్సార్ కడప జిల్లా. సాధన కోసం చేపట్టిన సామూహికరణ రిలే నిరాహారదీక్ష ఉధృతంగా మారాయి. ఈ నిరసన దీక్షలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ సంఘీభావం ప్రకటించింది. జూలై 20 నుండి 31 వరకు జరుగుతున్న ఈ సమ్మె నిరసన దీక్షలో వైసీపీ మాజీ డిప్యూటీ సీఎం అంజద్ భాష, మరియు జిల్లా అధ్యక్షులు పి రవీంద్రనాథ్ రెడ్డి స్వయంగా పాల్గొని లేఖరులకు మద్దతు తెలిపారు. రిజిస్ట్రేషన్ స్టాంపులు శాఖ ప్రైవేటీకరణ మరియు రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాల ఏర్పాటును వెంటనే ఉపసంహరించుకోవాలి. జీ. ఓ. ఎ శీ. ఎ స్. నెం. 396 ను రద్దుచేసి, ప్రజల ఆస్తులకు పూర్తి భద్రత కల్పించాలి. దస్తావేజు లేఖరు లైసెన్సులు పునర్జించడంతోపాటు, లేఖరులు, స్టాంప్ వెండర్, డిటిపి ఆపరేటర్ల జీవనోపాధిని కాపాడాలని వైసీపీ నేతల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

## తల్లికి వందనం జాబితా ప్రతి సచివాలయంలో జాబిత : డిప్యూటీ ఎంపీడీఓ అశ్విన్ కుమార్



**శిరివెళ్ల ; (నంది పత్రిక)** మండల పరిధిలోని ఆయా గ్రామాలలో గల ప్రతి సచివాలయంలో తల్లికి వందనం అర్హులు అనర్హుల జాబితాను బహిరంగంగా నోటీస్ బోర్డ్ లో అతికించినట్లు డిప్యూటీ ఎంపీడీఓ అశ్విన్ కుమార్ తెలియజేశారు. శిరివెళ్ల మండల కేంద్రంలోని 1వ సచివాలయంలో ఆయన అర్హుల జాబితా వద్ద లబ్ధిదారులకు మాట్లాడుతూ పలు సూచనలు సలహాలు అందజేశారు. అర్హులు అనర్హుల జాబితాను పరిశీలించి అనర్హులు ఎవరైనా ఉంటే సంబంధిత పాఠశాల విద్యాశాఖ అధికారులను ప్రధానోపాధ్యాయులను సంప్రదించి తగిన డాక్యుమెంటును అప్లోడ్ చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు ఈ సందర్భంగా స్థానిక శాసన సభ్యురాలు భూమా అఖిలప్రియ గారి ఆదేశాల మేరకు ఆయా గ్రామాలలోని సచివాలయాలలో తల్లికి వందనం అర్హుల జాబిత అందుబాటులో ఉంచామని అర్హుల జాబిత వద్ద లబ్ధిదారుల రద్దీ స్పష్టంగా కనిపించిందన్నారు. మధ్యాహ్నం నుండి లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలలో డబ్బులు జమ కావడం పట్ల విద్యార్థులు వారి తల్లిదండ్రులలో ఆనందోత్సహాలతో హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఈఓ నరసింహ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పన్ను చెల్లింపుదారులే దేశాభివృద్ధికి మూలస్థంబాలు.







## దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధిలో ఆదాయపు పన్ను కీలక పాత్ర పోషిస్తుంది.

**నంద్యాల సిటీ బ్యూరో జులై 22 ( నంది పత్రిక )** పన్నులు చెల్లించేవారు దేశాభివృద్ధికి మూలస్థంబాలు,దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధిలో ఆదాయపు పన్ను కీలక పాత్ర పోషిస్తుందని శ్రీ రామకృష్ణా డిగ్రీ కళాశాల చైర్మెన్,ప్రొపెసర్ జి.రామకృష్ణా రెడ్డి పేర్కొన్నారు. శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాలలో బుధవారం కామర్స్ మేనేజ్మెంట్ విభాగం ఆధ్వర్యంలో "ఆదాయపు పన్ను చట్టం - అవగాహన" కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఆదాయపు పన్ను శాఖ అధికారి బంగి మధుసూదన్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి. రామకృష్ణారెడ్డి , డైరెక్టర్ డాక్టర్ జి. హేమంత్ రెడ్డి , పుల్లయ్య , కె.వి. రంగారావు అధ్యాపక బృందం విద్యార్థినీ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా విద్యార్థుల ప్రసంగాలతో కార్యక్రమం ప్రారంభమైంది. విద్యార్థులు ఆదాయపు పన్ను చట్టం 1961 యొక్క చరిత్ర, దాని ప్రాముఖ్యత , సమాజానికి దాని అవసరం గురించి వివరించారు.అనంతరం పుల్లయ్య మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధిలో ఆదాయపు పన్ను కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రత్యక్ష మరియు పరోక్ష పన్నుల తేడాలను, ఆదాయపు పన్నులోని ఐదు ప్రధాన అంశాలను సభకు వివరించారు. ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా పన్నులు చెల్లించాలని కోరారు.కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి. రామకృష్ణారెడ్డి గారు మాట్లాడుతూ పన్ను చెల్లింపుదారులే దేశాభివృద్ధికి మూలస్తంభాలని కొనియాడారు. ప్రజల సంక్షేమం, సంక్షేమ పథకాల అమలుకు పన్నుల రూపంలో వచ్చే ఆదాయమే ఆధారమని తెలిపారు. పన్ను ఎగవేత వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించిన ఆయన, కామర్స్ విద్యార్థులు ప్రత్యక్ష, పరోక్ష పన్నుల నిబంధనలపై పూర్తి అవగాహన పెంచుకోవాలని సూచించారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. హేమంత్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మన దేశంలోని రోడ్లు, హైవేలు వంటి మౌలిక వసతులన్నీ ప్రజలు చెల్లించే పన్నులతోనే నిర్మించబడుతున్నాయని గుర్తుచేశారు. అందరూ క్రమశిక్షణతో పన్నులు చెల్లిస్తే భారతదేశం త్వరలోనే అభివృద్ధి చెందిన దేశంగా మారుతుందని ఆకాంక్షించారు. మెరుగైన భవిష్యత్తు కోసం సమాజంలో ఇటువంటి అవగాహన కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.ముఖ్య అతిథి బంగి మధుసూదన్ రావు మాట్లాడుతూ దేశ పురోగతిలో ఆదాయపు పన్ను పాత్రను వివరిస్తూ, భారతదేశంలో పన్నుల చరిత్ర, వివిధ రకాల ఆదాయపు పన్ను ఫారమ్‌లు మరియు పన్ను నిబంధనలపై విద్యార్థులకు సమగ్రమైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యపాక బృందం రత్నారేడ్డి , రామప్రసాద్, శ్రావణి కుమారి, సాజిదా గారూ, స్వాతిరెడ్డి దివ్యలత, భాగస్వాములు అయ్యారు. ఈ సందర్భంగా కె.వి. రంగారావు విద్యార్థులకు ఆదాయపు పన్ను అంశాలపై క్విజ్ పోటీలు నిర్వహించి, విజేతలకు ధృవీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమం ముగింపులో ముఖ్య అతిథులు బంగి మధుసూదన్ రావు , కె.వి. రంగారావు కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది. ఆ పిమ్మట జాతీయగీత ఆలాపనతో కార్యక్రమం ముగిసింది.

## మంత్రి ఫరూక్ కు కృతజ్ఞతలు తెలిపిన దివ్యాంగులు

### దివ్యాంగుల సంక్షేమంలో దేశానికే ఆదర్శంగా ఆంధ్రప్రదేశ్ ... మంత్రి ఎన్ఎండి ఫరూక్



**నంద్యాల సిటీ బ్యూరో జులై 22 ( నంది పత్రిక )**నంద్యాల పట్టణంలోని మంత్రి గారి క్యాంప్ కార్యాలయంలో ఉచితంగా హీరో మోటార్ సైకిలను పొందిన దివ్యాంగుల లబ్ధిదారులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ను మర్యాదపూర్వకంగా కలుసుకొని కృతజ్ఞతలు తెలియజేశారు ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమం, ఆత్మగౌరవం, స్వావలంబనకు కూటమి ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు నెలకు రూ.6,000 సామాజిక భద్రతా పెన్షన్, మంచానికే పరిమితమైన లబ్ధిదారులకు రూ.15,000 పెన్షన్ అందజేస్తూ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. దివ్యాంగులు, బెడ్-రిడెన్ బాధితులకు ఈ స్థాయిలో ఆర్థిక భరోసా కల్పిస్తున్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక గుర్తింపు పొందిందని తెలిపారు. అలాగే, పెన్షన్‌లతో పాటు ఉచిత మోటార్ సైకిళ్లు, ఉపకరణాలు, విద్య, ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాల ద్వారా దివ్యాంగులను అన్ని రంగాల్లో సాధికారత వైపు నడిపించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ప్రతి అర్హులైన లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చేరేలా కట్టుబడి పనిచేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు, దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ, దివ్యాంగుల సంఘం అధ్యక్షులు రమణయ్య , కామిని మల్లికార్జున , చలం బాబు తదితరులు పాల్గొన్నారు



# మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ 3.1 ను విజయవంతం చేద్దాం

## .జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు ఖాసీం వల్లి

**కాశినాయన, జూలై 22 (నంది పత్రిక)**

ఈ నెల 24 వ తేదీన జరుగబోయే "మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ 3.1"ను విజయవంతం చేయాలని జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఖాసీం వల్లి పిలుపునిచ్చారు.

బుధవారం కాశినాయన మండలం లోని బాలాయ పల్లె నందు ప్రధానోపాధ్యాయులు పల్లా.దస్తగిరి బాబు, ఖాసీం వల్లి లు గ్రామం లో తిరిగి విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ కి రావాలని ఆహ్వాన పత్రిక లు ఇచ్చి ఆహ్వానించారు.ఖాసీం వల్లి మాట్లాడుతూ... పిల్లల విద్యాభివృద్ధి కోసం తల్లి దండ్రులు బడి వైపు అడుగులు వేసి, వారి ఉజ్వల భవిష్యత్తు కు అమూల్య మైన సూచనలు, సలహాలు ఇవ్వాలని కోరారు.మీటింగ్ కి హాజరయ్యే తల్లిదండ్రులకు మధ్యాహ్నం రుచికరమైన డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన సదుపాయం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# కేంద్ర విద్యా శాఖ మంత్రిని బర్తరఫ్ చేయాలి!





### నీట్ బాధితులకు న్యాయం చేయాలి!

### విద్యార్థులు, విద్యావేత్తలపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి!...సిపిఐ ఎఐవైఎఫ్

**బద్వేల్ జులై 22నంది పత్రిక :** ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పోలీసులు సాగించిన లాఠీచార్జ్, టియర్ గ్యాస్ ప్రయోగాలను సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి వీరశేఖర్ ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పి ప్రభాకర్ లు ఖండించారు. బుధవారం బద్వేల్ పట్టణంలో విద్యార్థులతో ర్యాలీ, మానవ హారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోవడమే కాకుండా, న్యాయం కోసం ప్రశ్నించిన యువతపై లాఠీలతో విరుచుకుపడటం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు అని మండిపడ్డారు. కేంద్ర, రాష్ట్రాల ఉమ్మడి ఆధీనంలోని విద్యా వ్యవస్థని క్రమేపి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తన అధీనంలోకి తీసుకుని విద్యను కాషాయికరణ చేస్తున్నారని, ఉన్నత విద్యా ప్రవేశ పరీక్ష నిర్వహించే బాధ్యతను ఎందుకు పనికిరాని ఎన్ టి ఏ కి అప్పచెప్పడంతో కేంద్ర ప్రభుత్వం తన చేతులు దులుపుకొన్నది అని విమర్శించారు. గత 12 సంవత్సరాలలో 89 సార్లు జాతీయ స్థాయిలో నిర్వహించే పరీక్ష ప్రశ్న పత్రాలు అంగడి సరుకుగా అమ్ముడు పోతుంటే కేంద్ర ప్రభుత్వ పెద్దలు నిద్రమత్తు నటిస్తూ విద్యా వ్యవస్థనీ తిరోగమన దిశగా తీసుకువెళ్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీట్ పరీక్ష పేపర్ లీకేజీ వల్ల రాత్రింబవళ్ళు కష్టపడి చదివిన సుమారు 22 లక్షల మంది విద్యార్థుల కలలు అడియాసలుగా మారాయని, 20 మంది విద్యార్థులు తమ ప్రాణాలు విడిస్తే దీనికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు న్యాయం చేయాలని 20 రోజులుగా శాంతియుతంగా నిరాహార దీక్ష చేస్తుంటే, సమస్యను పరిష్కరించడం వదిలేసి వారిని అరెస్టు చేసి ఆస్పత్రులకు తరలించి ఉద్యమాన్ని అణచివేయాలని చూడటం అన్యాయమన్నారు. 'చలో పార్లమెంట్' పిలుపుతో మెట్రో స్టేషన్లు, రాకపోకల రహదారులన్నీ మూసివేసినప్పటికీ విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున జంతర్ మంతర్ వద్దకు చేరుకుని తమ నిరసన తెలియజేస్తుంటే నిర్దాక్షిణ్యంగా పోలీసుల ముసుగులో ఆర్ఎస్ఎస్ గుండాలు బిజెపి కార్యకర్తలు విద్యార్థులపై దాడి చేయడం దుర్మార్గమైన చర్య అని వారు పేర్కొన్నారు. ఎంత అణచివేసినా యువశక్తి ఆగదని ఈ సంఘటన మరో మారు నిరూపించిందని తెలిపారు.తమ భవిష్యత్తు కోసం ప్రశ్నించేందుకు వచ్చిన విద్యార్థులను క్రిమినల్స్ లాగా పరిగణించి లాఠీలతో కొట్టడం, టియర్ గ్యాస్ ప్రయోగాలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రశ్నిస్తే శిక్షించడమే కేంద్రంలోని ఎన్డీఏ (చీణూ) కూటమి నైజమని విమర్శించారు. కేంద్రం లోని నరేంద్రమోడీ ప్రభుత్వం తన మొండి వైఖరి విడనాడి యువత కలలు ఆకాంక్షలకు తగిన విధంగా నడుచుకోవాలని లేని పక్షంలో ఒకప్పుడు కేవలం రెండు పార్లమెంట్ సీట్లతో ప్రయాణం ప్రారంభించి నేడు దేశాన్ని ఏలే స్థాయికి వచ్చిన బీజేపీ నాయకత్వం, ఈ రోజు యువతపై ప్రదర్శిస్తున్న నిరంకుశ వైఖరికి రాబోయే రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. భవిష్యత్ లో ఆ రెండు సీట్లు కూడా దక్కకుండా చేస్తారని, యువతను ఎదురించి ఏ ప్రభుత్వమూ నిలబడలేకపోయిందనే చరిత్రను, దేశ విదేశాలలో జరుగుతున్న వర్తమాన పరిస్థితులను ఎన్డీఏ ప్రభుత్వం గుర్తెరిగి నడుచుకోవాలని హితవు పలికారు. తక్షణమే విద్యార్థులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని, నీట్ బాధితులకు తక్షణమే పూర్తిస్థాయిలో న్యాయం చేసేంతవరకు పోరాటం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ ఏరియా, పట్టణ కార్యదర్శులు పిడుగు మస్తాన్, పెద్దుల్లపల్లి బాలు ఏరియా సహాయ కార్యదర్శులు ఇమ్మానుయేల్, పి వి రమణ జిల్లా సమితి సభ్యులు పదిగే వెంకటరమణ పెంచలయ్య ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షులు మునిరత్నం శ్రీనివాసులు సుమంత్ భారీ స్థాయిలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ఢిల్లీ లో విద్యార్థులపై జరిగిన లాఠీ ఛార్జ్ అమానుషం ఏ ఐ ఎస్ ఎఫ్

### లాఠీ ఛార్జ్ ను ఖండిస్తూ బనగానపల్లెలో రాస్తారోకో



**బనగానపల్లె జూలై 22 నంది పత్రిక** నీట్ పరీక్ష పేపర్ లీకేజ్ గురించి కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్రనాథ్ బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని శాంతియుతంగా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన తెలుపుతున్న విద్యార్థులు యువకులు నిరుద్యోగులపై పోలీసులు పాసవికంగా లాఠీ చార్జ్ చేయడం అమానుషమని ఏఐఎస్ఎఫ్ సంఘము సభ్యులు పేర్కొన్నారు. విద్యార్థులపై జరిగిన లాఠీచార్జికి నిరసనగా బుధవారము బనగానపల్లె పట్టణము ప్రధాన సెంటర్లో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. వాహనాలు అడ్డుకొని రోడ్డుపై బైఠాయించి తమ నిరసనను వెలిబుచ్చారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకుడు ఎర్రి స్వామి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన నీట్ పేపర్ లీకేజ్ కారణంగా ఎంతో మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని. తమ భవిష్యత్తు కోసం పారదర్శకమైన పరీక్షల కోసం శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై అక్రమంగా లాఠీ ఛార్జ్ చేసి గాయపరచడం అత్యంత హేమమైన చర్య అన్నారు. లక్షలాదిమంది కష్టపడి చదివే విద్యార్థుల జీవితాలతో భవిష్యత్తుతో ఆడుకుంటున్న కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని అన్నారు. విద్యార్థులు నిరుద్యోగుల గొంతులను లాఠీలతో పోలీసుల నిర్బంధ లతో అణచివేయాలని చూస్తే సహించేదే లేదని కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి బాధ్యులపై చర్యలు తీసుకోకపో విద్యార్థులకు సరైన న్యాయం చేయకపోతే రాబోయే రోజుల్లో విద్యార్థులను ఏకం చేసి దేశవ్యాప్తంగా పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు

ఈ కార్యక్రమంలో ఏఐఎస్ బనగానపల్లె మండల అధ్యక్షుడు నాయకులు నవీన్ మధు ఫణీంద్ర విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## 3,476 తిలకం చుక్కలతో ఆజాద్ చిత్రం







**నంద్యాల ప్రతినిధి. జూలై 22 . (నంది పత్రిక ):**నంద్యాలకు చెందిన శ్రీనివాస రెడ్డి, సుజాత దంపతుల కుమారుడు శేష శయన్ ఇంటర్ సెకండ్ ఇయర్ చదువు తున్నాడు. చిత్రకళ పై వున్న మక్కువ తో కోటేష్ ఆర్ట్ అకాడమీలో చిత్రకారుడు కోటేష్ దగ్గర శిక్షణ పొందుతున్నాడు. జులై 23 న భారత స్వాతంత్ర సమర యోధుడు చంద్రశేఖర్ ఆజాద్ జయంతిని పురస్కరించుకొని ఆర్ట్ అకాడమీలో 15 అంగుళాల పొడవు,11 అంగుళాల వెడల్పు గల డ్రాయింగ్ చార్ట్ మీద 3,476 తిలకం చుక్కలతో ఆజాద్ చిత్రాన్ని అద్భుతంగా వేసాడు. ఈ చిత్రాన్ని మైక్రో బ్రష్ ద్వారా తిలకం అద్దుకొని వేసాడు. ఈ చిత్రాన్ని కేవలం 2 గంటల సమయంలోనే వేసాడు. ఈ సందర్భంగా వారి గురువు కోటేష్ మాట్లాడుతూ తిలకం చుక్కలతో పొట్రాయిట్ చిత్రాన్ని వేయడం చాలా కష్టం.అయినా ఆజాద్ చిత్రాన్ని అద్భుతమైన రీతిలో వేసాడు.చంద్రశేఖర్ ఆజాద్ స్వాతంత్ర సమర యోధుడు, ప్రముఖ విప్లవ కారుడు.15 సంవత్సరాల వయస్సు లోనే స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారు. బ్రిటిష్ పాలన అంతం చేయాలని సాయుధ పోరాటాన్ని ఎంచుకున్నాడు. ఫిబ్రవరి 27 న 1931 లో అలహాబాద్ (ప్రస్తుత ప్రయాగ్ రాజ్ )ఆల్ఫ్రెడ్ పార్క్ లో బ్రిటిష్ పోలీసులతో జరిగిన భీకర ఎదురు కాల్పులలో తనను తాను తుపాకీ లోని చివరి బుల్లెట్ తో తల కణత పై కాల్చుకొని మరణించారు. బ్రిటిష్ వారికి పట్టుపడకూడదని, వారి చేతిలో చావ కూడదని తనకు తాను కాల్చుకున్నారు. ఆజాద్ గా అమరవీరుడయ్యారు. ఆజాద్ అంటే స్వతంత్ర పౌరుడు లేక స్వేచ్ఛ పౌరుడు. బానిస కానివాడు. అటువంటి అమరవీరుల గురించి మా స్టూడెంట్స్ కు తెలియాలని ఆజాద్ జయంతి రోజున ఆ మహా వీరున్ని స్మరించు కుంటూ వినూత్న రీతిలో ఈ చిత్రాన్ని వేయించాను. మా స్టూడెంట్ శేష శయన్ చాలా అద్భుతంగా వేసాడు.వానికి హృదయ పూర్వక అభినందనలు తెలుపుతు న్నాను.చిత్రకారుడు శేష శయన్ మాట్లాడుతూ స్వాతంత్ర సమర యోధులు చంద్రశేఖర్ ఆజాద్ అంటే నాకు చాలా ఇష్టం. దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన గొప్ప వీరుడు. ఆ మహా వీరుని స్మరించుకుంటూ ఆయన చిత్రాన్ని మా గురువు శిక్షణ లో ఈ విధంగా వేసాను. అమర వీరునికి జోహార్లు.

# అదునాతన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఏర్పాటు చేస్తాం.





### అభివృద్ధి పనులను మరింత వేగంగా పూర్తి చేయాలి.

### ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు.

**తిరుపతి బ్యూరో చీఫ్ జూలై 22 నంది పత్రిక** నగరంలోని మటన్, ఫిష్, కూరగాయలు ఒకే చోట దొరికేలా ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు వెల్లడించారు. నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులను మరింత వేగంగా పూర్తి చేసేందుకు అధికారులు శ్రద్ధ వహించాలని ఎమ్మెల్యే తెలిపారు. ఇటీవల మటన్ మార్కెట్ లో కుళ్ళిన మాంసం దొరకడంతో పాటు చేపల మార్కెట్ లో పురుగులు పట్టిన చేపలు బయటపడటంతో జనావాసాల మధ్య మటన్ , ఫిష్ మార్కెట్ లు వద్దని ప్రజల నుంచి ఫిర్యాదులు అందినట్లు ఎమ్మెల్యే తెలిపారు. దీంతో మంగళవారం ఉదయం అక్కరాంపల్లి వద్ద ఉన్న చెత్త సేకరణ కేంద్రం (గార్బేజ్ ట్రాన్స్ పోర్ట్ స్టేషన్) వద్ద స్మార్ట్ సిటీ కింద చేపట్టి నిలిచిపోయిన కూరగాయల మార్కెట్ నిర్మాణాన్ని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, ఇంచార్జీ కమిషనర్ శారదా దేవి, అర్బన్ డెవలప్మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ వూకా విజయకుమార్, ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం కార్పొరేషన్ కార్యాలయంలో అన్ని విభాగాల అధికారులతో నగర అభివృద్ధిపై సమీక్షించారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణానికి అనుమతిస్తే ఆరు నెలల్లో పూర్తి చేస్తామని స్మార్ట్ సిటీ ఈఈ రుద్రరాజు రవి ఎమ్మెల్యే కి స్పష్టం చేశారు. ఇంజినీరింగ్ విభాగంలో జరుగుతున్న పనులను ఎస్.ఈ.శ్యాంసుందర్ వివరిస్తూ నగరంలో ఇంకా 23 కిలో మీటర్ల మేర మట్టి రోడ్లు ఉన్నట్లు తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ పాతది కావడంతో తరచూ లీకేజీల సమస్య ఎదురవుతున్నట్లు చెప్పారు. కాగా మురుగునీటి డ్రైనేజీ కాలువల నిర్మాణానికి 135 కోట్ల రుణం త్వరలో మంజూరు కానున్నట్లు ఎస్.ఈ తెలిపారు. రోజు తాగునీరు అందించాలంటే ఎండి పుత్తూరు నుంచి మంగళం వరకు నిర్మించ తలపెట్టిన రెండో వాటర్ పైపు లైన్ పూర్తి చేస్తేనే సాధ్యమవుతుందని ఆయన చెప్పారు. రెండో పైపు లైన్ పై టిటిడి పెట్టిన షరతులపై ప్రభుత్వం నుంచి ఆదేశాలు వస్తేనే ముందుకి వెళ్లగలమని ఆయన తెలిపారు. అన్నా క్యాంటీన్ల నిర్వహణను మరింత మెరుగు పరచాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఆదేశించారు. ముత్యాలరెడ్డి పల్లి పరిధిలోనే ఉన్న నాలుగు అన్నా క్యాంటీన్ లలో రెండింటిని జీవకోన, ఆటో నగర్ లలో ఏర్పాటు చేస్తే బాగుంటుందని ఎమ్మెల్యే ఆరణి తెలపగా నిబంధనల ప్రకారం ప్రస్తుతం ఉన్న వాటిని మార్చలేమని దాతల సాయంతో అన్నా క్యాంటీన్ నిర్మిస్తే ప్రభుత్వం సబ్సిడీ రేట్ కింద అన్నం అందిస్తుందని ఇంచార్జీ కమిషనర్ శారదా దేవి తెలిపారు. స్మార్ట్ సిటీకి వెచ్చించిన నిధుల్లో రాష్ట్ర ప్రభుత్వ వాటా వస్తే నిధుల సమస్య తలెత్తదని ఎస్.ఈ చెప్పారు. పారిశుద్ధ్యం నిర్వహణ మరింత మెరుగు పరచాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్ రెడ్డిని ఆదేశించారు. చెత్త సేకరణ, తరలింపు ఉదయం, మధ్యాహ్నం చేస్తున్నట్లు హెల్త్ ఆఫీసర్ తెలిపారు. క్లీనింగ్ రాత్రి పూట చేస్తున్నట్లు ఆయన చెప్పారు. 17 స్వీపింగ్ మిషన్స్ త్వరలో వస్తాయని, దీంతో నగర పరిశుభ్రత మెరుగుపడటమే కాకుండా పారిశుద్ధ్య కార్మికులపై ఒత్తిడి తగ్గుతుందని హెల్త్ ఆఫీసర్ తెలిపారు. రెవెన్యూ వసూళ్లు 85 శాతం పైన సాధించాలని ఎమ్మెల్యే రెవిన్యూ అధికారులను ఆదేశించారు. ప్రవేట్ బిల్డింగ్ యాజమానులు పన్ను కడుతున్నా రాష్ట్ర ప్రభుత్వ శాఖలు ఏవీ సక్రమంగా కట్టడం లేదని అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. అలాగే ఖాళీ స్థలాల పన్నుల వసూళ్లలో కొత్త ఇబ్బందులు ఎదురవుతున్నట్లు వాళ్ళు ఎమ్మెల్యే కు తెలిపారు. కాగా టిటిడి 2004 నుంచి ఆస్తి పన్ను చెల్లించకపోవడంతో ఇప్పటి వరకు 136 కోట్ల ఆస్తి పన్ను టిటిడి బకాయి పడినట్లు ఎమ్మెల్యేకి అధికారులు తెలిపారు. మైక్రో కార్డ్ ప్లానింగ్ తో మహిళా సంఘాల సభ్యులకు లోన్ల మంజూరులో ఇబ్బందులు రాకుండా చూడాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. కాగా గ్రేటర్ కార్పొరేషన్ గా తిరుపతిని మార్చే ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కోరారు. కార్పొరేషన్ ప్రత్యేక అధికారి అయిన కలెక్టర్ వెంకటేశ్వర్ పంచాయితీల విలీన ప్రక్రియ ను పర్యవేక్షిస్తున్నట్లు ఇంచార్జి కమిషనర్ శారదా దేవి తెలిపారు. కార్పొరేషన్ ఉద్యోగులు సమయ పాలనకు పెద్దపీట వేసి సమస్యల పరిష్కారం కోసం వచ్చే ప్రజలకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. సచివాలయం సిబ్బంది అందుబాటులో ఉండటం లేదని ఫిర్యాదులు నిత్యం వస్తున్నాయని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. జనాభా లెక్కలు, సర్ కార్యక్రమాల్లో లేని సిబ్బంది సచివాలయాల్లో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని ఇంచార్జీ కమిషనర్ శారదా దేవి ఎమ్మెల్యేకి తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, వివిధ శాఖల హెచ్ ఓ డీ లు పాల్గొన్నారు.



## డెంగ్యూ వ్యతిరేక మాసము -- అవగాహణ- ర్యాలీ.

**బేతంచెర్ల జులై 22 ( నందిపత్రిక** బేతంచెర్ల మండలం ఆర్.కొత్తపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మద్దిలేటి స్వామి, హెల్త్ అసిస్టెంట్ రామాంజనేయులు అధ్వర్యంలో జూలై నెల 1తేది నుండి 31 వరకు డెంగ్యూ వ్యతిరేక మాసము సందర్భంగా, విద్యార్థిణి,విద్యార్థులకు అవగాహన కల్పించి బుధవారం ర్యాలీ నిర్వహించడం జరిగింది, ఆడ ఏడీస్ ఈజిప్ట్ దోమలు ద్వారా, డెంగ్యూ సంక్ర మించును. డెంగ్యూ వ్యాప్తి లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి చెప్పడం జరిగింది. ఇంటి పరిసరాల నీటి నిల్వలు పరిశీలించటం, దోమలు ఉత్పత్తి అయ్యే వాటిని తొలగించడం, ప్రతి శుక్రవారం డ్రైడే పాటించటం వలన దోమలు పుట్ట కుండ మరియు దోమలు కుట్టకుండా ఉండుటవలన మలేరియా, డెంగ్యూ,చికెన్ గన్య, బోధకాలు, మెదడు వాపు వ్యాధులు ను నివారించవచ్చును.ఇంట్లో మరియు ఇంటి పరిసరాలు వారం పై బడి నీటి నిలువ లేకుండా చేయాలి. దోమ తెరలు వాడటం , వేపాకు పొగ మరియు దోమలు నియంత్రణ చేయు పరికరాలు వాడాలి.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది సిహెచ్ఓ లక్ష్మి,ఎఎన్ఎం రాజేశ్వరమ్మ, ఆశా కార్యకర్త వరలక్ష్మి, ఉపాధ్యాయులు వెంకటలక్ష్మి, చిన్న బాబు,గణేష్, పరిపూర్ణ మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



## ఎన్జీవోస్ కాలనీ,ఆత్మకూరు బస్టాండ్ చెరువు కట్ట డివైఎఫ్ఐ కమిటీలు ఎన్నిక

**నంద్యాల ప్రతినిధి. జూలై 22 . (నంది పత్రిక ):**నంద్యాల పట్టణంలో ఎన్జీవోస్ కాలనీ సిపిఎం ఆఫీస్ ఏరియా లో నూతన కమిటీ మరియు ఆత్మకూరు బస్టాండ్ చెరువు కట్ట వద్ద ఉన్న ఏరియాలో నూతన డివైఎఫ్ఐ కమిటీ ఎన్నిక చేయడం జరిగింది. డివైఎఫ్ఐ నంద్యాల పట్టణ కార్యదర్శి శివ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాలలో ఉన్నటువంటి వార్డులలో అనేక సమస్యలు ఉన్నాయని ఇప్పటికే కొన్ని వర్గాల్లో డివైఎఫ్ఐ గా సర్వేలు చేయడం ఆ సమస్యలపై అధ్యయనం చేయడం కూడా జరిగిందని వాటి పరిష్కారానికి డివైఎఫ్ఐ పోరాటం చేయడానికి సిద్ధమవుతుందని అదేవిధంగా నే నంద్యాల పట్టణంలో ఉన్న వార్డులల్లో సమస్యలు తాగునీటి సమస్య మరియు ముఖ్య కాలువల సమస్య రోడ్ల సమస్యలు ఇవన్నీ పై రాబోయే రోజుల్లో పోరాటం చేయడానికి డివైఎఫ్ఐ నూతనంగా వార్డు కమిటీలలో ఎన్నుకున్న వారందరూ ప్రజలను చైతన్య మంచం చేసి అధికారుల దృష్టికి పోరాట రూపంలో తీసుకెళ్లడానికి ముందుకొస్తున్నారని డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి శివ అన్నారు. అదేవిధంగా నూతనంగా ఎన్నికైన కమిటీ నాయకుల ఎన్జీవోస్ కాలనీ సిపిఎం ఆఫీస్ ఏరియాలో 11 మంది అధ్యక్ష కార్యదర్శులుగా దుర్గ సాయికుమార్, రామ్ చరణ్ రెడ్డి, కమిటీ సభ్యులుగా హరీష్, నాగరాజు, రసూల్, సంజయ్, నాగేంద్ర, అబ్దుల్, చరణ్ తేజ, రామ్ చరణ్, సుభాన్, తదితరులుపాల్గొన్నారు.అదేవిధంగానే ఆత్మకూరు బస్టాండ్ చెరువు కట్ట దగ్గర ఉన్న వీధిలో నూతనంగా ఎన్నికైన డివైఎఫ్ఐ నాయకులు7 మంది అధ్యక్ష కార్యదర్శులు వెంకటేశ్వర్లు నాగన్న, సభ్యులు సుమంత్, నాగేశ్వరావు ,శివయ్య, వంశీ తదితరులు పాల్గొన్నారు.



# దాడికి సిద్ధమవుతున్న దోమలు







## పల్లె ప్రాంతాలలో అపరిశుభ్ర వాతావరణం

**బండి ఆత్మకూరు నంది పత్రిక జూలై 22 :** బండి ఆత్మకూరు మండలంలో చెదురు ముదురుగా కురుస్తున్న వర్షాల కారణంగా గ్రామాలలో అపరిశుభ్రమైన వాతావరణం నెలకొంటుంది. ఈ కారణంగా పల్లె ప్రాంతాలలోని ప్రజలు అపరిశుభ్రమైన పరిసరాలతోనే సహవాసం చేస్తున్నారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు కారణంగా చాలా గ్రామాలలో డ్రైనేజీలలో పూడిక నిండిపోయింది. మండల పరిధిలో ఉన్న లింగాపురం, ఈర్నపాడు, బండి ఆత్మకూరు,కడమల కాల్వ గ్రామాలలో రోడ్ల వెంట మురికి మురికి నీరు నిలిచిపోవడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. బండి ఆత్మకూరు లోని కురువపేటలో డ్రైనేజీ నిర్మాణం లేకపోవడం వల్ల రోడ్డుపై నీరు నిలిచి ఉండటంతో అక్కడి ప్రజలు పడుతున్న అవస్థలు వర్ణనాతీతం. కడమల కాల్వ గ్రామంలోని ఎస్సీ కాలనీలో రోడ్డు నిర్మాణం లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. గత 20 సంవత్సరాలు కాలం నుండి ఎస్సీ కాలనీలో రోడ్డు నిర్మాణం జరగడంలేదని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. వర్షాలు పడిన నేపథ్యంలో పొలాల గుండా వచ్చే నీళ్ల తోపాటు డ్రైనేజీ నీరు కూడా ఈ ప్రాంతంలో ప్రవహించడంతో నడవడానికి కూడా వీలులేని పరిస్థితి ఉందని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. రెండు రోజుల క్రితం ఈ సమస్యపై సంబంధిత స్పెషలాఫీసర్ కు వివరించడం జరిగిందని, చూద్దాంలే! అన్న ధోరణితో మాట్లాడారని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో జూలై 1 నుండి 20 తేది వరకు 29.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా, 20వ తేదీ 23. 4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయింది. అడపా దడపాగా కురిసే వర్షాల కారణంగా దోమలు తమ సంతాన సామ్రాజ్యాన్ని విస్తరింపజేసుకొనే పనిలో పడ్డాయి. జూలై నెల నుండి అక్టోబర్ వరకు వర్షాల సీజన్ కావడంతో దోమలు ఇప్పటికే గ్రామాలలో విజృంభిస్తున్నాయి. దోమలు గ్రామాలలో తమ కడుపును నింపుకునేందుకు ప్రజల రక్తాన్ని పీల్చుకొని, వ్యాధుల బారిన పడే ప్రయత్నాలకు పూనుకుంటున్నాయి. అపరిశుభ్రమైన పరిసరాలు, మురుగునీరు నిలువ ఉన్న ప్రాంతాలలో దోమలు తమ స్థావరాలను సిద్ధం చేసుకుంటున్నాయి. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మలేరియా శాఖకు చెందిన అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇళ్ళ ముందర నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని సూచిస్తున్నారు.

## విద్యార్థులపై జరిగిన దాడులను ఖండిస్తూ వెంటనే కేంద్ర హోం శాఖ మంత్రిరాజీనామా చేయాలి




**కర్నూలు. జూలై 22 . (నంది పత్రిక ):** ఢిల్లీలో యువత విద్యార్థులపై జరిగిన దాడులను ఖండిస్తూ వెంటనే కేంద్ర హోం శాఖ మంత్రి మరియు విద్యాశాఖ మంత్రులుబిరాజీనామా చేయాలని (పి ఓ డబ్ల్యు ) కర్నూల్ నగర అధ్యక్షురాలు శాంతి కార్యదర్శి ఉష డిమాండ్ చేశారు.స్థానిక కర్నూలు నగరంలో పిఓడబ్ల్యూ కార్యాలయం నందు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం నగర అధ్యక్ష కార్యదర్శులు శాంతి , ఉష మాట్లాడుతూ ఢిల్లీలో విద్యార్థులు, యువతపై జరిగిన దాడులపై న్యాయపరమైన విచారణ చేపట్టాలి.నిరసన తెలిపిన విద్యార్థులు, యువతపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలి.విద్యార్థులు, యువతపై జరిగిన దాడులకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర హోం మంత్రి మరియు కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలి.ప్రజాస్వామ్య హక్కులను హరిస్తూ శాంతియుత నిరసనలను అణచివేసే చర్యలను కేంద్ర ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలి.దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువత తమ రాజ్యాంగబద్ధ హక్కులతో శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును ప్రభుత్వం గౌరవించాలి.ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం.విద్యార్థుల గొంతును వినిపిద్దాం .ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు నాయకురాలు రాణి సుజాత సిరి తదితరులు పాల్గొన్నారు.

## భారత్, అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందాలు రద్దు చేయాలి.



**నంద్యాల ప్రతినిధి. జూలై 22 . (నంది పత్రిక ):** భారత దేశ రైతులకు మరియు వ్యవసాయ రంగానికి నష్టం కలిగించే అమెరికా, భారత్ దేశా ల మదేశాల మధ్య జరగ పోవు స్వేచ్ఛ,వాణిజ్య ఒప్పందాలను వ్యతిరేకిస్తూ రైతు, కౌలు రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో సాయిబాబా నగర్ వద్ద నిరసన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా మోడీ, ట్రంప్ ల ఫోటో ప్రతిమలను దగ్ధంచేసే ప్రయత్నం ను పోలీసులు బలవంతం గా అడ్డుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పోలీసులకు మధ్య ఆందోళనకారుల మధ్య తోపులాట,వాగ్వివాదం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి టి. రామచంద్రుడు మాట్లాడుతూ ఈ నెల 24న భారత్ మరియు అమెరికా దేశాల మధ్య వాణిజ్య ఒప్పందాలు జరుగుతున్నవి. ఈ ఒప్పందాల ప్రకారం అమెరికా దేశం నుండి ఎలాంటి సుంకం లేకుండా మొక్కజొన్న, సోయాబీన్, పత్తి, పండ్లు మొదలగు వ్యవసాయ ఉత్పత్తులతో పాటు పాలు దిగుమతి చేసుకునేలా ఒప్పందం జరుగుతున్నది. అందువల్ల మనదేశంలోని వ్యవసాయ రంగం మరియు రైతులు తీవ్రంగా నష్టపోతారు. ఇప్పటికే కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల రైతాంగంపండించిన అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధరలు లేక, కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరల చట్టం అమలు కాక, మధ్య దళారులకు తక్కువ ధరకు అమ్ముకొని తీవ్రంగా నష్టపోయి అప్పుల పాలై, ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. గోరుచుట్టు పై రోకలి పోటు అన్న చందంగా ఈ ఒప్పందాల వల్ల వ్యవసాయ ఉత్పత్తులు అమెరికా నుండి దిగుమతి అయితే పూర్తిగా రైతాంగం నష్టపోయి దుస్థితి ఉంది. కావున రాష్ట్రపతి గారు వెంటనే జోక్యం చేసుకొని మోడీ ని 24వ తేదీ జరుగు ఒప్పందాల పత్రం పైన సంతకాలు చేయకుండా చర్యలు తీసుకోవాలని తద్వారా భారతదేశ రైతాంగని కాపాడాలని డిమాండ్ చేశారు.సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ.నాగరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చాలా దుర్మార్గంగా ఒప్పందాలు చేసుకుంటుందని, రైతులతో పాటు కార్మిక వర్గానికి నష్టదాయకరమైన లేబర్ కోడ్లను తీసుకువస్తుందని,ప్రజలందరికీస్తున్నదని, అన్యాయమని చూసిన తెలిపిన ఆందోళన పైన దౌర్జన్యకాండ ప్రదర్శిస్తున్నదని అన్నారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి.సోమన్న, రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు చౌడప్ప, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నరసింహ నాయక్ , ఐ.లు సీనియర్ నాయకులు శంకరయ్య గార్లుమాట్లాడుతూ దేశంలోనే రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికులకు నష్టదాయకమైన విధానాలను తీసుకువస్తూ, మన దేశ ప్రజలు ఓట్లతో గెలిచే అమెరికాకు లొంగిపోయి, వారి అభివృద్ధికి, కార్పొరేట్ కంపెనీల అభివృద్ధికి పాలన సాగిస్తున్నాడని అన్నారు.సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్, సిఐటియు నాయకులు వెంకట లింగం, కె. ఎం. డి.గౌస్, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నరసింహుడు మాట్లాడారు. ఈ సందర్భంగా రైతులకు నష్టం కలిగించే రద్దు చేయాలి, వ్యవసాయ రంగానికి రక్షించాలి, రైతులను కాపాడాలి, లేబర్ కోడ్ లురద్దు చేయాలి, నిరసన కారణులపై పోలీసుల దౌర్జన్యం నశించాలంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు, రైతు, కూలి, కార్మిక సంఘాల నాయకులురత్నమయ్య ,రామరాజు, చెన్నయ్య, కరిముల్లా, సురేష్, శ్రీనివాసరెడ్డి, వీరసేన, బాల హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# అమెరికాతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని ఉపసంహరించుకోవాలి





## రైతు సంఘాల సమన్వయ కమిటీ హెచ్చరిక.

**నంద్యాల ప్రతినిధి. జూలై 22 . (నంది పత్రిక ):** అమెరికాతో కేంద్ర ప్రభుత్వం చేసుకుంటున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని, లేకుంటే దేశ రైతాంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయి ఆత్మహత్యలే దిక్కుగా మారే పరిస్థితి ఏర్పడుతుందని రైతు సంఘాల సమన్వయ కమిటీ జిల్లా కార్యదర్శి జి. సోమన్న రామచంద్రుడు హెచ్చరించారు.సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు బుధవారం స్థానిక సాయిబాబా నగర్ వైయస్సార్ సర్కిల్లో దిష్టిబొమ్మ దగ్ధం కార్యక్రమం చేపట్టారు అనంతరం వారు మాట్లాడుతూ మరికాతో, కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతాంగ ప్రయోజనాలను విస్మరిస్తూ వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా మార్చే విధానాలను అమలు చేస్తోందని ఆరోపించారు.

అమెరికాతో కుదుర్చుకునే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అమలులోకి వస్తే ఇప్పటికే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతాంగానికి మరింత నష్టం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయ ఉత్పత్తుల ధరలు పడిపోవడంతో పాటు దేశీయ రైతులు మార్కెట్‌లో పోటీ పడలేని పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. మూడు వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన రైతాంగ ఉద్యమం సందర్భంగా అన్ని పంటలకు చట్టబద్ధమైన గిట్టుబాటు ధర కల్పిస్తామని కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చినా, ఆ హామీని అమలు చేయకుండా రైతులను మోసం చేసిందని విమర్శించారు.అమెరికాతో ప్రతిపాదిత రైతు వ్యతిరేక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని వెంటనే రద్దు చేయాలని, అన్ని పంటలకు చట్టబద్ధమైన గిట్టుబాటు ధర కల్పించాలని, అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతుల రుణాలను పూర్తిగా మాఫీ చేయాలని డిమాండ్ చేశారు.

రైతాంగ ప్రయోజనాలకు విరుద్ధమైన విధానాలను కేంద్ర ప్రభుత్వం విరమించుకోకపోతే దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మధు వెంకటపతి మౌలాలి వెంకటరాముడు శివుడు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# చాబోలు ఉమ్రే ఫారుక్ మసీదు నిర్మాణ అభివృద్ధికి 1,50,000/- లక్ష యాభై వేల రూపాయల ఆర్థిక సహకారం అందించారు.. గోళ్ళ రాజేష్..





## కులాలకు అతీతంగా ముందుకు సాగుతు.. దైవమంతా ఒకటే అని తేటతెల్లం చేస్తున్నారు.. గోళ్ళ రాజేష్.. ఏ కులమై మంచి మనసుంటే చాలు..సేవకు అడ్డు కాదు.. అని నిరూపిస్తున్నారు..గోళ్ళ రాజేష్..

**నంద్యాల సిటీ బ్యూరో జులై 22 ( నంది పత్రిక )** నంద్యాల నియోజకవర్గంలో గోళ్ళ రాజేష్ ఆద్వర్యంలో ఎన్నో సంక్షేమ పథకాలు, సేవా కార్యక్రమాలు,ఆర్థిక సహాయ,సహకారాలు అదేవిధంగా ఇప్పటికే పలు దేవాలయాల నిర్మాణ అభివృద్ధికి ఆర్థిక సహకారాలు అందించారు గోళ్ళ రాజేష్ అందులో భాగంగా ఈరోజు నంద్యాల మండలం చాబోలు గ్రామం లోని ఉమ్రే ఫారుక్ మసీదు నిర్మాణ అభివృద్ధి కొరకు నంద్యాల వాసి ప్రముఖ వ్యాపారవేత్త, సామాజిక సేవకుడైన గోళ్ళ రాజేష్ మసీదు నిర్మాణ అభివృద్ధి కొరకు 1,50,000 లక్ష యాభై వేల రూపాయల ఆర్థిక సహకారం అందించారు.ఈ సందర్భంగా మసీదు ముత్తవల్లి ఆరీపుద్దీన్, కమిటీ సభ్యులు గోళ్ళ రాజేష్ నంద్యాల నియోజకవర్గ వర్గంలో చేస్తున్న కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు,సహాయ,

సహకారాలు, ఆర్థిక సహకారాలు, దేవాలయాల నిర్మాణ అభివృద్ధి కొరకు, మసీదు నిర్మాణాల అభివృద్ధి కొరకు చేస్తున్న ఆర్థిక సహకారం చాలా విలువైనదని గోళ్ళ రాజేష్ కు అల్లాహ్ దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని గోళ్ళ రాజేష్ ను అల్లా ఎప్పుడు చల్లగా చూడాలని ప్రత్యేక ప్రార్ధనలు చేస్తూ మసీదు నిర్మాణ అభివృద్ధి కొరకు ఆర్థిక సాయం చేసినందుకు గోళ్ళ రాజేష్ కు ఉమ్రే ఫారుక్ మసీదు కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. మసీదు ముత్త వల్లీ ఆరీఫ్ ఉద్దీన్, సెక్రటరీ మొహమ్మద్ రఫీ,జనరల్ సెక్రటరీ కరీముల్లా,హాఫిస్ అనస్, అబ్దుల్ హమీద్,ముస్తాక్, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.





## భారతదేశంలో ప్రజాస్వామ్యం పరిస్థితికి ఢిల్లీ సంఘటన ప్రత్యక్ష నిదర్శనం..

### డిసిసి అధ్యక్షురాలు విజయ జ్యోతి

కాంగ్రెస్ అగ్ర నేత, లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్, మిత్ర పక్షాలు నీట్ తదితర పోటీ పరీక్షల ప్రశ్నాపత్రాల లీకేజీ, విద్యార్థులపై పోలీసుల లాఠీచార్జి వ్యవహారంలో కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీని అరెస్టు ను జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయ జ్యోతి ఖండించారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సమీపంలోని విశ్వేశ్వరయ్య సర్కిల్ వద్ద నిరసన కార్యక్రమంలో మాట్లాడుతూ.. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నాకు వచ్చినవారు కానీ, ఊరేగింపులో పాల్గొన్న వారు కానీ ఎవరో డబ్బులు ఇచ్చి పిలిస్తే వచ్చిన వారు కాదని, వారి రాక కోసం ఎవరూ బస్సులు, రైళ్లు ఏర్పాటు చేయలేదని కేవలం సోషల్ మీడియాలో జరుగుతున్న చచ్చే వారిని ఢిల్లీకి బయలుదేరా చేసిందన్నారు విజయ్ జ్యోతి. కేవలం నీట్ ప్రశ్నాపత్రాలు లీక్ కు మాత్రమే రగిలిపోతూ వారు రాలేదు. నిరుద్యోగం చాలీచాలని జీతాలు వ్యవస్థలో లోపాలు రాజకీయ పార్టీల కుతంత్రాలు చూసి విసిగిపోయిన వారే ఆ వచ్చిన యువతీ యువకులు అన్నారు. మోదీ ఏ వాగ్దానాలతో ప్రజల ముందుకు వచ్చారు ఆ వాగ్దానాలు తెరమరుగు కావడం, భావోద్వేగా అంశాలే ప్రధాన అజెండాగా మారడం నేటి తరం గమనించకపోలేదు. ఉద్యోగాలు కల్పించకపోవడం సరే కనీసం పరీక్షలు గా నిర్వహించలేకపోవడం నాణ్యమైన విద్యను అందించలేకపోవడం అధికారమే పరమావధిగా అనేక కుతంత్రాలకు అధర్మ యుద్ధాలకు పాల్పడడాన్ని యువత నిశితంగా గమనిస్తున్నారు. నైతిక బాధ్యత అన్నది నేటి కాలంలో ఒక వినకూడని అపశబ్దంగా మారిందని, బడ్జెట్ లీక్ అయినందుకు మొత్తం మంత్రివర్గంతో రాజీనామా చేయించిన ఎన్టీఆర్ వంటి నేతలు కానీ, రైలు, విమాన ప్రమాదాలకు బాధ్యత వహించి రాజీనామా చేసే మంత్రులు కానీ నేడు లేరని ధర్మేంద్ర ప్రధాన్ ద్వారా ప్రజలకు అర్థమవుతుందన్నారు. ఈ నిరసన కార్యక్రమం ద్వారా కాంగ్రెస్ పార్టీ ప్రధానంగా మూడు కీలక డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం ముందుంచింది. 1.నీట్ అక్రమాలతో బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి. 2.నిరసన తెలుపుతున్న విద్యార్థులపై లాఠీచార్జి చేయించినందుకు, అక్రమ కేసులు బనాయించినందుకు హోంమంత్రి అమిత్ షా వేషరతుగా క్షమాపణ చెప్పి పదవి నుంచి తప్పుకోవాలి. 3.పార్లమెంట్ వర్షాకాల సమావేశాలలో నీట్ అంశంతో పాటు దేశంలో విద్యా వ్యవస్థ వైఫల్యాలపై పూర్తిస్థాయి చర్చ జరపాలని విజయ జ్యోతి డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో పాల్గొన్న వారు పిసిసి ప్రధాన కార్యదర్శి అలీ ఖాన్, ఎఐసిసి కోఆర్డినేటర్ అబ్దుల్ సత్తార్, పులివెందుల అసెంబ్లీ కోఆర్డినేటర్ మూలంరెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి, మైనార్టీ జిల్లా అధ్యక్షులు రహమతుల్లా ఖాన్, డిసిసి ఉపాధ్యక్షులు కోటపాటి లక్ష్మయ్య మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఫీఖ్ ఖాన్, డిసిసి మాజీ ఉపాధ్యక్షులు సిరాజుద్దీన్, జవహర్ బాలమంచు జిల్లా అధ్యక్షులు పుల్లూరు భాష, డిసిసి ప్రధాన కార్యదర్శి పాల్ సుధాకర్, షామీర్ హుస్సేన్, జహూర్ అహ్మద్, పెండ్లిమర్రి మండలం కాంగ్రెస్ అధ్యక్షులు మహబూబ్ బాషా (మాస్) మహిళా జిల్లా అధ్యక్షురాలు సుభాన్ బీ, రామచంద్రారెడ్డి, సంతోషమ్మ, షబానా, మహిళా ఉపాధ్యక్షురాలు విజయ ,మేరీ, పటాన్ అబిద్ ఖాన్, నాసిర్ అలీ, రఫిక్ ఖాన్ (ఎన్ఆర్ఐ), అక్బర్ బాషా, అన్వర్ షేక్ తదితరులు పాల్గొన్నారు.



# 16 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియాపై నిషేధం అవసరం

**నంది పత్రిక:**సాంకేతిక విప్లవం ప్రపంచాన్ని అరచేతిలోకి తీసుకొచ్చింది. సమాచారాన్ని అందుబాటులోకి తెచ్చింది. విజ్ఞానాన్నిప్రజాస్వామ్యీకరించింది. అయితే అదే సాంకేతికత, నియంత్రణ లేకుండా చిన్నారుల చేతుల్లో పడితే వారి వ్యక్తిత్వ వికాసానికి ప్రమాదంగా మారుతోంది. ముఖ్యంగా సోషల్ మీడియా వేదికలు పిల్లలను సమాచార ప్రపంచంలోకి తీసుకెళ్లడం కంటే, వ్యసనం, మానసిక ఒత్తిడి, అసాంఘిక ప్రభావాల వైపు నడిపిస్తున్నాయనే ఆందోళన ప్రపంచవ్యాప్తంగా వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో 16 సంవత్సరాల లోపు పిల్లలకు సోషల్ మీడియా వినియోగాన్ని పరిమితం చేయాలనే నిర్ణయాలు అనేకదేశాల్లోఅమలవుతున్నా .భారత్‌లోనూ ఈ దిశగా గంభీరమైన చర్చ జరగాల్సిన సమయం ఆసన్నమైంది.పిల్లల మెదడు, భావోద్వేగాలు, నిర్ణయ సామర్థ్యం యుక్తవయస్సు వరకు పూర్తిగా పరిపక్వం చెందవు. కానీ సోషల్ మీడియా అల్గారిథమ్‌లు వారి ఆసక్తులను ఆధారంగా చేసుకుని నిరంతరం మరిన్ని వీడియోలు, పోస్టులు, ప్రకటనలను చూపిస్తూ ఎక్కువసేపు తెర ముందే ఉంచేలా రూపొందించబడ్డాయి. ఫలితంగా చదువుపై ఏకాగ్రత తగ్గిపోవడం, నిద్రలేమి, ఆందోళన, నిరాశ, ఒంటరితనం, కోపావేశాలు, ఆత్మన్యూనత భావం వంటి సమస్యలు పెరుగుతున్నాయి. ఇతరుల జీవితాలను చూసి తమ జీవితాన్ని తక్కువగా అంచనా వేసే ధోరణి పెరగడం వల్ల మానసిక ఆరోగ్యం దెబ్బతింటోంది. అంతేకాదు సైబర్ బులీయింగ్, అశ్లీల కంటెంట్, హింసాత్మక వీడియోలు, ఆన్‌లైన్ మోసాలు, డిజిటల్ వ్యసనం, ప్రమాదకర ఛాలెంజ్‌లు, అపరిచితులతో పరిచయాల ద్వారా నేరాలకు గురయ్యే ప్రమాదం కూడా అధికమవుతోంది. కుటుంబ సభ్యులతో గడిపే సమయం తగ్గిపోగా, క్రీడలు, పుస్తక పఠనం, సృజనాత్మక అభిరుచులు క్రమంగా కనుమరుగవుతున్నాయి.ఈ సమస్య తీవ్రతను గుర్తించిన అనేక దేశాలు ఇప్పటికే చట్టపరమైన చర్యలు చేపట్టాయి. ఆస్ట్రేలియా ప్రపంచంలోనే తొలిసారిగా 16 సంవత్సరాల లోపు పిల్లలకు ప్రధాన సోషల్ మీడియా వేదికల్లో ఖాతాలు కలిగి ఉండకుండా చట్టం చేసింది. వయస్సు నిర్ధారణ బాధ్యతను సోషల్ మీడియా సంస్థలపైనే ఉంచి, నిబంధనలు ఉల్లంఘిస్తే భారీ జరిమానాలు విధించే విధానాన్ని అమలు చేస్తోంది. ఫ్రాన్స్ 15 సంవత్సరాల లోపు పిల్లలకు తల్లిదండ్రుల అనుమతి లేకుండా సోషల్ మీడియా వినియోగాన్ని అనుమతించడం లేదు. నార్వే కనిష్ఠ వయోపరిమితిని పెంచే దిశగా చర్యలు ప్రారంభించగా, స్పెయిన్, గ్రీస్, డెన్మార్క్ వంటి దేశాలు యూరోపియన్ యూనియన్ స్థాయిలో చిన్నారుల డిజిటల్ భద్రత కోసం కఠిన నిబంధనలను కోరుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా చిన్నారుల మానసిక ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని డిజిటల్ వేదికలపై నియంత్రణలు పెరుగుతున్నాయి.భారత్‌లో ఇంటర్నెట్ వినియోగదారుల సంఖ్య వేగంగా పెరుగుతోంది. చిన్నారుల్లో స్మార్ట్‌ఫోన్ వినియోగం కూడా గణనీయంగా విస్తరించింది. ఇలాంటి పరిస్థితుల్లో కేవలం తల్లిదండ్రుల పర్యవేక్షణపై ఆధారపడటం సరిపోదు.

16 సంవత్సరాల లోపు పిల్లలకు సోషల్ మీడియా ఖాతాలపై చట్టబద్ధమైన వయోపరిమితి విధించడం, తప్పనిసరి వయస్సు ధ్రువీకరణ వ్యవస్థను అమలు చేయడం, పిల్లల వ్యక్తిగత సమాచార సేకరణపై కఠిన నిబంధనలు రూపొందించడం అవసరం. అదే సమయంలో పాఠశాలల్లో డిజిటల్ అక్షరాస్యత, సైబర్ భద్రత, బాధ్యతాయుతమైన ఇంటర్నెట్ వినియోగంపై అవగాహన కల్పించాలి. కుటుంబాలు కూడా పిల్లలకు మొబైల్ ఫోన్‌కు ప్రత్యామ్నాయంగా క్రీడలు, పుస్తక పఠనం, కళలు, సామాజిక కార్యక్రమాల వైపు ప్రోత్సహించాలి.సాంకేతికతను నిరాకరించడం అభివృద్ధికి మార్గం కాదు. కానీ పిల్లల అమాయకత్వాన్ని వ్యాపార ప్రయోజనాల కోసం వినియోగించే డిజిటల్ వ్యవస్థలకు హద్దులు విధించడం సమాజ బాధ్యత. చిన్నారులకు సోషల్ మీడియాపై వయోపరిమితి విధించడం వారి స్వేచ్ఛను కట్టడి చేయడం కాదు; వారి మానసిక ఆరోగ్యం, వ్యక్తిత్వ వికాసం, విద్యా భవిష్యత్తును రక్షించడం. ఆరోగ్యవంతమైన, విలువలతో కూడిన, బాధ్యతాయుతమైన భావి పౌరులను తీర్చిదిద్దాలంటే పదహారేళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియాపై నియంత్రణలు విధించడం కాలానుగుణ సంస్కరణ మాత్రమే కాదు, జాతి భవిష్యత్తును కాపాడే నిర్ణయం కూడా.(సి.హెచ్.ప్రతాప్)

# ఇది సంక్షేమ ప్రభుత్వం

## సూపర్ సిక్స్ హామీలు సూపర్ సక్సెస్

## టిడిపి నాయకులు రాయలసీమ సలాం



**బనగానపల్లె జులై 22నందిపత్రిక** ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం సూపర్ సక్సెస్ అయిందని బనగానపల్లె టిడిపి నాయకులు రాయలసీమ సలాం అన్నారు. బుధవారం 2026- 27 విద్యా సంవత్సరానికి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తల్లికి వందనం నిధులు తల్లుల ఖాతాకు జమ చేసిన అనంతరం సలాం మాట్లాడారు.ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో సంక్షేమంలో కూటమి ప్రభుత్వం దూసుకుపోతుందని తెలిపారు . సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా, వరసగా రెండో ఏడాది తల్లికి వందనం నగదు నేటి నుంచి ఈ నెల 24 వరకు తల్లుల ఖాతాల్లో జమ అవుతాయని తల్లికి వందనం ద్వారా ఈ ఏడాది 67,47,190 మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుతుందని ఒక తల్లికి ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ పథకం వర్తింపు జరుగుతుందని .తల్లికి వందనం కింద తల్లుల ఖాతాల్లో రూ.10,120,78 కోట్ల ఆర్థిక సాయం గత ఏడాది రూ. 10,091,కోట్లు జమ చేశారని గుర్తు చేశారు అలాగే గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే అంగన్వాడి తల్లులకు కూడా తల్లికి వందనం వర్తింపుతో కూటమి ప్రభుత్వం సంక్షేమ ప్రభుత్వం అని మరో సారి రుజువు అయిందని సలాం పేర్కొన్నారు.

# హజ్-2027 యాత్ర దరఖాస్తుకు రేపు ఆఖరి రోజు

**ఏపీ నుంచి దరఖాస్తు చేసుకున్న 2421మంది హాజీలు**

**388 మంది"షార్ట్" ఆప్షన్ ఎంపికలి**

**విజయవాడ ఎంబార్కేషన్ ఎంచుకున్న 517 మంది యాత్రికులులి**

**రూ.లక్ష ఆర్థిక సాయంతో "విజయవాడ" కు పెరిగిన సంఖ్యలి**

**గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ విజ్ఞప్తి**

**అమరావతి,జులై 22. నంది పత్రిక:**పవిత్ర మక్కా యాత్ర హజ్ -2027 కు దరఖాస్తు చేసుకునేందుకు గడువు రేపటితో ముగియనున్నది. కేంద్ర హజ్ కమిటీ పెంచిన నాలుగు రోజుల గడువు శుక్రవారం(24 వ తేది )అర్ధరాత్రికి ముగుస్తుండడంతో హజ్ యాత్ర చేయాలనుకునే వారు గడువు ముగిసేలోగా దరఖాస్తు చేసుకోవాలని మైనారిటీ,న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ విజ్ఞప్తి చేశారు. హాజీలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని బుధవారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో మంత్రి ఫరూక్ కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా పవిత్ర మక్కా యాత్ర హజ్ -2027కు ఇప్పటివరకు (బుధవారం)2421 మంది యాత్రికులు ఆన్ లైన్ ద్వారా తమ తమ పూర్తి వివరాలతో కేంద్ర హజ్ కమిటీకి దరఖాస్తు చేసుకోవడం జరిగిందని మంత్రి పేర్కొన్నారు. ఈ ఏడాది కొత్తగా ప్రవేశపెట్టిన "షార్ట్ హజ్" ఆప్షన్ ద్వారా కుదించబడిన 20 రోజుల హజ్ యాత్ర కోసం 388 మంది హాజీలు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం కు మొదటి ప్రాధాన్యత ఇచ్చే ప్రయాణికులందరికీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అందిస్తున్న రూ. లక్ష ఆర్థిక సాయం కు విశేష స్పందన లభిస్తున్నదని అన్నారు. హజ్ -2026 యాత్రలో గన్నవరం విమానాశ్రయం నుంచివెళ్లి విజయవంతంగా హజ్ యాత్ర పూర్తి చేసి వచ్చిన 331 మంది ప్రయాణికుల కు రూ. 3.31 కోట్లు మొత్తాన్ని వారి అకౌంట్లకు జమ చేయడం జరిగిందన్నారు.ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తున్న క్రమంలో విజయవాడ ఎంబార్కేషన్



కేంద్రం కు మొదటి ప్రాధాన్యత ఇచ్చే వారి సంఖ్య కూడా పెరిగిందన్నారు. హజ్ -2027 యాత్ర కోసం 517 మంది యాత్రికులు విజయవాడకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడమే ఇందుకు నిదర్శనమని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. కేంద్ర హజ్ కమిటీ నిర్ణయం మేరకు పొడిగించబడిన హజ్ యాత్ర దరఖాస్తు గడువును మక్కా యాత్ర చేయాలనుకునే వారంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గడువులోగా పూర్తి వివరాలతో దరఖాస్తు చేసుకోవాలని, విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం కు మొదటి ప్రాధాన్యత ఇచ్చి కూటమి ప్రభుత్వం అందిస్తున్న రూ.లక్ష ఆర్థిక సాయం పొందాలని మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ విజ్ఞప్తి చేశారు.

# కాజీపేట సచివాలయాల్లో ప్రింటర్ల సమస్య..

## సేవల కోసం ప్రజల పడిగాపులు



**కాజీపేట నంది పత్రిక ప్రతినిధి:** వైఎస్సార్ కడప జిల్లా కాజీపేట మండలంలోని పలు గ్రామ సచివాలయాల్లో ప్రింటర్లు పనిచేయకపోవడంతో ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించడంలో తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. మండలంలోని దాదాపు అన్ని సచివాలయాల్లోనూ ప్రింటర్లు పనిచేయని పరిస్థితి నెలకొనగా, ప్రింటర్లకు అవసరమైన ఇంక్ కూడా అందుబాటులో లేదని సచివాలయ సిబ్బంది తెలిపారు.ముఖ్యంగా ఖాజీపేట 2, ఖాజీపేట 1, పత్తూరు,, పుల్లూరు సచివాలయం దీంతో ఆదాయ, నివాస, జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, ఇతర ప్రభుత్వ ధ్రువపత్రాల ముద్రణ నిలిచిపోయి, సేవల కోసం వచ్చిన ప్రజలు నిరాశతో వెనుదిరుగుతున్నారు. చిన్న చిన్న పనుల కోసం మండల కేంద్రం లేదా ప్రైవేట్ సెంటర్లను ఆశ్రయించాల్సి వస్తోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం గ్రామ సచివాలయాల ద్వారా ప్రజలకు వేగవంతమైన సేవలు అందించాలనే ఉద్దేశంతో వ్యవస్థను ఏర్పాటు చేసినప్పటికీ, కనీస మౌలిక వసతుల కొరత కారణంగా ఆ లక్ష్యం దెబ్బతింటోందని స్థానికులు పేర్కొంటున్నారు. ప్రింటర్ల మరమ్మతులు చేపట్టి, అవసరమైన ఇంక్‌ను తక్షణమే అందుబాటులోకి తీసుకువచ్చి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందేలా జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# వర్షంకోసం అంబలి దానం



**కొత్తపల్లి - నంది పత్రిక :** ఖరీఫ్ మొదలై రెండునెలలు పూర్తి కావస్తున్నా వర్షాలు పడలేదు. దీంతో అయా గ్రామాల్లో వేసిన మొక్కజొన్న, మిరప, పత్తి, సోయాబీన్ ఇతర పంటలు వాడుముఖం పడుతున్నాయి. దీంతో మండల పరిధిలోని జి.వీరాపురం గ్రామంలోని కదిరి మరియమ్మ బుధవారం గ్రామస్థులకు అంబలి దానం చేశారు. సుమారుగా వారం రోజుల నుంచి తన సొంత ఖర్చులతో అంబలి దానం చేస్తుంది. చిన్నా, పెద్దలకు అంబలిని పోస్తు వర్షం పడాలని కోరుకుంటుంది.

# తీవ్రగాయాలైనా వైద్యం చేయకుండా జిల్లా సర్వజన ఆసుపత్రి నుంచి రాత్రే డాక్టర్లు గెంటి వేశారు.





**రెడ్యం పిర్యాదుతో, సూపర్నెండెంట్ జోక్యంతో రోగులను తిరిగి చేర్చుకున్నారు.**

**వైద్యం చేయకుండా డిశ్చార్జ్ చేసిన డాక్టర్ల పై కఠిన చర్యలు తీసుకుంటామని రెడ్యం కు హామీ.**

**ఆటో బోల్తా తో తీవ్రగాయాలై వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న వారందరినీ పరామర్శించిన రెడ్యం.**

**ప్రమాదంలో మరణించి మార్చురీలో ఉన్న శ్రీమతి కొండమ్మకు రెడ్యం సంతాపం.**

**కడప చిత్తూరు ఎక్స్‌ప్రెస్ ప్రతినిధి** ఖాజీపేట మండలం, తుడుమలదిన్నె మాదిగ వాడకు చెందిన మహిళ కూలీలు కూలీ పనికి వెళ్ళి తిరిగి వస్తుండగా కమలాపురం మండలం, పందిళ్ళపల్లి వద్ద మంగళవారం సాయంత్రం ఆటో బోల్తా పడి పలువురికి తీవ్ర గాయాలైనాయి.శ్రీమతి పెద్దబ్బిగాల్ల కొండక్కు మరణించారు. అందులో శ్రీమతి అపర్ణ, శ్రీమతి స్రవంతిలు తలకు, కంటివద్ద తీవ్రగాయాలై మంగళవారం సాయంత్రమే కడప నగరంలోని జిల్లా సర్వజన ఆసుపత్రిలో చేరారు.మాకు తీవ్ర గాయాలైనాయి,విపరీతంగా నొప్పులు వస్తున్నాయి, నీరసంతో నడవలేకున్నామని రోగులు వేడుకుంటున్నా... కనికరంలేని డాక్టర్లు వారిమాట వినకుండా రాత్రి 11 గంట ల ప్రాంతం లో డిశ్చార్జ్ చేశారు. మేము వెళ్ళము అని రోగులు ఆసుపత్రి ఆవరణ లోనే ఉన్నారు.

విషయం తెలిసిన వైయస్సార్ సిపీ రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకట సుబ్బారెడ్డి బుదవారం ఉదయం కడప నగరంలోని సర్వజన ఆసుపత్రి కి చేరుకున్నారు.తీవ్రగాయాలతో రోగులు అపర్ణ, స్రవంతి వారి బందువులు రెడ్యం వద్ద తమ భాదను వెళ్ళగక్కి,ఆవేదనను వ్యక్తపరిచారు. రెడ్యం వెంటనే అపర్ణ ,స్రవంతి లను పిలుచు కొని జిల్లా సర్వజన ఆసుపత్రి సూపరెండెంట్ డా॥పెంచలయ్య,ఆర్. ఎం.ఓ డా॥ శ్రీనివాసలు వద్దకు తీసికెళ్ళి రోగుల భాదలను...డాకర్ల నిర్లక్ష్యాన్ని స్వయంగా వివరించారు. బాదితులతో డాక్టర్లపై వ్రాత మూలకంగా పిర్యాదు చేయించారు. బాద్యులైన డాక్టర్ల పై కఠిన చర్యలు తీసుకుంటామని వారు రెడ్యం కు స్పష్టమైన హామీ ఇచ్చారు. వెంటనే రోగులు అపర్ణ, స్రవంతి లను తిరిగి ఆసుపత్రిలో చేర్చుకున్నారు. వారికి అన్నిరకాల పరీక్షలు చేయించి, సరైన వైద్యసేవలు అందిస్తామని రెడ్యం కు తెలిపారు.అనంతరం...అదే ఆటో బోల్తా లో తీవ్రగాయాలై కడప నగరం హిమాలయ ఆసుపత్రి లో చికిత్సపొందుతున్న శ్రీమతి స్వర్ణ లత,శ్రీమతి ఓబులమ్మ లను, కడప నగరం శ్రీ శ్రీనివాస ఆసుపత్రి చికిత్స పొందుత్ను శ్రీమతి పెంచలమ్మలను రెడ్యం పరామర్శించారు.సరైన వైద్యసేవలు అందించాలని సంబందిత వైద్యులను రెడ్యంకోరారు.వారి కుటుంబ సభ్యులకు దైర్యం చెప్పి,బరోసా కల్పించారు. అలాగే... ఆటోబోల్తా ప్రమాదంలో మృతి చెందిన శ్రీమతి పెద్దబ్బి గార్ల కొండమ్మ (47) మృతదేహాన్ని జిల్లా సర్వజన ఆసుపత్రి మార్చురీలో రెడ్యం పరిశీలించి,ప్రగాడ సానుభూతిని,సంతాపాన్ని వ్యక్త పరిచారు.ఆమె కుమారులు నాగరాజు,శివశంకర్, రాముడు లను పరామర్శించి, ఓదార్చి, దైర్యం చెప్పారు. రెడ్యం వెంట వైఎస్ఆర్సిపి నేతలు వర్దిరెడ్డి వేమా రెడ్డి, సానేపల్లె. సుబ్బారెడ్డి, మునెల్లి వెంకట సుబ్బయ్య (చిన్న) లతో పాటు వారి బందువులు, గ్రామస్తులు ఉన్నారు.

# ఏఎస్పీని కలసిన రేంజి ఆఫీసర్ నాసిర్ ఝా



**బండి ఆత్మకూరు నంది పత్రిక జూలై 22:** నంద్యాల ఏఎస్పీగా ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టిన ఖాదర్ భాషను బండి ఆత్మకూరు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నాసిర్ ఝా కలిశారు. బుధవారం నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏ ఎస్ పి ని,నాసిర్ ఝా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అటవీ ప్రాంతంలో నెలకొన్న సమస్యలపై వారిరువురూ చర్చించారు. అటవీ సంపద పరిరక్షణ విషయంలో పోలీస్ శాఖ పరంగా తన వంతు సహకారం ఉంటుందని ఏ ఎస్ పి ఖాదర్ బాషా రేంజి ఆఫీసర్ నాసిర్ ఝా తో పేర్కొన్నారు.

# తల్లికి వందనం పథకంతో ప్రతి తల్లి ముఖంలో ఆనందం వెల్లివిరుస్తోంది కర్నూలు జిల్లా

## తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ

**కర్నూల్ సిటీ నంది పత్రిక** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా అమలు చేస్తున్న "తల్లికి వందనం" పథకం రాష్ట్రంలోని లక్షలాది కుటుంబాలకు ఎంతో మేలు చేస్తోందని కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం విద్యకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ, ప్రతి విద్యార్థి చదువుకు అండగా నిలవాలనే సంకల్పంతో "తల్లికి వందనం" పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ఈ పథకం ద్వారా అర్హులైన విద్యార్థుల తల్లుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా ఆర్థిక సహాయం జమ చేయడం వల్ల పిల్లల చదువుకు అవసరమైన ఖర్చులను సులభంగా భరించే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు.విద్యార్థులు చదువును మధ్యలో మానేయకుండా ప్రోత్సహించడం, తల్లిని కుటుంబ నిర్ణయాల్లో మరింత భాగస్వామిని చేయడం, ప్రతి ఇంటిలో విద్యకు ప్రాధాన్యత పెంచడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యమని ఆమె వివరించారు.అర్హులైన ప్రతి కుటుంబం ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం నమోదు, ధ్రువీకరణ ప్రక్రియలను పూర్తి చేసుకుని ఈ పథకం ప్రయోజనాలను పొందాలని ఆమె కోరారు. సందేహాలు ఉన్న వారు సంబంధిత సచివాలయాలు లేదా అధికారులను సంప్రదించాలని సూచించారు.ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేస్తున్న ప్రభుత్వం పట్ల ప్రజలు విశ్వాసం ఉంచుతున్నారని, రాష్ట్ర ప్రగతికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని గుడిసె ఆది కృష్ణమ్మ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప , కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోలినేని సూర్య నారాయణ, ఉమ్మిసలీం, శ్రీకాంతరెడ్డి, మురళి, బెస్తఓంకార్, బజారప్ప, సాదిక్ వలి, బాబురావు, మల్లికార్జున, రాఘవరెడ్డి, కుప్పగళ్ హనుమంతు, రాజశేఖర్, మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు




# సి ఎఫ్ ఐ ఆస్తులను పరిరక్షిస్తాం

నగరంలోని సి ఎస్ ఐ హైస్కూల్ నందు అన్యక్రాంతమవుతున్న ఆస్తులను పరిరక్షిస్తామని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు వెంకటసుబ్బారెడ్డి బుధవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని రోజుల నుంచి సి ఎస్ హై స్కూల్ నందు చేపడుతున్న అక్రమ కట్టడాలను పరిశీలించారు. అక్కడ ఉన్న లోటుపాట్లను అధికారులను అడిగి తెలుసుకున్నారు. తర్వాత మీడియాతో మాట్లాడుతూ బ్రిటిష్ కాలంలో మద్రాస్ డయాసిస్ వారికి ప్రభుత్వం స్కూల్స్ ను, హాస్పిటల్స్ ను ,వృద్ధాశ్రమం కొరకు, అనాధ పిల్లల కొరకు, సమాజంలో వెనుకబడిన వారి సంక్షేమం కొరకు కొంత భూమి ప్రభుత్వం ఇచ్చిందని ఆయన తెలిపారు. బైలా లో కూడా ఇవే అంశాలు ఉన్నాయని ,వీటికి తప్ప వేరే వాటికి ఉపయోగిస్తే ప్రభుత్వం భూములు వెనక్కి తీసుకొనే అధికారం ఉందని ఆయన తెలిపారు. సి ఎస్ ఐ ఆస్తులు ఎక్కడెక్కడ ఉన్నాయో వాటిని ఎంక్వయిరీ చేసి, అన్నీ స్థలాలను ప్రభుత్వం గుర్తించి తగు న్యాయం చేస్తుందని ఆయన తెలిపారు. ఇక్కడ జరుగుతున్న అక్రమ కట్టడాలు నిలిపి పోతే ఉధృతంగా ఉద్యమం చేపడతామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బాలకృష్ణ యాదవ్ మల్లికార్జున వెంకటరమణ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# కోమన్నూతల అరటికి ప్రపంచ మార్కెట్లో మరింత గుర్తింపు తీసుకురావాలి..!





## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆధునిక సాగు, శాస్త్రీయ యాజమాన్యం, ఎఫ్‌పీఓల బలోపేతంతో రైతులు ముందుకు సాగాలి

**కడప, బ్యూరో చీఫ్ జూలై 22 నంది పత్రిక** కోమన్నూతల అరటి సాగు నాణ్యత, ఉత్పత్తి, మార్కెటింగ్ పరంగా దేశానికే కాకుండా ప్రపంచ స్థాయిలో ఆదర్శంగా నిలిచేలా రైతులు, అధికారులు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. పులివెందుల నియోజకవర్గ పర్యటనలో భాగంగా బుధవారం జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి లింగాల మండలం కోమన్నూతల గ్రామాన్ని సందర్శించి, అక్కడ విస్తారంగా సాగవుతున్న అరటి తోటలను పరిశీలించారు. రైతులతో నేరుగా మాట్లాడి పంట సాగు, దిగుబడులు, మార్కెటింగ్, ఎగుమతి అవకాశాలు, ఎదురవుతున్న సవాళ్లపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. దేశంలోనే విశిష్ట గుర్తింపు పొందిన కోమన్నూతల అరటి పంట జిల్లాకు గర్వకారణమని అన్నారు. ఉద్యాన పంటల అభివృద్ధిలో ఈ గ్రామం ప్రత్యేక స్థానాన్ని సంపాదించిందని, జిల్లాతో పాటు రాష్ట్ర స్థూల విలువ ఆధారిత ఉత్పత్తి (జీవీఏ)లో అరటి సాగు కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. లింగాల మండలంలోని కోమన్నూతల గ్రామంలో సుమారు 1,800 మంది రైతులు 3,600 ఎకరాల్లో అరటి సాగు చేస్తున్నారని తెలిపారు. ఇక్కడ పండే అరటికి దేశీయ మార్కెట్‌తో పాటు విదేశీ మార్కెట్లలో కూడా మంచి ఆదరణ ఉందని, ఆ అవకాశాలను మరింత విస్తరించే దిశగా అధికారులు కార్యాచరణ రూపొందించాలని సూచించారు.

అరటి పంటకు విలువ ఆధారిత ఉత్పత్తులు, శీతల గిడ్డంగులు, నాణ్యమైన ప్యాకేజింగ్, రవాణా, మార్కెటింగ్ సదుపాయాలు మరింత మెరుగుపడితే రైతులకు అధిక ఆదాయం లభిస్తుందని చెప్పారు. రైతులకు మార్కెట్ ధోరణులు, నాణ్యత ప్రమాణాలు, ఎగుమతి విధానాలపై నిరంతరం అవగాహన కల్పించాలని ఉద్యానశాఖ అధికారులను ఆదేశించారు. పంట సాగులో శాస్త్రీయ యాజమాన్యాన్ని పాటించడం అత్యంత అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. నేల పరీక్షల ఆధారంగా ఎరువుల వినియోగం, సమతుల్య పోషక నిర్వహణ, అవసరానికి అనుగుణంగా పురుగుమందుల వినియోగం, పంట సంరక్షణ చర్యలు చేపట్టాలని రైతులకు సూచించారు. సూక్ష్మ నీటి పారుదల పద్ధతులను విస్తృతంగా అమలు చేయడం ద్వారా నీటి వినియోగం తగ్గి దిగుబడులు పెరుగుతాయని వివరించారు. వ్యవసాయ యాంత్రీకరణ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నూతన సాగు విధానాలను రైతులు అలవర్చుకోవాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం ద్వారా ఉత్పత్తి వ్యయం తగ్గి, నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. రైతులు వ్యక్తిగతంగా పంటను విక్రయించే విధానానికి బదులుగా సంఘటితంగా పనిచేస్తే మార్కెట్లో మరింత బలమైన స్థానం సాధించగలరని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. రైతులందరూ తప్పనిసరిగా "రైతు ఉత్పత్తిదారుల సంస్థలు" (ఎఫ్‌పీఓలు)లో సభ్యులుగా చేరి సమిష్టిగా వ్యవహరించాలని సూచించారు. ఎఫ్‌పీఓల ద్వారా రైతులు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు తక్కువ ధరలకు సమకూర్చుకోవడంతో పాటు, పంటను ఒకే వేదికపై పెద్ద మొత్తంలో విక్రయించే అవకాశం లభిస్తుందని తెలిపారు. దీంతో మధ్యవర్తులపై ఆధారపడాల్సిన అవసరం తగ్గి, రైతులకు గిట్టుబాటు ధరలు లభించే అవకాశాలు మెరుగుపడతాయని చెప్పారు. ప్రస్తుతం దేశంలోనే అత్యంత విజయవంతంగా కొనసాగుతున్న మహారాష్ట్ర రాష్ట్రంలోని నాసిక్‌కు చెందిన "సహ్యాద్రి ఫార్మ్స్ ఎఫ్‌పీఓ" రైతుల సంఘటిత శక్తికి గొప్ప నిదర్శనమని కలెక్టర్ పేర్కొన్నారు. వేలాది మంది రైతులను ఒకే వేదికపైకి తీసుకువచ్చిన సహ్యాద్రి ఎఫ్‌పీఓ, నాణ్యమైన ఉత్పత్తులను దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లకు ఎగుమతి చేస్తూ రైతుల ఆదాయాన్ని గణనీయంగా పెంచిందని తెలిపారు. కోమన్నూతల అరటి రైతులు కూడా అదే తరహాలో సంఘటితంగా ముందుకు వచ్చి బలమైన ఎఫ్‌పీఓలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎఫ్‌పీఓల ద్వారా పంట మార్కెటింగ్, శాస్త్రీయ గ్రేడింగ్, నాణ్యమైన ప్యాకేజింగ్, శీతల నిల్వ సదుపాయాల వినియోగం, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ, దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లతో ప్రత్యక్ష అనుసంధానం వంటి అంశాల్లో పురోగతి సాధించవచ్చని వివరించారు. ఈ విధంగా రైతులు ఉత్పత్తిదారులుగానే కాకుండా వ్యాపారవేత్తలుగా ఎదిగి, కోమన్నూతల అరటికి ప్రపంచ మార్కెట్లో మరింత ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానశాఖ అధికారి హరిప్రసాద్, ఉద్యానశాఖ సహాయ సంచాలకుడు రవిచంద్ర, ఎపిఎంఐపీ, సంబంధిత వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ అక్రమ అరెస్ట్ కు నిరసనగా ధర్నా చేసిన కాంగ్రెస్ నాయకులు



**కర్నూల్ సిటీ నంది పత్రిక** ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద విద్యార్థులపై పోలీసుల దమనకాండను ఖండిస్తూ ప్రధాని మోడీ ఇంటి ముందు ధర్నా చేసిన ఎల్ఓపి నేత రాహుల్ గాంధీ అరెస్టుకు నిరసనగా కర్నూల్లో హెడ్ పోస్ట్ ఆఫీస్ దగ్గర కాంగ్రెస్ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ద్వేషించి కాంగ్రెస్ పార్టీ కోడుమూరు అసెంబ్లీ సమన్వయకర్త అనంతరత్నం మాట్లాడుతూనిన్న 21.07.2026 నాడు ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై ఢిల్లీ పోలీసులు అమానుషంగా దాడి చేసి, దమనకాండకు పాల్పడటాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది విద్యార్థులపై జరిగిన ఈ దాడికి నిరసనగా, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని నినదిస్తూ నిన్నటి దినం లోక్ సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రియంకా గాంధీ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ నివాసం ముందు చేపట్టిన ధర్నాను అడ్డుకుని, అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విలువలకు తూట్లు బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రశ్నించే గొంతులను నొక్కేయడం, విద్యార్థుల, యువత, రైతుల ఉద్యమాలను ఉక్కుపాదంతో అణచివేయడం పరిపాటిగా మారింది. మోడీ ప్రభుత్వ నియంతృత్వధోరణికి ఇది నిదర్శనం జంతర్ మంతర్ వద్ద విద్యార్థులపైదాడిచేసిన పోలీసు అధికారులపై వెంటనేచర్యలు తీసుకోవాలి గాయపడిన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించి, ప్రభుత్వం బాధ్యత వహించాలి అక్రమంగా అరెస్టు లను తొలగించాలి విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి విద్యార్థులకు నిరుద్యోగులకు న్యాయం జరిగేంత వరకు పోరాటాలు చేస్తూనే ఉంటామని హెచ్చరించారు అని మాట్లాడారుఈ ధర్నా కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా ఓబీసీ చైర్మన్ వి సాంబశివుడు కర్నూల్ మండల అధ్యక్షురాలు బొగ్గుల హైమావతి మాజీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ నవీద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాలిక్ భాష నరేంద్ర సురేష్ మల్లికార్జున సలోమి ఇంకా యువత పాల్గొన్నారు.

# మాట తప్పడం మడిమ తిప్పడం గొడ్డలి పార్టీ నేత జగన్ బ్రాండ్.

## ఇచ్చిన మాటను అమలు చేయడం చంద్రబాబు బ్రాండ్, రాష్ట్ర స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కే పట్టాభి సీతారాం



**కర్నూలు సిటీ నందిపత్రిక** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈరోజు చరిత్రలో నిలిచిపోయే దినమని రాష్ట్ర స్వచ్ఛంద కార్పొరేషన్ చైర్మన్ ఏ పట్టాభి సీతారాం వెల్లడించారు బుధవారం వారు కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు పార్టీ పార్లమెంటు ప్రధాన కార్యదర్శి నాగరాజు యాదవ్ కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు తో కలిసి ఏర్పాటుచేసిన పత్రిక మీడియా ప్రతినిధుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చిన్న హామీలను తూచా తప్పకుండా అమలు చేసిందని ఇందులో భాగంగా బుధవారం రెండవ విడత తల్లికి వందనం నిధులను చదువుకునే ప్రతి విద్యార్థి తల్లుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు . రెండవ విడతగా 2026 27 సంవత్సరాల కాను మొత్తం 67, 4 7,190 మంది విద్యార్థుల కోసం 10.130.78 కోట్ల రూపాయలను 42, 70,802 మంది తల్లుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని వివరిస్తూ, గత 2025 26 సంవత్సరంలో తల్లికి వందనంకు దూరమైన వారిని ఈ పర్యాయము చేర్చడం జరిగిందని ముఖ్యంగా పారిశుద్ధ్య కార్మికులకు సంబంధించినటువంటి వారి పిల్లలకు ఈ పర్యాయము వర్తింప చేశారని ఈ కార్మికులకు సంబంధించి 16175 మంది విద్యార్థులకు తల్లికి వందనం ద్వారా లబ్ధి చేకూరుతుందని అలాగే గ్రామీణ ప్రాంతాలలో ఉన్నటువంటి అంగన్వాడీ వర్కర్స్ కు సంబంధించిన వారి పిల్లలకు కూడా ఈ పథకాన్ని వర్తింప చేయడంతో దాదాపుగా 1700 మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుతుందని వివరిస్తూ, గత వైసిపి ప్రభుత్వం కంటే ఎక్కువే ఎన్డీఏ ప్రభుత్వం తల్లికి వందనం వర్తింపజేసిందని వివరించారు. ఈ విద్యా సంవత్సరంలో ఎంతోమంది శానిటరీ వర్కర్స్ పిల్లలకు ఈ స్కీంను వర్తింప చేయడం పట్ల శానిటరీ కార్మికుల తరఫున ఆ సంస్థ చైర్మన్ గా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కి అలాగే రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదములు తెలియజేశారు. వైసీపీ ప్రభుత్వం హయాంలో 2019 20 అమ్మ వడికి గాను 63 49 కోట్లను తదుపరి సంవత్సరము ఎగురగొట్టి 2022 -23లో 5773 కోట్లకు తగ్గించింది తదుపరి 2023 24 తాను 5440 తగ్గించింది జగన్ మొత్తము వెయ్యి కోట్ల మేరకు తగ్గించడం జరిగిందని అయితే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వము రెండింతలు విద్యార్థులను పెంచడమే కాక వారికి దాదాపుగా 25 లక్షల మేరకు అదనంగా తల్లికి వందనాన్ని వర్తింప చేసిందని ఇది ఎన్డీఏ ప్రభుత్వం గొప్పతనం అని ఏ రాష్ట్రంలో కూడా ఏ ముఖ్యమంత్రి కూడా ఇంతటి సాహసోపేతమైన నిర్ణయం తీసుకోలేదు విద్యార్థులకు సహాయం అందించడం లేదని అది మన రాష్ట్రంలో విద్యార్థులు చేసుకున అదృష్టమని దీనికి కారకులైన నారా చంద్రబాబు నాయుడు కి నారా లోకేష్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. గత వైసిపి హయాంలో స్కూల్ పాఠశాలలను నాడు నేడు కింద సమూలంగా వైసీపీ నాయకులు దోచుకుంటే నేడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు మంచి భోజన సదుపాయాలను ఏర్పాటు చేయడమే విద్యలో వినూతనమైన మార్పులను తీసుకొని రావడము ఎక్కడా లేని విధంగా టీచర్స్ మరియు తల్లిదండ్రులతో సమావేశాలు ఏర్పాటు చేయడము ఒక పండగ వాతావరణం పాఠశాలలలో తీసుకొని రావడం జరిగిందని ఇది ఎన్డీఏ ప్రభుత్వం తీసుకున్న ప్రత్యేక తని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం హయాంలో పారిశుద్ధ్య కార్మికులు తమ పిల్లలకు అమ్మ ఒడి వర్తింప చేయవలసిందిగా జగన్మోహన్ రెడ్డి కి ఎన్నిసార్లు విన్నవించుకున్న వారు పట్టించుకున్న పాపాన పోలేదని అందువల్ల విసిగి వేసారి ఆశలు వదులుకున్నామని అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత తమ పిల్లలకు తల్లికి వందనం అందజేస్తున్నందుకు వారంతా ఎంతో ఆనందంతో ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలియజే స్తున్నారని వివరించారు. గొడ్డలి పార్టీ నేత జగన్ మోహన్ రెడ్డి ఇప్పటికైనా చంద్రబాబు నాయుడు ని లోకేష్ ని చూసి నేర్చుకోవాలని నోటికి ఏది వస్తే అది మాట్లాడటం పద్ధతి కాదని ఇతవు పలికారు వై సిపి ప్రభుత్వం హయాంలో లో విద్యార్థులకు అందించే చిక్కిలలో కూడా అవినీతికి పాల్పడిన ఘనత గొడ్డలి పార్టీ నేతలుదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సత్రం రామక్రిష్ణుడు, చంద్రకాంత్, భాస్కర్ రెడ్డి, బేతం క్రిష్ణుడు, షేక్షా మొదలగు వారు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

## రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పిలుపు



**నంద్యాల సిటీ బ్యూరో జులై 22 ( నంది పత్రిక )** నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నంద్యాల నియోజకవర్గస్థాయి క్లస్టర్, యూనిట్, బూత్ స్థాయి నాయకులు మరియు పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ పాల్గొన్నారు ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్ల స్వల్ప కాలంలోనే చారిత్రాత్మకమైన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసిందని తెలిపారు. ఈ అద్భుతమైన విజయాలను మరియు ప్రజా ప్రయోజనాలను ప్రతి ఒక్క కార్యకర్త బాధ్యతగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.


**కూటమి ప్రభుత్వం సాధించిన ప్రధాన సంక్షేమ విజయాలు:**

ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు వృద్ధులు, చేతివృత్తుల, దివ్యాంగులకు , బెడ్ రెస్ట్ వారికి నెలవారీ పింఛన్లను రూ.4,000, రూ.6,000, రూ.10,000 మరియు రూ.15,000 వరకు పెంచి లబ్ధిదారులకు కొండంత అండగా నిలిచిందన్నారు అన్నదాత సుఖీభవ ప్రతి రైతుకు ఏటా రూ.20,000 పెట్టుబడి సాయం అందిస్తూ వ్యవసాయ రంగాన్ని రైతును ఆదుకున్నామని తెలిపారు .తల్లికి వందనం ఇంట్లో ఉన్న ప్రతి విద్యార్థికి రూ.15,000 ఆర్థిక సాయం అందిస్తూ చదువులకు భరోసా కల్పించామన్నారు. అన్న క్యాంటీన్లు పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా 269 అన్న క్యాంటీన్ల ద్వారా కేవలం రూ.5 లకే నాణ్యమైన భోజనం అందిస్తున్నామన్నారు . దీపం-2 పథకం ప్రతి ఇల్లాలు ముఖంలో ఆనందం కోసం ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీని విజయవంతంగా చేపట్టామని తెలిపారు. పేదలకు గృహవసతి అర్హులైన పేద ప్రజల కోసం 5 లక్షల ఇళ్లు మంజూరు చేసి పంపిణీకి సిద్ధం చేశామని మరో 5 లక్షల ఇళ్ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు ఉచిత బస్సు ప్రయాణం రాష్ట్రంలోని మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించామన్నారు. ఉపాధి మరియు ఉద్యోగ విప్లవం మెగా డీఎస్సీ ద్వారా 16,000 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ, అలాగే 6,000 పోలీస్ ఉద్యోగాల భర్తీ ప్రక్రియను వేగవంతం చేశామన్నారు. వివిధ వర్గాల సంక్షేమం గీత కార్మికులకు మద్యం షాపుల కేటాయింపు, వడ్డెర్లకు మైనింగ్ లీజులు, మత్స్యకారులకు ఏటా రూ.20,000 సాయం, ఆటో డ్రైవర్లకు ఏటా రూ.15,000 మరియు చేనేత-పవర్ లూమ్స్ కు ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు

**రాయలసీమ ప్రగతి - మౌలిక వసతుల కల్పన:**

రాయలసీమను రత్నాలసీమగా మార్చేందుకు రూ.12,484 కోట్లతో శరవేగంగా సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం మరియు హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేస్తున్నామన్నారు. కర్నూలులో డ్రోన్ సిటీ, ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్, కడపలో రాయలసీమ స్టీల్ ప్లాంట్, అనంతపురంలో భారీ ఎనర్జీ ప్రాజెక్టులు, నంద్యాల జిల్లాలో సోలార్ మరియు విండ్ పరిశ్రమల ఏర్పాటు ద్వారా యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. ఆంధ్రుల కలల రాజధాని అమరావతిని శాశ్వత రాజధానిగా నిర్మిస్తూ, 2027 నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసే దిశగా అడుగులు వేస్తున్నాం అన్నారు ఈ కార్యక్రమంలో నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, దూదేకుల ఫెడరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ బాబాన్, నంద్యాల టిడిపి పట్టణ అధ్యక్షులు మునియార్ ఖలీల్, నీటి సంఘాల చైర్మన్ చాబోలు ఇలియాజ్, గోస్పాడు మండల కన్వీనర్ తులసీశ్వర్ రెడ్డి , నంద్యాల మండల టిడిపి కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి, కార్పొరేషన్ డైరెక్టర్లు, మాజీ కౌన్సిలర్లు, నంద్యాల నియోజకవర్గ ముఖ్య నేతలు, వివిధ విభాగాల అధ్యక్షులు, క్లస్టర్ మరియు బూత్ ఇన్-ఛార్జ్ లు, మరియు భారీ సంఖ్యలో తెలుగుదేశం పార్టీనాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.


# ఖాజా పీర్.. నీ స్థాయి చూసుకుని మాట్లాడు: వైసిపి నాయకుల తీవ్ర ఆగ్రహం



**నందిపత్రిక - ప్యాపిలి** మాజీ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఆర్థిక శాఖ మాత్యులు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిపై విమర్శలు చేసే స్థాయి టీడీపీ నాయకుడు ఖాజా పీర్‌కు లేదని వైసిపి నాయకులు మస్తాన్ ఖాన్, కొండయ్య, బషీర్, బంగినాగరాజు, వెంకటేష్, రంగనాయకులు, ఎస్. నాగరాజు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శవ రాజకీయాలు చేయడం వైసిపి నైజం కాదని, అది పసుపు పార్టీ మార్క్ రాజకీయాలకే చెల్లుతుందని వారు మండిపడ్డారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు మాట్లాడుతూ... నల్ల మేకల పల్లె గ్రామంలో ఇటీవల మరణించిన నాగన్న కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సహాయం అందించి ఆ కుటుంబానికి భరోసా ఇవ్వడానికి వెళ్తే.. దానిపై కూడా చౌకబారు విమర్శలు చేయడం తీవ్ర సిగ్గుచేటని దుయ్యబట్టారు. స్వచ్ఛందంగా బాధిత కుటుంబానికి అండగా నిలవడాన్ని రాజకీయం చేయడం వారి దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. "రాష్ట్రానికి ఆర్థిక, పాలనాపరమైన దిశానిర్దేశం చేసిన బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిని విమర్శించే అర్హత గానీ, స్థాయి గానీ ఖాజా పీర్‌కు ఎంతమాత్రం లేదు. కేవలం పేపర్లలో, మీడియాలో పబ్లిసిటీ పొందేందుకే ఇలాంటి నిరాధార వ్యాఖ్యలు చేస్తున్నారు. పదవుల కోసం, ఉనికి కాపాడుకోవడం కోసం ప్రతి చిన్న విషయాన్ని రాజకీయం చేస్తూ శవ రాజకీయాలకు పాల్పడుతోంది టీడీపీ నాయకులేనని వారు ఆరోపించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులపై, ప్రజాదరణ కలిగిన బుగ్గనపై తప్పుడు ప్రచారాలు చేస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడకపోతే రాబోయే రోజుల్లో ప్రజలే తగిన రీతిలో బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఇకనైనా తప్పుడు కూతలు కూయడం మానుకోవాలని వారు హితవు పలికారు.

# ప్రతి గ్రామంలో పనులు కల్పించాలి

## - ఎంపిడిఓ మేరీ



**కొత్తపల్లి - నంది పత్రిక ;** మండలంలోని అన్ని గ్రామాలలో శ్రామికులకు పనులు కల్పించాలని ఎంపీడీఓ మేరి సూచించారు. బుధవారం స్థానిక వీబీజీ రాంజీ కార్యాలయంలో సిబ్బందితో సమావేశం నిర్వహించారు. 'ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ఏడాది ఎల్నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా ఉన్నందున గ్రామాలలో ఫీల్డ్ అసిస్టెంట్లు పనులను గుర్తించాలన్నారు. జాబుకార్డు కలిగిన ప్రతి శ్రామికుడికి పని కల్పించాలని సూచించారు. జాబుకార్డు కలిగిన ప్రతి ఒక్కరు వారి ఆధార్ కార్డుతో బ్యాంకు నందు ఎన్ పిసీఐ లింక్ చేయించుకోవాలన్నారు. అదేవిధంగా ప్రతి రైతు హార్టీకల్చర్ వైపు మొగ్గుచూపేలా చర్యలు తీసుకోవాలన్నారు. మండలంలో అధికారుల 100 ఎకరాల్లో మొక్కల పెంపకానికి టార్గెట్ ఇచ్చారని ఇప్పటివరకు 89 ఎకరాలు గుర్తించి ఎస్టీమేషన్ వేయించామని ఎవరైనా రైతులు ఉంటే ముందుకు రావాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఓ విమలమ్మ, టెన్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# విద్యార్థికి సన్మానం

**కొత్తపల్లి - నంది పత్రిక. :** మండలంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి టి. భవ్యశ్రీ పదవతరగతి 2026 పబ్లిక్ పరీక్షలలో 549 మార్కులు సాధించి పాఠశాల స్థాయి ద్వితీయ స్థానంతోపాటు జిల్లాస్థాయిలో 'మండలంలో ఓసీ కేటగిరి లో షైనింగ్ స్టార్ విజేతగా ప్రతిభ అవార్డును నంద్యాల జిల్లా మంత్రి ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ, పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి, జిల్లా విద్యాధికారి జనార్దన్ రెడ్డిల సమక్షమున ప్రతిభ అవార్డును అందుకున్నాడు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణ, ఉపాధ్యాయ బృందం భవ్యశ్రీని ఘనంగా సన్మానించారు. ఇతర విద్యార్తులు కూడా భవ్యశ్రీని ఆదర్శంగా తీసుకొని పదవ తరగతిలో మంచి ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకటశివుడు, రషీద్, అరుణ, రవిబాబు, రామసుబ్బయ్య. ఆంజనేయులు, అజయ్కుమార్, రామచంద్ర రాజు, పుల్లయ్య, లక్ష్మీకాంతరెడ్డి, నరేంద్ర, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు..



# జివో 396 కూటమి ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలి:సిపిఎం




**నంది పత్రిక ఆత్మకూరు..** ఆత్మకూరు :రాష్ట్రంలో పి3 పేరుతో ప్రైవేట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల ఏర్పాటుపై ముఖ్యమంత్రి వివరణ సంతృప్తికరంగా లేదు. ప్రయివేటు ప్రతిపాదనను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని, అందుకోసం విడుదల చేసిన 396 జీవోను రద్దు చేయాలని సిపిఎం పార్టీ పట్టణ కమిటీ కార్యదర్శి ఏ. రణధీర్,పట్టణ నాయకులు డి. రామ్ నాయక్, ఏ. సురేంద్ర, జి. నాగేశ్వరావు, ఎన్. వీరన్న లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయి. అందుకు అవకాశం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకొని, ప్రభుత్వం ఆధ్వర్యంలోనే రిజిస్ట్రేషన్ ఆఫీసులు కొనసాగించడానికి బదులు ఇంట్లో ఎలుకలున్నాయని ఇంటినే తగలబెట్టే వైఖరి సరైంది కాదు. రిజిస్ట్రార్ ఆఫీసుల్ని ఆధునీకరించడం కూడా అవసరమే. కానీ ఆ పేరుతో ప్రయివేటుకిస్తే అవినీతి, అక్రమాలు మరింతగా పెరుగుతాయని అనుభవం తెలియజేస్తున్నది. ఆధార్, పాస్‌పోర్టు సేవలతో రిజిస్ట్రేషన్లను పోల్చడం సరికాదు. ఆధార్ ఒక గుర్తింపు పత్రం, అలాగే పాస్‌పోర్టు విదేశీ ప్రయాణానికి అనుమతి పత్రం అని విదేశాంగ శాఖ ఇటీవల పేర్కొంది. కానీ రిజిస్ట్రేషన్ కోట్ల రూపాయల స్థిరాస్తికి సంబంధించినది. అలాగే ఇతర సేవలు కూడా కీలకమైనవే. పాస్‌పోర్టు గడువు పదేళ్ళు కాగా, ఆధార్ కూడా ఆయా సందర్భాల్లో మార్చవలసి ఉంటుంది. కానీ రిజిస్ట్రేషన్ పత్రాలు ఆ చంద్రతారార్కం ఉంటాయి. కాబట్టి వాటిని సరిపోల్చడం తగదు.

రాష్ట్రంలో భూ వివాదాలు పెద్ద సంఖ్యలో ఉండడమే కాక కొత్త రూపాల్లో ముందుకొస్తున్నాయి. 22 ఏ- అంటే చుక్కల భూముల పేరుతో అనేక చిక్కులు, అదేవిధంగా గతంలో డి పట్టా భూములను ఫ్రీ హోల్డ్ చేయడం, అడ్డగోలు మ్యుటేషన్లు వంటి సమస్యలు కోకొల్లలుగా ఉన్నాయి. సోమవారం నాటి దినపత్రికల్లోనే శ్రీకాకుళం, నంద్యాల జిల్లాలలో రెవెన్యూ, సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో జరిగిన అక్రమాల మూలంగా కోట్ల రూపాయల విలువచేసే భూములు కబ్జాకు గురైనాయనే వార్తలు ప్రచురితమయ్యాయి. ప్రయివేటుకిస్తే ఇలాంటి ఘటనలు ఇంకా పెరుగుతాయి. ప్రైవేటు అంటేనే లాభాపేక్ష. అలాగే అదుపు ఆజ్ఞలకు లోబడి నిబద్ధతగా వ్యవహరిస్తారన్న నమ్మకం లేని పరిస్థితి. భూములు అందునా పట్టణ భూముల విలువలు విపరీతంగా పెరిగిన పరిస్థితుల్లో కీలకమైన రిజిస్ట్రేషన్ విధానాన్ని ప్రైవేటు వారి చేతిలో పెట్టడం దారుణం. ఏ ప్రయోజనాలను ఆశించి ప్రైవేటీకరణ చేస్తున్నామని జీవో 396లో పేర్కొన్నారో ఆ పనులన్నీ ఇప్పుడు ఆధునిక సర్వర్ల వినియోగంతో అమలు జరుగుతున్నాయి. అయినా ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టడానికి ప్రైవేటుతో సేవల వేగం పెరుగుతుందని చెప్పడం మోసపూరితం. అదే విధంగా పెద్ద సంఖ్యలో ఉన్న డాక్యుమెంట్ రైటర్లు కూడా ఉపాధి కోల్పోతారు. రాష్ట్ర ప్రభుత్వం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల ప్రైవేటు ప్రతిపాదనను వెంటనే ఉపసంహరించుకోవాలి అని సిపిఎం పార్టీ గా వారు డిమాండ్ చేశారు.

## రాహుల్ గాంధీ గారిని అరెస్ట్ చేయడం అసమర్థ పాలనకు నిదర్శనం

### ఇది ముమ్మాటికీ ప్రజాస్వామ్యం పై జరిగిన దాడి

### మోడీ కి భయమేస్తే పోలీసులను పంపిస్తాడు

### రాహుల్ గాంధీ నాయకత్వంలో మరో స్వాతంత్ర్య ఉద్యమం

### డీసీసీ అధ్యక్షులు న్యాయవాది క్రాంతి నాయుడు బోయ




**కర్నూల్ సిటీ నందిపత్రిక** రాహుల్ గాంధీ ని అరెస్టు చేయడం కేంద్ర ప్రభుత్వ అసమర్థ పాలనకు నిదర్శనమని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు న్యాయవాది క్రాంతి నాయుడు బోయ ఖండించాడు. బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి విడుదల చేసిన ఒక పత్రిక ప్రకటనలో క్రాంతి నాయుడు మాట్లాడుతూ నిన్న ఢిల్లీలో నీట్ ప్రశ్నపత్రాల లీకేజీ, విద్యార్థి ఆత్మహత్య, ఆత్మహత్య చేసుకున్న విద్యార్థికి ఎక్స్‌గ్రేషియో ప్రకటించాలని, కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని, ఢిల్లీలో జరుగుతున్న హింసాత్మక ఘటనలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్లతో పార్లమెంటులో చర్చ జరపాలని నిరసన వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అగ్రనేత మరియు లోక్ సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ ని ఢిల్లీ పోలీసులు అరెస్టు చేయడాన్ని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు న్యాయవాది క్రాంతి నాయుడు బోయ తీవ్రంగా ఖండిచారు. ఇది ముమ్మాటికి ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి అని మోడీ కి భయమేస్తే పోలీసులను పంపిస్తాడని రాహుల్ గాంధీ నాయకత్వంలో మరో స్వాతంత్ర్య ఉద్యమం జరుగుతుందని క్రాంతి నాయుడు అభిప్రాయపడ్డారు.

## దస్తావేజు లేఖరుల పోరాటానికి కాటసాని మద్దతు.. జీవో 396 రద్దు చేయాలని డిమాండ్



**కర్నూల్ సిటీ నంది పత్రిక** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో, రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం.396ను వెంటనే రద్దు చేయాలని కోరుతూ కర్నూలు జిల్లా దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం చేపట్టిన 3వ రోజు రిలేదీక్ష కు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి మద్దతు పలికారు. ఇది కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేద దస్తావేజు లేఖరుల పొట్టకొట్టే కుట్ర. వేలాది కుటుంబాలను రోడ్డున పడేసే ఈ జీవోను వెంటనే రద్దు చేయాలి" అని కాటసాని రామభూపాల్ రెడ్డి అన్నారు. రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. రిజిస్ట్రేషన్ శాఖ పరిధిలోని సేవలతో పాటు, కక్షిదారుల స్వంత వ్యవహారమైన దస్తావేజుల తయారీ బాధ్యతను కూడా రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలకు అప్పగించే విధంగా ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 396 దస్తావేజు లేఖరుల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆయన పేర్కొన్నారు. దశాబ్దాలుగా ప్రజలకు సేవలందిస్తున్న దస్తావేజు లేఖరుల హక్కులను కాలరాసే నిర్ణయాలను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని, జీవో 396ను తక్షణమే రద్దు చేసి వారి ఉపాధిని కాపాడాలని కాటసాని రామభూపాల్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే దస్తావేజు లేఖరుల న్యాయమైన డిమాండ్ల సాధనకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల వైఎస్ఆర్సిపి నాయకులు, మాజీ కార్పొరేటర్లు,కర్నూలు జిల్లా దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు ఎస్. ఎ రెహమాన్, ప్రెసిడెంట్ చింతమాను మొహమ్మద్ రఫీ, వైస్ ప్రెసిడెంట్ రామకృష్ణ, సెక్రటరీ చందు, నాగశేషు, హనుమంతరావు ఖుద్దుస్ ,హుస్సేన్, పంచలింగాల భాష,అన్వార్,సునీల్ కుమార్ అంకనేయులు గౌడ్, రామచంద్రారెడ్డి, ఇంద్ర సేనా రెడ్డి,ఆరిఫ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రికల్ బస్సులకు ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్ లను నియమించాలి



**ఆళ్లగడ్డ ప్రతినిధి జూలై 22, నంది పత్రిక** ఆళ్లగడ్డకు శాంక్షన్ అయిన ఎలక్ట్రికల్ బస్సులను ప్రైవేట్ సంస్థకు మెయింటేనేన్స్ యిస్తున్నారని, ఆ ఎలక్ట్రికల్ బస్సులకు ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్ లను ప్రభుత్వం తరుపున తీసుకోవాలని అసెంబ్లీలో ప్రస్తావించాలని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ కు ఆళ్లగడ్డ ఆర్టీసీ యూనియన్ సభ్యులు బుధవారం వినతిపత్రం సమర్పించారు.

## మద్యానికి బానిసై వ్యక్తి అనుమానాస్పద మృతి.



**వెలుగోడు (నంది పత్రిక):** మద్యానికి బానిసైన ఓ వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన వెలుగోడు మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ఎస్ ఐ బి.సురేష్ తెలిపిన వివరాల ప్రకారం...బండి ఆత్మకూర్ మండలం నారాయణపురం గ్రామానికి చెందిన గొడుగు నాగరాజు అనే వ్యక్తి మద్యానికి బానిసై, రోజూ తాగి ఎక్కడ పడితే అక్కడ పడిపోయేవాడు. ఈ నెల 19వ తేదీన తన సొంత ఊరైన ఆత్మకూర్ వెళ్లి పని ముగించుకుని, ఈ నెల 21న రాత్రి నారాయణపురంలోని తన ఇంటికి వెళ్తున్నానని చెప్పి బయలుదేరాడు.అయితే, రాత్రికి అతడు ఇంటికి చేరుకోలేదు. బుధవారం ఉదయం వెలుగోడు బస్టాండుకు సమీపంలోని లక్కీ వైన్స్ షాప్ అరుగుపై నాగరాజు చనిపోయి పడి ఉండటాన్ని స్థానికులు గమనించారు. దీనిపై మృతుని భార్య గొడుగు నాగమ్మ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన భర్త అధికంగా మద్యం తాగడం వల్లగానీ, లేదా అనారోగ్య కారణాల వల్లగానీ, మరిరేదైనా కారణంతోగానీ చనిపోయి ఉండవచ్చని ఫిర్యాదులో పేర్కొన్నారు. భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ ఐ సురేష్ వెల్లడించారు.

## విద్యార్థి భవిష్యత్తుకు ఆర్థిక భరోసా.... తల్లికి వందనం పథకం

### -డీసీఎంస్ చైర్మన్ మరియు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై నాగేశ్వరరావు యాదవ్



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు లోని డీసీఎంస్ కార్యాలయం లో రెండో ఏడాది కూడా తల్లికి వందనం పథకం అమలు చేసిన సందర్భంగా విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు బొందెల కార్పొరేషన్ చైర్మన్ విక్రమ్ సింగ్, క్రిష్ణజిరావు, మాజీ కార్పొరేటర్ శ్రీనివాసులు మొదలగు నాయకులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వై. నాగేశ్వరరావు యాదవ్ మాట్లాడుతూ:- ఇచ్చిన హామీని కొనసాగిస్తూ రెండో ఏడాది కూడా తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎంతమంది చదువుకునే పిల్లలు ఉంటే ఒక్కొక్కరికి 15000/- రూపాయలు చెప్పున 67,47,190 మంది విద్యార్థులకు 10.120 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం టీడీపీ ప్రభుత్వం. తల్లి ఖాతాలో డబ్బులు జమ కాని వారు ప్రభుత్వం మీకు అవకాశాన్ని కల్పించింది. స్థానిక సచివాలయంలో మీ సమస్యను తెలియజేస్తే వారు విచారించి మీకు మరల డబ్బులు పడేటట్లు చేస్తారని. కావున అర్హులైన ప్రతి ఒక్కరికి రావాల్సిన తల్లికి వందనం పథకం నిధులు మీకు ఖచ్చితంగా వస్తాయని ఈ సందర్భంగా తెలియజేస్తూ,ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా చేసుకొని రాష్ట్రాన్ని రాష్ట్ర ప్రజలను అభివృద్ధి చేయడమే తెలుగుదేశం పార్టీ ధ్యేయం. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, విద్యా శాఖ మంత్రి లోకేష్ బాబు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఓటమికి భయపడొద్దు.. ధైర్యంగా ఆడండి:

జింబాబ్వేతో మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు ముందు భారత కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ యువ ఆటగాళ్లకు కీలక సందేశం ఇచ్చాడు. ఓటమికి భయపడకుండా నిర్భయంగా ఆడితేనే అత్యుత్తమ ప్రదర్శన చేయగలరని సూచించాడు. ఇంగ్లండ్ పర్యటనలో జట్టు ఆశించిన ఫలితాలు సాధించలేకపోయినా, ఆ సిరీస్ నుంచి ఎన్నో పాఠాలు నేర్చుకున్నామని అయ్యర్ తెలిపాడు. జట్టుగా మరింత మెరుగుపడాలంటే పరిస్థితులకు వేగంగా అలవాటు పడడం, మైదానంలో అవగాహనతో ఆడటం, సమష్టి ప్రదర్శన కీలకమని పేర్కొన్నాడు.

## రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

### రాయితీ వేరుశనగ విత్తనాల పంపిణీ చేపట్టిన బీజేపీ నాయకులు

### జలదుర్గం గ్రామంలో విత్తన బస్తాల అందజేత



**నందిపత్రిక -ప్యాపిలి** రైతుల సంక్షేమం వారి అభివృద్ధియే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కె.సి. మద్దిలేటి, మండల అధ్యక్షులు కె.బి. దామోదర్ నాయుడు తెలిపారు. మంగళవారం రోజున జలదుర్గం గ్రామంలో ప్రభుత్వం రాయితీపై అందించిన వేరుశనగ విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రైతులకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. ఇందులో భాగంగా ఒక్కో రైతుకు మూడు వేరుశనగ విత్తన పాకెట్లను ప్రభుత్వం రాయితీపై అందజేస్తోందని పేర్కొన్నారు. ఒక్కో విత్తన పాకెట్ ధరను రూ. 1,840 గా నిర్ణయించినట్లు తెలిపారు. రైతులు ఈ రాయితీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సకాలంలో విత్తుకోవాలని సూచించారు. ఈ విత్తనాల పంపిణీ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు కె.బి. దామోదర్ నాయుడుతో పాటు విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ అనూష, స్థానిక నాయకులు, పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

## పిల్లలను చదివించే ప్రతి తల్లికి "తల్లికి వందనం డబ్బులు జమ... .జనసేన నాయకురాలు జాఫరున్నిసా



**బనగానపల్లె జులై 22నందిపత్రిక** ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ మరియు మంత్రి నారా లోకేష్, మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో సంక్షేమంలో కూటమి ప్రభుత్వం దూసుకుపోతుందని బనగానపల్లె జనసేన పార్టీ నాయకురాలు జాఫరున్నిసా హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీలో భాగంగా, వరసగా రెండో ఎడాది "తల్లికి వందనం" నేటి నుంచి ఈ నెల 24 వరకు తల్లుల ఖాతాల్లో నిధుల జమ, తల్లికి వందనం ద్వారా ఈ ఏడాది 67,47,190 మంది విద్యార్థులకు లబ్ధి,ఒక తల్లికి ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ పథకం వర్తింపు.తల్లికి వందనం కింద తల్లుల ఖాతాల్లో రూ.10,120,78 కోట్ల ఆర్థిక సాయం గత ఏడాది రూ. 10,091,కోట్లు జమ చేశారని గుర్తు చేశారు అలాగే గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే అంగన్వాడి తల్లులకు కూడా తల్లికి వందనం వర్తింపుతో కూటమి ప్రభుత్వం సంక్షేమ ప్రభుత్వం అని మరో సారి రుజువు అయిందనీ ఈ సందర్భంగా వారు అన్నారు.

## నేడు బండి ఆత్మకూరులో మౌలాలి స్వామి సరిగెత్తు



**బండి ఆత్మకూరు నంది పత్రిక జూలై 22 :** బండి ఆత్మకూరులో గురువారం మౌలాలి స్వామి సరిగెత్తును నిర్వహించనున్నారు. వారం రోజుల క్రితం గ్రామంలో మౌలాలి స్వామి పీర్ల పెట్టెను గ్రామంలో ఊరేగించి కొలువు ఏర్పాటు చేశారు. గురువారం రాత్రి నిప్పుల గుండాన్ని ఏర్పాటు చేసేందుకు నిర్వాహకులు పూనుకుంటున్నారు. నంద్యాల జిల్లా వైఎస్ఆర్ పార్టీ మహిళా సంఘం అధ్యక్షురాలు రాజంపేట సుజాతమ్మ కుటుంబీకుల ఆధ్వర్యంలో ఈ సరిగెత్తు కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. రాత్రి 12 గంటల తర్వాత మౌలాలి స్వామి కొలువు నుండి బయలుదేరిన అనంతరం గ్రామంలో మేళ తాళాల మధ్య ఊరేగింపు నిర్వహిస్తారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మిక తనిఖీ చేసిన నంద్యాల జిల్లా డీఐఈఓ శంకర్ నాయక్



**నందిపత్రిక -ప్యాపిలి** ఇంటర్మీడియట్ విద్యాధికారి డీఐఈఓ శంకర్ నాయక్ బుధవారం ప్యాపిలి స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాలలోని తరగతి గదులు, రికార్డులు వసతులను పరిశీలించిన అనంతరం విద్యార్థులతో ప్రత్యేకం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం అభినందనీయమన్నారు. కళాశాలలో ఆహ్లాదకరమైన విద్యా వాతావరణం ఉందన్నారు. ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేస్తున్నారని, ఆయన ఆధ్వర్యంలో చదువుకోవడం ఇక్కడి విద్యార్థుల అదృష్టమని ప్రశంసించారు. విద్యార్థులందరూ క్రమశిక్షణతో బాగా చదువుకొని, ఉత్తమ మార్కులు సాధించి తమ తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం, డీఐఈఓ కార్యాలయ సిబ్బంది శ్రీకాంత్, సంజీవరెడ్డి కళాశాల అధ్యాపక బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ దస్తావేజుల సంక్షేమ సంఘం నిరసనకు...

### మద్దతు తెలపాలని రెడ్యం సోదరులను కోరిన దస్తవేజు లేఖర్లు,వెండర్లు.

**ఖాజీపేట నండి పత్రిక ప్రతినిధి** జీ.వో.ఎం.ఎస్.నెం 396 తో దస్తవేజు లేఖర్లు, వెండర్లు, డి.టి.పి ఆపరేటర్లు, సహాయకులు బ్రిటిష్ కాలం నుండి పనిచేస్తూన్నారని వారిని తొలగించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో మైదుకూరులో చేస్తున్న నిరసనకు మద్దతు తెలపాలని ఖాజీపేట మండలం, దుంపలగట్టు లోని రెడ్యం స్వగృహంలో బుధవారం సాయంత్రం వైయస్సార్ సిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, వైయస్సార్ సిపి నేత, కేసీ కెనాల్ ప్రాజెక్ట్ మాజీ వైస్ చైర్మన్ రెడ్యం చంద్రశేఖర్ రెడ్డిలను దస్తావేజుల లేఖర్లు, వెండర్ల నేతలు గునిపాటి శ్రీనివాసుల రెడ్డి, శీలం బుట్టాగాల్ల శ్రీనివాసులు, శీలం వీర భాస్కర్, కటారి ప్రేమ కుమార్, షేక్ సిరాజ్ లు ఆహ్వానించారు. గురువారం ఉదయం వస్తామని రెడ్యం సోదరులు తెలిపారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

## గొర్లగుట్ట లో గడ్డివాము దగ్ధం. --పరామర్శించిన ఎంపీపీ బుగ్గన నాగ భూషణం రెడ్డి.



**బేతంచెర్ల జులై 22 ( నందిపత్రిక ).** బేతంచెర్ల మండలంలోని గోర్లగుట్ట గ్రామానికి చెందిన రైతు,వైసీపీ నాయకుడు హేమనాథరెడ్డి గడ్డివాము మంగళవారం ప్రమాదవశాత్తు దగ్ధమైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బుధవారం బేతంచెర్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు బుగ్గన నాగభూషణం రెడ్డి, వైసీపీ సీనియర్ నాయకుడు బుగ్గన చంద్రారెడ్డితో పాటు,పలువురు నాయకులు గోర్లగుట్ట గ్రామానికి వెళ్లి హేమనాథరెడ్డిని పరామర్శించారు. ఈ సందర్భంగా జరిగిన నష్టంపై ఆరా తీసి, ధైర్యంగా ఉండాలని సూచించారు. రైతుకు ప్రభుత్వం నుంచి అందాల్సిన సహాయ సహకారాలు అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సుధాకరప్ప, ఇంద్రసేనారెడ్డి, విజయ్, చిన్నన్న, చంద్రశేఖర్, తిరుమలేశ్వర్ రెడ్డి, తిరుమలేష్, వెంకటకృష్ణ, సురేష్,దాదయ్య,టౌన్ ఉపాధ్యక్షులు అడపాల తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత.. మంత్రి టీజీ భరత్ గుప్తా

### కర్నూల్లో పికిల్ బాల్ కోర్ట్ ప్రారంభించిన మంత్రి టీజీ భరత్

### రూ.2.5 కోట్లతో అవుట్ డోర్ స్టేడియం అభివృద్ధి



**కర్నూల్ సిటీ నంది పత్రిక** రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా అన్నారు. కర్నూలు నగరంలోని అవుట్ డోర్ స్టేడియంలో నూతనంగా నిర్మించిన పికిల్ బాల్ కోర్ట్‌ను మంత్రి టీజీ భరత్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, బొందిలి కార్పొరేషన్ ఛైర్మన్ విక్రమ్ సింగ్, రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు మన్సూర్ అలీ ఖాన్, మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేసు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి టీజీ భరత్ గుప్తా మాట్లాడుతూ అవుట్ డోర్ స్టేడియంలో రూ. 2.5 కోట్లతో సింథటిక్ వాకింగ్ ట్రాక్, వాలీబాల్ కోర్ట్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ క్రీడల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారన్నారు. కర్నూల్లో క్రీడాకారుల కోసం ప్రపంచస్థాయి ప్రమాణాలతో సింథటిక్ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అవుట్ డోర్ స్టేడియంలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. అవసరమైతే ప్రత్యేక నిధులు సమకూర్చి స్టేడియాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. ఇక ఎస్టిబిసి కళాశాల మైదానంలో ఆక్రమణలు లేకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రజలు కూడా మంచి చేసే ప్రభుత్వానికి అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్డీవో భూపతి రావు, తదితరులు పాల్గొన్నారు.



## ఒకే కుటుంబంలో నలుగురికి ‘తల్లికి వందనం‘ వరం



**జూపాడుబంగ్లా: జూలై: 22: (నంది పత్రిక )** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ‘తల్లికి వందనం ‘ పథకం ఒకే కుటుంబానికి చెందిన నలుగురు విద్యార్థులకు వరముగా మారింది అని టిడిపి మండల కన్వీనర్ గుండ్రెడ్డి మోహన్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని మండ్లేము గ్రామంలో ఒకే కుటుంబంలో చదువుకుంటున్న నలుగురు పిల్లల అర్హత సాధించడంతో వారి తల్లి ఖాతాలో మొత్తం52000 జమైంది. కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. టిడిపి మండల కన్వీనర్ గుండ్రెడ్డి మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఈ సహాయం పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో ఊరట ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు షేక్ అభిఉనిషా, షేక్ మా భాష, విద్యార్థులు, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## నీట్‌పై చర్చకు సిద్ధం.. రాజకీయాలు చేయొద్దు: కేంద్రం

నీట్ ప్రశ్నపత్రం లీక్ వ్యవహారం, విద్యార్థుల ఆందోళనలపై పార్లమెంట్‌లో సుదీర్ఘ చర్చకు కేంద్ర ప్రభుత్వం పూర్తిగా సిద్ధంగా ఉందని కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా స్పష్టం చేశారు. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన ఈ అంశాన్ని రాజకీయ లబ్ధి కోసం ఉపయోగించొద్దని ప్రతిపక్షాలు, ముఖ్యంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి సూచించారు.

## భూసార పరీక్షల ఆవశ్యకతపై విద్యార్థులకు అవగాహన



**ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 22, నంది పత్రిక** ఆళ్లగడ్డ పరిధిలోని పడకండ్ల ఎపిఎస్ డబ్ల్యూఆర్ఎస్ స్కూల్ లోని 8వ తరగతి విద్యార్థులకు బుధవారం భూసార పరీక్షల ఆవశ్యకత, మట్టి నమూనాల సేకరణ విధానంపై అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిడిఏ చెన్నయ్య, ఎడిఏ విజయశేఖర్ మాట్లాడుతూ రైతులు శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులను అవలంబించి అధిక దిగుబడులు సాధించేందుకు భూసార పరీక్షలు ఎంతో అవసరన్నారు. భూసార పరీక్షలు చేయించుకోవడం వలన రైతులకు కలిగే ప్రయోజనాలను వివరించారు. అలాగే మట్టి నమూనాలను శాస్త్రీయ పద్ధతిలో ఎలా సేకరించాలో శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ కృష్ణవేణమ్మ, బిటిఎమ్ఐ రవికుమార్ రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## మెగా పీ.టీ.ఎం నిర్వహణపై హెచ్.ఎం.ల సమావేశం



**మర్రిపాడు జులై 22నంది పత్రిక :** మెగా పేరెంట్,టీచర్ మీటింగ్ (మెగా పీ.టీ.ఎం) నిర్వహణపై మర్రిపాడు మండల విద్యాశాఖ కార్యాలయంలో మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఈ నెల 24వ తేదీన మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న మెగా పీ.టీ.ఎం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు చేపట్టాల్సిన ఏర్పాట్లపై ప్రధానోపాధ్యాయులతో చర్చించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు తిరుపతయ్య,ధనలక్ష్మి మాట్లాడుతూ,విద్యార్థుల విద్యాభివృద్ధిలో తల్లిదండ్రుల భాగస్వామ్యం ఎంతో కీలకమని అన్నారు. తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేసినప్పుడే విద్యార్థులలో మెరుగైన విద్యా ఫలితాలతో పాటు సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. మెగా పీ.టీ.ఎం కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు,పాఠశాల అభివృద్ధికమిటీ సభ్యులు,ప్రజాప్రతినిధులు,పూర్వ విద్యార్థులు,విద్యాభిమానులు,స్థానిక ప్రముఖులను భాగస్వాములను చేయాలని సూచించారు. ప్రతి పాఠశాలలో కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేసి,తల్లిదండ్రులకు సమాచారం అందించి,వారు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా అవగాహన కల్పించాలని ప్రధానోపాధ్యాయులను కోరారు. అలాగే పాఠశాలల అభివృద్ధి,విద్యార్థుల భవిష్యత్తు,ప్రభుత్వ విద్యను మరింత బలోపేతం చేయడం వంటి అంశాలపై తల్లిదండ్రుల అభిప్రాయాలను స్వీకరించి,వాటిని పాఠశాల అభివృద్ధి ప్రణాళికలో భాగంగా చేసుకోవాలని సూచించారు. మెగా పీ.టీ.ఎం ద్వారా పాఠశాల మరియు తల్లిదండ్రుల మధ్య మరింత బలమైన అనుబంధం ఏర్పడేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. మండలంలోని అన్ని పాఠశాలల్లో మెగా పీ.టీ.ఎం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



## కమలాపురం నియోజకవర్గం పరిధిలో క్లస్టర్ ఇన్చార్జి ట్ ఇన్చార్జిలు మరియు ముఖ్యమైన నాయకులతో పుట్టా చైతన్య రెడ్డి.....




**నంది ప్రతినిధి, జూలై 22, వైఎస్ఆర్ కడప జిల్లా.** కమలాపురం నియోజవర్గ పరిధిలోని క్లస్టర్ ఇన్చార్జిలు, యూనిట్ ఇన్చార్జిలో మరియు ముఖ్య నాయకులతో వికృతి స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించడ మైనది. ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు పుట్టా చైతన్య రెడ్డి మరియు నియోజకవర్గ పరిశీలకులు డాక్టర్ హిమబిందు హాజరై, నాయకులకు, కార్యకర్తలకు పలకీలకు సూచనలు మరియు సలహాలు అందించారు. రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు ఇంటింటా ప్రచారం ద్వారా ప్రతి ఒక్కరికి వివరించాలని పిలుపునిచ్చారు. మై టిడిపి యాప్ వినియోగం పార్టీ కార్యకర్తలు మరియు ప్రచార వివరాలకు సమాచారాన్ని మై టిడిపి యాప్ లో ఏ విధంగా అప్లోడ్ చేయాలో ఇన్చార్జి లకు స్పష్టంగా వివరించి, అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కమలాపురం నియోజకవర్గం క్లస్టర్ ఇన్చార్జిలు, , యూనిట్ ఇన్చార్జిలు, స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు

## దుద్యాల గ్రామాలలో పోలం పిలుస్తుంది కార్యక్రమం - ఏ వో అమ్మిరున్నిసా బేగం




**కొత్తపల్లి - నంది పత్రిక :** మండలంలోని దుద్యాల గ్రామంలో పోలం పిలుస్తుంది కార్యక్రమన్ని మండల వ్యవసాయ అధికారి అమ్మిరున్నిసా బేగం ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ సూపర్ ఎల్నినో ప్రభావం వల్ల వర్షాలు తక్కువగా ఉంటాయి. రైతులు తక్కువ నీటి ఆధారిత, లోతు వేరు వ్యవస్థ ఉన్న పంటలైన మినుము,కొర్ర, సోయా బీన్ వంటి పంటలు వేసుకోవలన్నారు. ఖరీఫ్ పంటలకు రైతులంతా పంట నమోదు చేయించుకోవాలి. నిర్ణీత గడువులోగా వాతావరణ ఆధారిత పంటల బీమా, ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన చేయించుకోవాలని తెలియచేసారు. పత్తి పంటకు రూ. 1600 ప్రీమియం, వేరుశెనగ కి రూ. 560 చొప్పున ప్రీమియంను ఈ నెల 15లోగా, పంట స్వీయ ధ్రువీకరణ పత్రం ద్వారా చెల్లించాలి. పి ఎం ఎఫ్ బి వై ద్వారా మొక్కజొన్న ప్రీమియం రూ. 660 / ఎకరానికి, వరి కి 800/-, ఉల్లి -రూ 450/- ప్రీమియం, జులై 31 లోగా చెల్లించాలి. బ్యాంక్ ద్వారా కిసాన్ క్రెడిట్ కార్డ్ (కె సి సి) / వ్యవసాయ రుణం పొందిన వారు మీ యొక్క బ్యాంక్ శాఖ ద్వారా భీమాను పొందవచ్చు మరియు రుణం పొందని వారు మీ దగ్గరలో ఉన్న బ్యాంకు / సి ఎస్ సి (కామన్ సర్వీస్ సెంటర్) / మీ సేవ /లో అప్లికేషన్ ద్వారా కూడా భీమాను పొందవచ్చు. ఈ కార్యక్రమంలో రైతు సేవ సిబ్బంది ఉషా లక్ష్మి, రైతులు, పాల్గొన్నారు.



## స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ ఆత్మకూరు.




**‘ నంది పత్రిక ఆత్మకూరు..**స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ ఆత్మకూరు“ మరియు “జాతీయ జెండా దినోత్సవం“ అనే అంశాల పై చైతన్య ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులతో భారీ అవగాహన ర్యాలీ..... నంద్యాల జిల్లా ఆత్మకూర్ పట్టణంలోని పెద్ద కబేలా వీధిలో గల చైతన్య ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ఆధ్వర్యంలో ఎస్ ఏ ఎస్ ఏ కార్యక్రమం మరియు జాతీయ జెండా దినోత్సవం సందర్భంగా “స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ ఆత్మకూర్“ అనే నినాదంతో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. పరిశుభ్రమైన పరిసరాలు, పర్యావరణ పరిరక్షణ, జాతీయ జెండాపై గౌరవ భావం, పౌర బాధ్యతలపై ప్రజల్లో చైతన్యం కల్పించడమే ఈ ర్యాలీ ప్రధాన ఉద్దేశ్యం. ఈ ర్యాలీలో ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ బేబీ ఆత్మకూరు సింగిల్ విండో చైర్మన్ షాబుద్దీన్ శ్రీ చైతన్య హై స్కూల్ కరస్పాండెంట్ మరియు హెడ్మాస్టర్ తాజుద్దీన్ ర్యాలీని జండా ఊపి ప్రారంభించారు ఈ ర్యాలీ శ్రీ చైతన్య హై స్కూల్ నుండి నంద్యాల టర్నింగ్ వరకు వెళ్లి నంద్యాల టర్నింగ్ లో మానవ హారంగా ఏర్పడి ఈ సందర్భంలో ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ బేబీ మాట్లాడుతూ విద్యార్థులను ఆగస్టు 15వ తారీఖున జరుగు జాతీయ జెండా గురించి ప్లాస్టిక్ రహిత ఆత్మకూరుగా తీర్చిదిద్దాలని అలాగే రోడ్ల వెంబడి చెత్తను పాడేరాదని తెలియజేసినారు సింగిల్ విండో చైర్మన్ షాబుద్దీన్ మాట్లాడుతూ స్వచ్ఛంద లక్ష్యసాధనలో విద్యార్థులు యువకులు ప్రజలు ఎంతో కీలకమని తెలియజేశారు అలాగే శ్రీ చైతన్య హై స్కూల్ కరస్పాండెంట్ మరియు హెడ్ మాస్టర్ తాజుద్దీన్ విద్యార్థులకు విద్య తో పాటు సామాజిక బాధ్యత దేశభక్తి ఇంటిదగ్గర పాఠశాల యందు పరిశుభ్రత విద్యార్థులలో సేవా గుణం కలిగి ఉండాలని తెలియజేసినారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సింగిల్విండో చైర్మన్ హై స్కూల్ కరస్పాండెంట్ మరియు హెడ్ మాస్టర్ మున్సిపల్ సిబ్బంది హై స్కూల్ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రజలు పాల్గొన్నారు

## నీట్ పేపర్ లీకేజ్ కి మరియు రాహుల్ గాంధీ అరెస్టు నిరసనగా కొవ్వొత్తుల ప్రదర్శన చేపట్టిన కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు మీసాల సుమలత



**కర్నూల్ సిటీ నందిపత్రిక** విద్యార్థుల ఆత్మహత్యలు, నీట్ పరీక్షల్లో జరిగిన అవినీతి, పేపర్ లీకేజీల బాధ్యత కేంద్రానిదే. విద్యార్థుల ఆత్మహత్యకు కేంద్ర విద్యా శాఖ మంత్రి నైతిక బాధ్యత వహించి రాజీనామా చెయ్యాలి. నీట్ పరీక్షల్లో జరిగిన అవినీతి, పేపర్ లీకేజీలు మరియు విద్యార్థుల ఆత్మహత్యలకు కారకులపై ప్రధాని నరేంద్ర మోడీ చర్యలు తీసుకోవాలని కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మీసాల సుమలత డిమాండ్ చేశారు. బుధవారం రాత్రి కర్నూల్ నగరంలోని 48 49 వార్డు ప్రజలు కాంగ్రెస్ అగ్ర నేత, లోక్ సభ ప్రతిపక్ష నేత ఎంపీ రాహుల్ గాంధీ నీ అరెస్టును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని క్యాండిల్ ని వెలిగించి నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా అధ్యక్షురాలు మీసాల సుమలత మాట్లాడుతూ పేపర్ లీకేజీల వల్ల విద్యార్థుల ప్రతిభను నాశనం చేసే విధంగా ఎన్డీఏ పాలన సాగుతుందని, నీట్ పరీక్షల్లో జరిగిన అవినీతి వల్ల అవినీతి వ్యవస్థను పరీక్షించేదిగా మారిందని, మనస్థాపానికి గురైన విద్యార్థుల ఆత్మహత్య లు కేంద్ర విద్యా శాఖ వ్యవస్థ చేసిన హత్యలుగా కాంగ్రెస్ పార్టీ భావిస్తుందన్నారు. కేంద్ర విద్యా శాఖ పరిధిలో అక్రమాలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ, ఇతర విద్యార్థి సంఘాల నాయకులు చేపట్టిన ధర్నా కార్యక్రమంలో విచక్షణ రహితంగా రాహుల్ గాంధీని అరెస్టు చేయడం స్వేచ్ఛకు సంకెళ్లు వేసినట్లు అయిందన్నారు. బావి భారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన కేంద్ర ప్రభుత్వం లాటి లాటి చార్జి చేయడం హేయమైన చర్య అని, విద్యార్థులకు న్యాయం చెయ్యాలని కాంగ్రెస్ ప్రతిపక్షాలు అండగా నిలుస్తే రాజకీయ లబ్ధి కోసం యువతను తప్పుదోవ పట్టిస్తున్నారని ఎన్డీఏ పాలకులు చెప్పడం సిగ్గుచేటు అన్నారు. విచక్షణ రహితంగా రాహుల్ గాంధీని అరెస్టు చేయడం విద్యార్థులపై లాఠీచార్జి చేయడం కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలి.

# నంద్యాలలో దివ్యాంగులకు ఉచిత హీరో మోటార్ సైకిళ్ల పంపిణీ





## దివ్యాంగుల సంక్షేమంలో దేశానికే ఆదర్శంగా -నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్

**నంద్యాల ప్రతినిధి. జూలై 22. (నంది పత్రిక ):** నంద్యాల పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో దివ్యాంగుల లబ్ధిదారులకు ఉచితంగా హీరో మోటార్ సైకిళ్లను నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, జాతీయ ఐఎంఏ కేంద్ర కమిటీ సభ్యులు, లయన్స్ క్లబ్ సేవా సంస్థ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమం, ఆత్మగౌరవం, స్వావలంబనకు కూటమి ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు నెలకు రూ.6,000 సామాజిక భద్రతా పెన్షన్, మంచానికే పరిమితమైన లబ్ధిదారులకు రూ.15,000 పెన్షన్ అందజేస్తూ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. దివ్యాంగులు, బెడ్-రిడెన్ బాధితులకు ఈ స్థాయిలో ఆర్థిక భరోసా కల్పిస్తున్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక గుర్తింపు పొందిందని తెలిపారు. అలాగే, పెన్షన్‌లతో పాటు ఉచిత మోటార్ సైకిళ్లు, ఉపకరణాలు, విద్య, ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాల ద్వారా దివ్యాంగులను అన్ని రంగాల్లో సాధికారత వైపు నడిపించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ప్రతి అర్హులైన లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చేరేలా కట్టుబడి పనిచేస్తామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# శ్రీశైలం దేవస్థానంలో హుండీల లెక్కింపు





**శ్రీశైలం జూలై 22 (నంది పత్రిక)** (22.07.2026 ) జరిగిన హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ. 5,06,97,110 /- లు నగదు రాబడిగా లభించింది. కాగా ఈ హుండీల రాబడిని భక్తులు గత 30 రోజులలో ( 22.06.2026 నుండి 21.07.2026 వరకు) సమర్పించడం జరిగింది. అలాగే ఈ హుండీలో 91 గ్రాముల 300 మిల్లీగ్రాముల బంగారు, 3 కేజీల 160 గ్రాముల వెండి లభించాయి. అదేవిధంగా 1353 - యుఎస్ఏ డాలర్లు, 200 యు.ఏ.ఇ దిర్హమ్స్, 4 - సింగపూర్ డాలర్లు, 120 ఇంగ్లాండు పౌండ్స్, 272 మలేషియా రింగిట్స్, 10 యూరోస్, 5 - కెనడా డాలర్లు, 50 సౌత్ ఆఫ్రికా రాండ్స్ మొదలైనవి ఈ హుండీల లెక్కింపులో లభించాయి. పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది. ఈ హుండీల లెక్కింపును కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు పర్యవేక్షించారు. హుండీల లెక్కింపులో ధర్మకర్తల మండలి సభ్యులు శ్రీమతి కె. కాంతివర్ధిని, డిప్యూటీ కార్యనిర్వహణాధికారి ఎస్. చంద్రశేఖర్ హుండీల లెక్కింపును పాల్గొన్నారు. అదేవిధంగా హుండీల లెక్కింపులో పలువిభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, దేవస్థానం సిబ్బంది శివసేవకులు పాల్గొన్నారు.





## ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటించండి..

### మండల వ్యవసాయ శాఖ అధికారి

**చాగలమర్రి జూలై 22 నంది పత్రిక** అధిక రసాయనిక పద్ధతులను తగ్గించి, ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో పాటు నవీన పద్ధతులను పాటిస్తే నేలతోపాటు, రైతులకు ఆరోగ్యకరంగాను మంచి దిగుబడులను సాధించే అవకాశం ఉందని మండల వ్యవసాయ శాఖ అధికారి రంగ నేతాజీ బుధవారం రైతులకు తెలియజేశారు. మండలంలోని మల్లె వేముల గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం వలన ఇప్పటివరకు 106.8 మి. మీ సాధారణ వర్షపాతం కు గాను కేవలం21.6 మి. మీ వర్షపాతం నమోదు కావడం జరిగిందన్నారు. వర్ష బావ పరిస్థితుల నేపథ్యంలో రైతులందరూ తప్పనిసరిగా ఆరుతడి పంటలను సాగు చేయాలన్నారు. అలాగే పంట బీమా చేసుకోవాలన్నారు. పంటలకు బెట్ట పరిస్థితి ఉన్నట్లయితే 19-19-19 లేదా 2% డి ఏ పి , లేదా 13-0-45 తో పది పద్దెదురోజుల పిచికారి చేసుకోవడం వలన పంట బెట్ట తట్టుకుంటుందన్నారు. వీలైనంతవరకు ప్రకృతి సిద్ధమైన వ్యవసాయ పద్ధతులను పాటిస్తే నేల ఆరోగ్యం కాపాడటమే కాకుండా రైతులకు తక్కువ పెట్టుబడి తో మంచి దిగుబడులు సాధించే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన పథకాన్ని అందరూ వినియోగించుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.



## తక్కువ నీటితో సాగయ్యే పంటలను ఎంచుకోవాలి.. బాలాజీ నాయక్



**జూపాడు బంగ్లా: జూలై: 22: (నంది పత్రిక)** మండల పరిధిలోని 80బన్నూరు గ్రామం నందు ఆత్మ వారి సౌజన్యంతో రైతులకు రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముక్యంగా , ఏరువాక కేంద్ర శాస్త్రవేత్త బాలాజీ నాయక్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు రైతులకు ఎల్ నీనో ప్రభావముతో వర్షా బావ పరిస్థితులలో తీసుకోవాల్సినటువంటి జాగ్రత్తలను తెలిపారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకానికి సంబంధించి బీమా ప్రీమియాన్ని చెల్లించి అతివృష్టి అనావృష్టి లాంటివి సంభవించినప్పుడు నష్ట పరిహారం ఉండవచ్చు అని సూచించారు. ముఖ్యంగా నీరు తక్కువ అవసమైన ఆరుతడి పంటలైన కంది, మినుములు, మరియు కొర్ర పంట పండించాలని పంట మార్పు చేసుకోవాలని,మట్టి పరీక్షల అదారితశీగా రసాయన ఎరువులు వాడడం,డిమాండ్ ఆధారిత పంటలు వేసుకోవాలని మరియు ప్రకృతి వ్యవసాయంవైపుగా రైతులు సాగు చేసుకోవాలి అని కోరారు. మరియు పొలం పిలుస్తుంది కార్యక్రమం చేయడం జరిగింది ఇందులో రైతులకు రైతు సేవా కేంద్రం ద్వారా వేసిన పంటలను నమోదు చేసుకోగలరని, పంటలకు భీమా చేస్కోవాలేనని పత్తి మరియు ఇతర పంటలకు ఈ నెల లాస్ట్ వరకు అవకాశం ఉందని అంతే కాకుండా కౌలు రైతులకు కూడా భీమా చేసుకునే అవకాశం ఉందని తెలుపుతూ, పత్తి పంట వర్షభవంనుండి కాపాడడం కొరకు పోటాషియయం నిట్రీట్ ఒక ఎకురాకు ఒకకేజి పిచికారీ చేసుకోగలరని శాస్రవేతలు తెలుపుతూ,మండల వ్యవసాయ అధికారి క్రిష్ణా రెడ్డి గారు మాట్లాడుతూ మండలంలో ఎటువంటి ఎరువుల కొరత లేదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి. కృష్ణారెడ్డి, ఏ ఈ ఓ శేఖర్ మరియు ఝుఝు అబ్దుల్ పాల్గొనడం జరిగింది.



## నియోజకవర్గం సంబంధించి మొదటి మూడు ర్యాంకులు వస్తే వారికి మంచి బహుమతులు ఇస్తాము ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ





**ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 22 నంది పత్రిక** విద్యార్థినులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని ఎమ్మెల్యే భూమా ప్రియ అన్నారు మంగళవారం నాడు పట్టణంలోని మహాత్మ జ్యోతిర్బా పూలే బీసీ గురుకుల పాఠశాల విద్యార్థినులకు స్పోర్ట్స్ కిట్ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పంపిణీ చేశారు అనంతరం స్కూల్ యాజమాన్యం, పిల్లలకి ఆడుకోవడానికి గ్రౌండ్, మరియు మున్సిపల్ వాటర్ ట్యాప్, డ్రైనేజ్, పిల్లల కోసం నూతన బిల్డింగ్ వసతులు కావాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియకు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలు అందరికీ అవసరమయ్యే ప్రతి ఒక్కటి త్వరలోనే చేపిస్తానని, స్కూల్ పిల్లలు ఎవరికి ఎటువంటి ఇబ్బందులు జరగకుండా చూసుకోవాలని యాజమాన్యానికి చెప్పారు అలాగే టెన్త్ క్లాస్ లో మహాత్మ జ్యోతిర్బా పూలే గురుకుల పాఠశాలలో ఆళ్లగడ్డ తాలూకా సంబంధించి మొదటి మూడు ర్యాంకులు మీరు వస్తే వారికీ 2 సెంట్లు స్థలం ఇస్తానని ఎమ్మెల్యే భూమా ప్రియ తెలిపారు .









# తల్లికి వందనం.. విద్యార్థుల ఉన్నత భవిష్యత్తుకు బంగారు బాట

## తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి



**నూజివీడు బ్యూరో చీఫ్ జూలై 22 నంది పత్రిక** రాష్ట్రంలో ఏ విద్యార్థి కూడా ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువుకు దూరం కాకూడదనే మహోన్నత లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న 'తల్లికి వందనం' పథకం విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన భరోసాగా నిలుస్తోందని రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న 'తల్లికి వందనం' పథకం పేద కుటుంబాల విద్యార్థులకు వరంగా మారిందని మంత్రి అన్నారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల ఏ విద్యార్థి కూడా చదువుకు దూరం కాకూడదనే లక్ష్యంతో వరుసగా రెండో ఏడాది అర్హులైన ప్రతి ఒక్క విద్యార్థికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తోందన్నారు.గత ప్రభుత్వంలో కుటుంబానికి ఒక విద్యార్థికే పరిమితం చేసిన ఈ పథకాన్ని, కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు ఒక కుటుంబంలో ఒకటో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న ప్రతి విద్యార్థికి రూ.13 వేల చొప్పున తల్లి ఖాతాలో జమ చేయనున్నట్లు తెలిపారు. ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ వరుసగా రెండో ఏడాది 67.47 లక్షల మంది తల్లుల ఖాతాల్లో రూ.10,120.78 కోట్లను ప్రభుత్వం జమ చేస్తుండటం చారిత్రాత్మక నిర్ణయమని మంత్రి పేర్కొన్నారు. నేటి నుంచి ఈ నెల 24వ తేదీ వరకు అర్హులైన తల్లుల ఖాతాల్లో నిధులు జమ కానున్నాయని తెలిపారు.ఏదైనా లోపాలు ఉంటె స్థానిక సచివాలయంలో మరియు విద్యాశాఖ వారిని సంప్రదించి లోపాలు సరిదిద్దుకోవాలని చూసించారు.విద్య అనేది పిల్లలకు అందించే అత్యంత విలువైన ఆస్తి అని, అలాంటి అమూల్యమైన సంపదను ప్రతి కుటుంబానికి చేరవేయాలనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలపై విద్యాభారాన్ని తగ్గిస్తూ,ప్రభుత్వమే భరిస్తూ ప్రతి విద్యార్థి ఉన్నత చదువులు అభ్యసించేలా ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తోందని పేర్కొన్నారు.తల్లికి వందనం' పథకం లబ్ధి పొందుతున్న తల్లులందరికీ, విద్యార్థులందరికీ మంత్రి కొలుసు పార్థసారధి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ ప్రోత్సాహకాన్ని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులకు ఇచ్చిన హామీని తూచా తప్పకుండా అమలు చేస్తున్న గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , విద్యా రంగాన్ని ప్రగతి పథంలో నడిపిస్తూ విద్యార్థుల భవిష్యత్తు కోసం నిరంతరం కృషి చేస్తున్న రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ కు మంత్రి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## నిషేధిత భూముల జాబితా (22-ఏ) కేసుల విచారణకు రైతులు పూర్తి ఆధారాలతో హాజరు కావాలి.

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.



**భీమవరం బ్యూరో చీఫ్ జూలై 22 నంది పత్రిక** రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యంగా నిషేధిత భూముల జాబితా (22-ఏ)లో నమోదైన భూములకు సంబంధించిన సమస్యలను పారదర్శకంగా, వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు.జిల్లా కలెక్టర్ ఛాంబర్లో బుధవారం 22-ఏ నిషేధిత భూముల జాబితాకు సంబంధించిన దరఖాస్తులపై విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా సంబంధిత మండలాల తహసీల్దార్లు, మండల సర్వేయర్లు, రెవెన్యూ అధికారులు, అర్జీదారుల సమక్షంలో కేసులను పరిశీలించారు. ఈరోజు మొత్తం 16 దరఖాస్తులను పరిశీలించగా 10 కేసులను పరిష్కరించడం జరిగిందని, 2 కేసులు తిరస్కరించడం జరిగిందని జరిగిందన్నారు. మిగిలిన 4 కేసుల్లో దరఖాస్తుదారులు పూర్తి స్థాయి పత్రాలు సమర్పించకపోవడంతో వాటిని తదుపరి విచారణ కోసం వచ్చే వారానికి వాయిదా వేసినట్లు పేర్కొన్నారు. రైతులు తమ భూములకు సంబంధించిన పట్టాదారు పాస్‌బుక్స్, రిజిస్ట్రేషన్ పత్రాలు, భూ పన్ను రసీదులు, అడంగల్, 1-బి, ఫీల్డ్ మెజర్‌మెంట్ బుక్ (ఎఫ్ఎంబీ) ప్రతులు, పూర్వపు రికార్డులు తదితర అవసరమైన ఆధారాలను సమర్పించాలని కలెక్టర్ సూచించారు. సరైన రికార్డులు సమర్పించిన పక్షంలో కేసుల విచారణ వేగంగా పూర్తై రైతులకు త్వరితగతిన న్యాయం అందుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ అధికారులు, సంబంధిత మండలాల తహసీల్దార్లు, సర్వేయర్లు, ఇతర సిబ్బంది, అర్జీదారులు పాల్గొన్నారు.

# ఎల్నినో కారణంగా రైతులు ఆరుతడి పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలి

## జిల్లాలో 17 వేల 967 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాదులో ఉన్నాయి

## లింగపాలెం మండలం ధర్మాజీగూడెంలో పంట పొలాల వద్ద రైతులతో మాట్లాడిన అనంతరం ఎరువుల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి



**ఏలూరు బ్యూరో చీఫ్.జూలై ,22 నంది పత్రిక** ఎల్నినో కారణంగా సాగునీటి కొరత ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులు ఆరుతడి పంటలు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి రైతులకు సూచించారు. లింగపాలెం మండలం ధర్మాజీగూడెంలో బుధవారం పొలాల వద్ద నున్న రైతల వద్దకు వెళ్లి వారి సమస్యలను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఎల్నినో కారణంగా జిల్లాలో సాగు, త్రాగునీటి లభ్యత తగ్గే అవకాశం ఉన్నదని, జిల్లా యంత్రాంగం సాగునీరు అందించేందుకు ప్రత్యేక ప్రణాలిక రూపొందించి అమలు చేస్తున్నదని, అయినప్పటికీ అధిక నీటివినియోగ పంటల నుండి ఆరుతడి పంటల సాగుకు రైతులు ప్రయత్నించాలన్నారు. సాగునీటి లభ్యతపై సవివరంగా కలెక్టర్ రైతులకు తెలియజేసి, వారి సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. సాగునీటి లభ్యత, ఆరుతడిపంటలపై రైతులకు అవగాహన కలిగించాలని వ్యవసాయశాఖాధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం గ్రామంలోని రామకృష్ణ మాన్యుర్ డిపోని ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణంలో యూరియా, డిఏపి ఎరువుల నిల్వలను తనిఖీ, రిజిస్టర్ లను పరిశీలించారు. ఎరువుల నిల్వలను దుకాణంలోని నోటీసు బోర్డులో తప్పనిసరిగా ప్రదర్శించాలన్నారు. యాప్ ద్వారా మాత్రమే రైతులకు ఎరువులను అందించాలన్నారు. ఎరువులను నిర్దేశించిన ధరలకే అమ్మాలని, అధిక ధరలకు అమ్మినా, అక్రమంగా నిల్వ చేసి, బ్లాక్ మార్కెటింగ్ చేసినా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పాత్రికేయులతో మాట్లాడుతూ జిల్లాలో ఎరువుల జిల్లాలో ఎరువుల పంపిణీని పారదర్శకంగా చేపట్టామన్నారు. జూలై నెలలో యూరియా అవసరాలు 7089 మెట్రిక్ టన్నుల కాగా, 17 వేల 967 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాదులో ఉన్నాయని, అదేవిధంగా డిఏపి 3506 మెట్రిక్కి టన్నులకు గాను 5044 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నాయని, జిల్లాలో ఎరువులకు ఎటువంటి కొరతా లేదన్నారు. రైతులకు అవసరమైన ఎరువులను ఏపిఏఐఎంఎస్ ద్వారా అందిస్తున్నామని, ఇప్పటివరకు 6197 మెట్రిక్ టన్నుల ఏరియా, 1712 మెట్రిక్ టన్నుల డిఏపి అందించామన్నారు. జిల్లాలో ఎరువుల అక్రమ నిల్వ, బ్లాక్ మార్కెటింగ్ నియంత్రణకు ప్రత్యేక నిఘా పెట్టామన్నారు. ఇంతవరకు 174 ఎరువుల దుకాణాలను తనిఖీ చేసి 11 దుకాణాల లైసెన్స్ లు రద్దు చేశామని, 4గురిపై 6ఏ కేసులు నమోదు చేసి, 71 మందికి షోకాజ్ నోటీసులు జారీ చేశామన్నారు. 140. 24 లక్షల రూపాయల విలువైన స్టాక్ ను స్వాధీనం చేసుకున్నామన్నారు. నూజివీడు సబ్ కలెక్టర్ బి. వినూత్న, జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ భాషా, తహసీల్దార్ నజీముల్లాషా, ఎంపిడిఓ వాణి , ప్రభృతులు పాల్గొన్నారు.

## రైతు కష్టానికి అండగా కూటమి ప్రభుత్వం... కేంద్రంతో ఫలించిన చర్చలు

- జీఎస్టీ తగ్గింపు, అదనపు సాయంపై కేంద్రం నుంచి శుభసూచనలు
- వాస్తవాలు తెలుసుకుని కూడా జగన్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు
- వైసీపీ కార్యకర్తలకు కండువాలు కప్పి రైతులంటారా?
- క్రిమినల్ రాజకీయాలకు వైసీపీ ప్రతీకగా మారింది
- అధికార దుర్వినియోగం చేసిన వారిని ఉపేక్షించేది లేదు
- వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

**అమరావతి, బ్యూరో చీఫ్ జూలై 22: నంది పత్రిక** రాష్ట్రంలోని పొగాకు, ఆక్వా రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రయత్నాలు సత్ఫలితాలు ఇస్తున్నాయని, కేంద్ర ప్రభుత్వం కూడా సానుకూలంగా స్పందించిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. బుధవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మంత్రి మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రెండు రోజులు ఢిల్లీలో కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, పీయూష్ గోయల్, లలన్ సింగ్ , శివరాజ్ సింగ్ చౌహాన్ లతో విస్తృతంగా చర్చలు జరిపామని, రైతులకు ఊరటనిచ్చే నిర్ణయాలు త్వరలో వెలువడనున్నాయని వెల్లడించారు. ముడి పొగాకుపై జీఎస్టీ తగ్గింపు, అదనపు ఆర్థిక సాయం, ఆక్వా ఫీడ్ ధరల నియంత్రణ వంటి కీలక అంశాలపై కేంద్ర మంత్రులు సానుకూలంగా స్పందించారని మంత్రి తెలిపారు. గత ఏడాది పొగాకు ధరలు ఆశాజనకంగా ఉండటంతో రైతులు ఈసారి టొబాకో బోర్డు అనుమతించిన 1.44 మిలియన్ కిలోల ఉత్పత్తికి దాదాపు రెట్టింపు స్థాయిలో సాగు చేశారని తెలిపారు. అదే సమయంలో అంతర్జాతీయ యుద్ధ పరిస్థితులు, ముడి పొగాకుపై జీఎస్టీ 27 శాతం నుంచి 40 శాతానికి పెరగడం వంటి పరిణామాలు రంగంపై తీవ్ర ప్రభావం చూపాయని వివరించారు. ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పలుమార్లు సమీక్షలు నిర్వహించి, కంపెనీలు రైతుల వద్ద ఉన్న పొగాకును కొనుగోలు చేయాలని ఆదేశించారని చెప్పారు. ఇటీవల కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారమన్ తో సమావేశమై పొగాకు రైతుల సమస్యలను వివరించామని, ముడి పొగాకుపై జీఎస్టీని తగ్గించాలని కోరామని, ఆ అంశాన్ని జీఎస్టీ కౌన్సిల్ సమావేశ ఎజెండాలో చేర్చి సానుకూల నిర్ణయం తీసుకుంటామని కేంద్ర ఆర్థిక మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. అదేవిధంగా టొబాకో బోర్డు వద్ద రైతుల నుంచి వసూలు చేసిన సుమారు రూ.750 కోట్ల సెస్ నిధుల నుంచి కిలోకు రూ.15 చొప్పున రైతులకు ఆర్థిక సాయం అందించాలని కేంద్రాన్ని కోరినట్లు చెప్పారు. ఈ అంశంపై కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో ఇప్పటికే చర్చలు జరిగాయని, రెండు రోజుల్లో సానుకూల నిర్ణయం వచ్చే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. పొగాకు కొనుగోళ్లపై ఐటీసీ సహా ప్రధాన పరిశ్రమల ప్రతినిధులతో మాట్లాడి రైతుల వద్ద ఉన్న మొత్తం పంటను కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేయగా, అందరూ సానుకూలంగా స్పందించి కొనుగోళ్లకు హామీ ఇచ్చారని మంత్రి తెలిపారు. ఆక్వా రంగానికి సంబంధించి ఫీడ్ ధరలు తగ్గించే దిశగా కూడా కేంద్రంతో చర్చలు జరిపామని, ఫిష్ మీల్, ఫిష్ ఆయిల్‌లో దేశీయ అవసరాలకు కనీసం 50 శాతం నిల్వ ఉంచి మిగిలిన పరిమాణాన్ని మాత్రమే ఎగుమతి చేయాలని కోరినట్లు చెప్పారు. అలాగే ఆక్వా ఫీడ్ తయారీకి అవసరమైన ముడి పదార్థాల దిగుమతులపై కూడా కేంద్రం సానుకూలంగా స్పందించిందన్నారు. తోతాపురి మామిడి ధరలు తగ్గిన సమయంలో ప్రభుత్వం వెంటనే స్పందించి కిలోకు రూ.4 ప్రోత్సాహక సాయం అందించి రైతులను ఆదుకుందని, ఇదే ప్రభుత్వ స్పందనకు నిదర్శనమని మంత్రి పేర్కొన్నారు. గొడ్డలి పార్టీ అధినేత వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి వ్యవసాయ, ఆక్వా, పొగాకు సమస్యలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఐదేళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన సమయంలో వ్యవసాయ, నీటిపారుదల రంగాలను పూర్తిగా నిర్వీర్యం చేసిన వ్యక్తి ఇప్పుడు రైతుల పేరుతో రాజకీయాలు చేయడం విడ్డూరమని వ్యాఖ్యానించారు. పొగాకు రైతుల సమావేశాల పేరుతో నిజమైన రైతులను కాకుండా వైసీపీ కార్యకర్తలకు కండువాలు కప్పి రైతులుగా చూపించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. భీమవరంలో జరిగిన ఆక్వా రైతుల ముఖాముఖి కార్యక్రమంలో కూడా డబ్బులు ఇచ్చి మహిళలు, వృద్ధులను తీసుకొచ్చి రైతుల సమావేశంగా ప్రచారం చేశారని విమర్శించారు. శ్రీకాకుళం జిల్లాలో ఇటీవల జరిగిన రెండు ఘటనలను ప్రస్తావించిన మంత్రి, మాజీ మంత్రి సిదిరి అప్పలరాజు కుమారుడికి సంబంధించిన రోడ్డు ప్రమాదం కేసులో నిజానిజాలు వెలుగులోకి రావాల్సి ఉందని, ప్రభుత్వం చట్ట ప్రకారం చర్యలు తీసుకుందని తెలిపారు. అలాగే మాజీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం భూ ఆక్రమణ ఆరోపణలపైనా చట్టబద్ధ చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కొందరు నాయకులు రైతుల నుంచి తక్కువ ధరలకు భూములు కొనుగోలు చేసి, రియల్ ఎస్టేట్ పేరుతో అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. బాధితులను కాకుండా తప్పుచేసిన వారిని పరామర్శల పేరుతో ధర్మాన సోదరులు ర్యాలీలు చేయడం విడ్డురంగా ఉందన్నారు. తప్పు చేసిన వారు ఎంతటి వారైనా చట్టం ముందు సమానమేనని, ఎవరినీ ఉపేక్షించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. తాను ప్రభుత్వ భూములకు కాపలాదారుడిగా వ్యవహరిస్తానని, నిజాయితీగా పనిచేసినందుకే గతంలో ఎదురైన ఇబ్బందులను ఎదుర్కొని నిర్దోషిగా బయటకు వచ్చానని మంత్రి పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీలో తప్పు చేసిన వారు సొంత కార్యకర్తలైనా చర్యలు తప్పవని, గుంటూరులో మహిళపై దాడి చేసిన టీడీపీ కార్యకర్తను అరెస్ట్ చేయడంతో పాటు పార్టీ నుంచి సస్పెండ్ చేశామని గుర్తు చేశారు. అయితే వైసీపీలో మాత్రం తప్పు చేసిన వారికి పదవులు ఇవ్వడం జరుగుతోందని ఆరోపించారు. రాష్ట్ర ప్రజలు రాజకీయాల పేరుతో మోసపోకుండా వాస్తవాలను గుర్తించాలని, అభివృద్ధి, రైతు సంక్షేమం కోసం పనిచేస్తున్న ప్రభుత్వానికి సహకరించాలని మంత్రి అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు.



# ఎస్.టి.పిలు, ఎఫ్.ఎస్.టి.పి ల ఏర్పాటుకు కావలసిన స్థల సేకరణ వేగవంతం చేయాలి.



### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.

**భీమవరం బ్యూరో చీఫ్ జూలై 22 నంది పత్రిక**జిల్లాలోని అన్ని పురపాలక పట్టణాలలో పర్యావరణ పరిరక్షణకు ఎస్టీపీలు, ఎఫ్ ఎస్ టి పి లు ఏర్పాటుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చదవడం నాగరాణి అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి మున్సిపల్ కమిషనర్లు, మున్సిపల్ ఇంజనీర్లు, ప్రజారోగ్య విభాగ అధికారులతో ఎస్టీపీలు, ఎఫ్ ఎస్ టి పి లు ఏర్పాటుకు అవసరమైన స్థల సేకరణ ప్రగతిపై జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఎస్టీపీలు, ఎఫ్ ఎస్ టి పి ప్రాజెక్టుల నిర్మాణానికి అనువైన ప్రభుత్వ స్థలాలను తక్షణమే గుర్తించాలని, ఒకవేళ ప్రభుత్వ స్థలాలు అందుబాటులో లేకపోతే నిబంధనల ప్రకారం స్థల సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని మునిసిపల్ కమీషనర్లకు తెలియజేశారు. భూమి ఎంపిక చేసే సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని దూరంగా ఉన్న అనుకూలమైన స్థలాలను ఎంపిక చేయాలని తెలియజేశారు. తాడేపల్లిగూడెం మున్సిపల్ పట్టణంలో సుమారు 1.8 ఎకరాల స్థలాన్ని సేకరించడం జరిగిందని, దీనికి సంబంధించి సాయిల్ టెస్ట్ కు పంపటం జరిగిందని సంబంధిత మున్సిపల్ కమిషనర్, జిల్లా కలెక్టర్ కు తెలియజేశారు. ఎస్ టి పి నిర్మాణానికి సంబంధించి అన్ని ప్రక్రియలు త్వరగా పూర్తిచేసి పనులు ప్రగతి లోనికి తీసుకురావాలని అన్నారు. తణుకు, పాలకొల్లు, నర్సాపురం పురపాలక పట్టణాలకు సంబంధించి సాధ్యమైనంత త్వరలో స్థలాలను సేకరించి పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. భూసేకరణలో ఎలాంటి అడ్డంకులు లేకుండా స్థానిక తహశీల్దార్లు, రెవెన్యూ అధికారులతో మాట్లాడి వివాదాలను వెంటనే పరిష్కరించుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని పురపాలక సంఘాల్లో వ్యర్థాల శుద్ధి కేంద్రాల నిర్మాణానికి భూ కేటాయింపుల ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి, నివేదికలు సమర్పించాలని అధికారులకు తెలియజేశారు. సెప్టిక్ ట్యాంకుల నుంచి సేకరించిన వ్యర్థాలను బహిరంగ ప్రదేశాలలో పడవేయకుండా ముందస్తు చర్యలుగా సెప్టిక్ ట్యాంకర్ల నిర్వాహకులకు అవగాహన కలిగించాలని అన్నారు. సెప్టిక్ ట్యాంకుల నుంచి సేకరించిన వ్యర్థాలను ఆరుబయట పారవేయడం వలన దుర్వాసనతో పాటు, వాయు, జల కాలుష్యం ఏర్పడి ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం ఏర్పడుతుందని అన్నారు. దీనివలన ప్రజలు అనారోగ్యానికి గురికావాల్సి వస్తుందని తెలియజేశారు. భీమవరం మున్సిపాలిటీ పరిధిలో ఎస్టీపీలకు సంబంధించి ఇప్పటికే గుర్తించిన స్థలానికి సంబంధించిన న్యాయపరమైన వివాదాలను త్వరితగతిన పరిష్కరించి పనులు ప్రారంభించాలని అన్నారు. మిగిలిన మున్సిపాలిటీలలో కూడా అనువైన స్థలాలను సేకరించి త్వరితగతిన పనులు ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. పురపాలక పట్టణాలలో ప్లాస్టిక్ వ్యర్థాలను ఆరుబయట పడకుండా గుర్తించిన ప్రదేశాలలో జాలీలను ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలోని పురపాలక సంఘాలలోని టిట్కో గృహాలను పూర్తిస్థాయిలో సిద్ధం చేసి లబ్ధిదారులకు అందజేయాలని గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. కాలనీలో కనీస అవసరాలైన కరెంటు, డ్రైనేజీ, రోడ్లు మౌలిక సదుపాయాల పనులను వెంటనే పూర్తిచేయాలని అన్నారు. ఎలక్ట్రిసిటీకి సంబంధించి ఏమైనా పనులు పెండింగ్ ఉంటే త్వరితగతిన పూర్తి చేయాలని ట్రాన్స్కో ఎస్.ఇ కి సూచించారు. అధికారులు తమకు అప్పగించిన బాధ్యతను పారదర్శకంగా, సమన్వయంతో పూర్తి చేయాలని తెలియజేశారు...

## నీతి ఆయోగ్ సీఈవోగా అనురాగ్ జైన్ నియామకం

సీనియర్ ఐఏఎస్ అధికారి అనురాగ్ జైన్‌ను నీతి ఆయోగ్ కొత్త ముఖ్య కార్యనిర్వాహక అధికారి (సీఈవో)గా కేంద్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు కేంద్ర మంత్రివర్గ నియామకాల కమిటీ (ఏసీసీ) ఆమోదం తెలిపింది. ఆయన రెండేళ్లపాటు లేదా తదుపరి ఆదేశాలు వెలువడే వరకు ఈ బాధ్యతలు నిర్వహించనున్నారు.

1989 బ్యాచ్‌కు చెందిన మధ్యప్రదేశ్ క్యాడర్ ఐఏఎస్ అధికారి అయిన అనురాగ్ జైన్‌కు దాదాపు నాలుగు దశాబ్దాల పరిపాలనా అనుభవం ఉంది. కేంద్ర, మధ్యప్రదేశ్ ప్రభుత్వాల్లో పలు కీలక పదవులు నిర్వహించిన ఆయన మౌలిక సదుపాయాల అభివృద్ధి, పారిశ్రామిక విధానాలు, పెట్టుబడుల ప్రోత్సాహం, పరిపాలనా సంస్కరణల అమలులో విశేష అనుభవాన్ని సంపాదించారు. నీతి ఆయోగ్ సీఈవోగా ఆయన కేంద్ర ప్రభుత్వ విధానాల రూపకల్పన, అమలు, రాష్ట్రాలతో సమన్వయం, దీర్ఘకాలిక అభివృద్ధి వ్యూహాల రూపకల్పనలో కీలక పాత్ర పోషించనున్నారు. అలాగే 'వికసిత్ భారత్' లక్ష్య సాధనకు అవసరమైన విధానాల అమలును ముందుకు తీసుకెళ్లడంతో పాటు ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, పారిశ్రామిక వృద్ధి వంటి అంశాలపై నీతి ఆయోగ్ చేపడుతున్న కార్యక్రమాలకు నాయకత్వం వహించనున్నారు.



# గిరిజనులకు ఎలాంటి నష్టం లేకుండా చూసే బాధ్యత కూటమి ప్రభుత్వానిదే






## జీవో -3 కి ప్రత్యామ్నాయం చూపలేని గత జగన్ సర్కార్
## గిరిజన హక్కులకే తొలి ప్రాధాన్యం
## రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి

**విజయవాడ బ్యూరో చీఫ్ జూలై 22 నంది పత్రిక** ఆదివాసీల మనోభావాలకు ఎలాంటి విఘాతం కలగ కుండా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. అమరావతి గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో బుధవారం గిరిజనుల సంక్షేమంపై సమీక్షా సమావేశం మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. గిరిజన సంక్షేమశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఎం. ఎం.నాయక్, గిరిజన సంక్షేమ శాఖ సంచాలకులు భార్గవిల సౌజనంలో జీవో నం 3కి ప్రత్యామ్నాయం పై గిరిజన సంఘాలు ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి లు మాట్లాడుతూ జీవో నం.3 ను గత వైకాపా ప్రభుత్వం హయాంలో 2020లో సర్వోన్నత న్యాయస్థానం లో రద్దు చేసినట్లు పేర్కొన్నారు. దానిపై గత ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేయలేదని తద్వారా ఆదివాసీలకు తీరని నష్టాన్ని మిగిల్చినట్లు పేర్కొన్నారు. ఆదివాసీల జీవన ప్రమాణాలు, విద్యా, ఉపాధి మార్గాలు కోసం జీవో నం 3ను తీసుకువచ్చిన ప్రభుత్వం తెలుగుదేశం అన్నారు. సుమారు 20 సంవత్సరాల పాటూ గిరిజనులు నూరు శాతం ఉద్యోగ అవకాశాలు పొందారంటే దానికి కారణం తెలుగుదేశమే అన్నారు. కాగా సర్వోన్నత న్యాయస్థానం లో జీవో నం:3 ను రద్దు చేసినప్పుడు కూడా ప్రతిపక్ష హోదాలో ఉన్న చంద్రబాబు నాయుడు జగన్ సర్కార్ కి లేఖ రాసినట్లు పేర్కొన్నారు. కానీ వైకాపా ప్రభుత్వం స్పందించడంలో విఫల మైనట్లు పేర్కొన్నారు. కాగా ఇటీవల కాలంలో ఆదివాసీలు ఉద్యమాలు చేయటం పై సమీక్ష నిర్వహించి ప్రజలకు వాస్తవాలు తెలియ జేయాలని సూచించారు. గతంలో కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు ఏదైతే హామీ ఇచ్చారో జీవో నం.3కి ప్రత్యామ్నాయంగా కసరత్తు చేస్తున్నట్లు, తద్వారా న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు. న్యాయస్థానంలో కూడా ఎలాంటి చిక్కులు లేకుండా అన్ని విధాలుగా సక్రమంగా ఉండేలా న్యాయ నిపుణులతో చర్చించి ఆదివాసీలకు అండగా ఉంటామన్నారు. 1/70 చట్టం విషయంలో కూడా ఎలాంటి అపోహలకు పాల్పడొద్దని చట్టానికి వ్యతిరేకంగా ఎక్కడా నష్టం జరగదని పేర్కొన్నారు. బాక్సైట్ తవ్వకాలు విషయంలో కూడా గిరిజనుల అభిప్రాయాలకు ఎలాంటి విఘాతం కలగదని ప్రభుత్వం స్పష్టం చేసినట్లు పేర్కొన్నారు. సమీక్షా సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, గిరిజన శాసనసభ్యులుతో ఏర్పాటు చేసి ప్రత్యామ్నాయ అవకాశాలపై విస్తృతంగా చర్చించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో శాసన సభ్యులు తోయక జగదేశ్వరి, ట్రైకర్ చైర్మన్ బి శ్రీనివాసులు, గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్, రహదారులు భావనల శాఖ డైరెక్టర్ దొన్నుదొర , మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి , న్యాయవాది త్రినాథరావు, టి. బాబురావు నాయుడు, గిరిజన సంఘాల ప్రతినిధులు రామారావు, కుంజా శ్రీను పలువురు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



# యువతకు డ్రైవింగ్ లైసెన్సులు జారీ కి ఎమ్మెల్యే ప్రత్యేక చర్యలు

## లైసెన్స్ ల ఆవశ్యకతపై అవగాహన మరియు జారీకి చర్యలు
## - ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్



**విజయవాడ బ్యూరో చీఫ్ జూలై 22 నంది పత్రిక** చింతలపూడి నియోజకవర్గంలో ఏ విధమైన దళారీలు లేకుండా నేరుగా యువతకు డ్రైవింగ్ లైసెన్సులు ఇచ్చే కార్యక్రమానికి త్వరలో శ్రీకారం చుడుతున్నట్లు శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం ఆయన నూజివీడు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కృష్ణవేణి తో సమావేశమయ్యారు. 18 ఏళ్ళు పూర్తి చేసుకున్న యువతీ యువకులు లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని, వారికి నేరుగా లైసెన్స్ జారీ కోసం దరఖాస్తు స్వీకరించడం రోడ్డు భద్రత నియమావళి తదితర విషయాలపై మరియు డ్రైవింగ్లైసెన్సులు ఉండడంవల్ల కలిగే ప్రయోజనాలు అవగాహనతో పాటు అర్హులైన వారికి ఎల్ ఎల్ అర్ లు ఇచ్చే విధంగా మండలాల వారీగా ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయవలసిందిగా ఎమ్మెల్యే ఆదేశించారు. అందుకు మండలాల వారీగా అర్హులైన యువతి, యువకుల జాబితాలు సిద్ధం చేయాల్సిందిగా మండల విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.

# కూరగాయల విత్తనాల మినీ కిట్ల పంపిణీ ప్రారంభం.

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం బ్యూరో చీఫ్ జూలై 22 నంది పత్రిక** కిచెన్ గార్డెన్ ల ద్వారా కుటుంబ ఆరోగ్యం మెరుగుపరచడంతోపాటు కుటుంబ వ్యయాన్ని కూడా తగ్గించుకోవచ్చని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చేతుల మీదుగా కూరగాయల మినీకిట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రతి ఇంటా పోషకాహార భద్రతే లక్ష్యం గా కిచెన్ గార్డెన్ ల పెంపకాన్ని అలవాటు చేసుకోవాలని అన్నారు. దీనివలన పోషకాహార భద్రతను పెంపొందించుకోవడం, తాజా కూరగాయల సాగును విస్తరించడం వంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరుగుతున్నదని అన్నారు. ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో మిని కిట్లా పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని అన్నారు. ప్రతి కుటుంబం ఇంటి ఆవరణలో కూరగాయలను సాగు చేసి సురక్షితమైన, తాజా, పోషక విలువలు అధికంగా ఉన్న కూరగాయలను స్వయంగా పండించుకోవచ్చని అన్నారు. కిచెన్ గార్డెన్ ల ద్వారా కుటుంబాన్ని మెరుగుపరచడంతోపాటు కుటుంబ వ్యయాన్ని కూడా తగ్గించుకోవచ్చని అన్నారు. ప్రతి కూరగాయల విత్తనాల మినీ కిట్టు ధర 110 రూపాయలు కాగా, ప్రభుత్వం సబ్సిడీతో 55 రూపాయలకే అందించడం జరుగుతుందని అన్నారు. ఈ పథకం ప్రయోజనం పొందేందుకు ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా వివరాలను సమర్పించాలని అన్నారు. మినీ కిట్లో పాలకూర, ఉల్లిపాయ, పచ్చిమిర్చి, అలసంద, బీరకాయ, వంకాయ, సొరకాయ, గోరుచిక్కుడు, బెండకాయ, టమాట విత్తనాలు ఉంటాయని అన్నారు. వీటిని ఇంటి ఆవరణలో వేసి సాగు చేసుకుని కుటుంబ అవసరాలకు తాజా కూరగాయలను ఉత్పత్తి చేసుకోవచ్చని అన్నారు. ఈ పథకానికి సంబంధించిన మరిన్ని వివరాల కోసం ఆసక్తి గల రైతులు, లబ్ధిదారులు జిల్లా ఉద్యానవన శాఖ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి కే కిరణ్ కుమార్, ఉద్యాన శాఖ అధికారి కే ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు

# ప్రజాహితమే ప్రభుత్వ అభిమతం.





## ప్రజాదర్బారుతో ప్రజల వద్దకు పాలన.
## -మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు .
## సమస్యల తక్షణ పరిష్కారాలకు అధికారులకు ఆదేశాలు.

**ఎన్టీఆర్ జిల్లా, మైలవరం బ్యూరో చీఫ్, జూలై 22 నంది పత్రిక** ప్రజాహితమే ప్రభుత్వ అభిమతమని, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తోందని మైలవరం ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. బుధవారం మైలవరంలో నిర్వహించిన ప్రజాదర్బారు కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, ఇళ్ల స్థలాల మంజూరు, భూ సమస్యల పరిష్కారం, హౌసింగ్, రెవెన్యూ, విద్యుత్, తాగునీరు తదితర అంశాలపై అర్జీలు సమర్పించారు. ప్రజల సమస్యలను ఎమ్మెల్యే క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖల అధికారులతో నేరుగా మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు గారు మాట్లాడుతూ, ప్రజల సమస్యలను పరిష్కరించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. "జనహితమే మనహితం" అనే నినాదంతో ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రజల నుంచి వచ్చిన ప్రతి వినతిని బాధ్యతగా తీసుకుని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజాదర్బారు ద్వారా ప్రజలకు ప్రభుత్వంపై మరింత విశ్వాసం పెరుగుతోందని, సమస్యల పరిష్కార ప్రక్రియ వేగవంతమవుతోందని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకుంటున్నామని, అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు. ప్రజల సమస్యలను నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) గారు, కూటమి నాయకులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఎజెండాలో నీట్‌పై చర్చ ఎందుకు లేదు !

తప్పు జరిగినప్పుడు ప్రభుత్వంలో ఎవరు ఉంటే వారినే నిందిస్తారు. వారిమీదే విమర్శలు గుప్పిస్తారు. పాలన బ్రహ్మాండంగా చేస్తుంటే..పకడ్బందీగా చర్యలు తీసుకుని ఉంటే నీట్ పేపర్ ఎందుకు లీక్ అవుతుంది. ఎందుకు దుర్మార్గులు పేపర్ అమ్ముకునేందుకు సాహసిస్తారు. ఇలా చేయడం వల్ల ఎందరో విద్యార్థుల జీవితాలు చిన్నాభిన్నం అయ్యాయి. కొందరు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. ఇదంతా కూడా ప్రభుత్వ వైఫల్యంగానే చూడాలి. అన్ని రాష్ట్రాలు తమంత తాముగా ఎంసెట్ నిర్వహించుకుని, పక్కగా ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తే, దానిని కాదని నీట్‌ను ప్రవేశ పెట్టారు. కేంద్రం ఆంధీనంలోని ఎన్‌టిఎ నీట్ నిర్వహణలో ఎందుకు తప్పుచేసింది. ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరించింది. నిజానికి పేపర్లు లీక్ చేసిన వారిని, అమ్ముకున్న వారిని బహిరంగంగా ఉరితీయాలి. ఇకపోతే ప్రస్తుతానికి వస్తే...పేపర్ లీక్‌లో విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని సోనమ్ వాంగ్‌చుక్ డిమాండ్ చేస్తూ వచ్చారు. దీక్షకు దిగారు, కాక్రోచ్ పార్టీ మొదటి డిమాండ్ ఇదే తమ డిమాండ్ అని ప్రకటించింది. ఢిల్లీలో ఆందోళనకు పిలుపును ఇచ్చింది. అయినా ప్రభుత్వం మొద్దునిద్ర వీడలేదు. దీనిపై ప్రధాని స్పందించలేదు. నిరంతరం విదేశీ పర్యటనలతో గడుపుతున్న ప్రధాని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి మాట్లాడడం లేదు. పార్లమెంట్ సమావేశాలకు ముందే ప్రధాని స్పందించి, సిజెపి నేతలను పిలిచి మాట్లాడడం, నీట్‌పై తీసుకుంటున్న చర్యలను వివరించడం జరిగివుంటే బాగుండేది. నిజానికి సమస్యలను పరిష్కరించడం అన్నది ప్రజల కోసమే కదా. మరి ఎందుకు పెద్దగా స్పందించలేదన్నదే సమస్య. ఇకపోతే కాక్రోచ్ పార్టీ చేస్తున్న ఆందోళనలను హైజాక్ చేసేందుకు కాంగ్రెస్ , రాహుల్ గాంధీ యత్నించారనే చెప్పాలి. విద్యార్థుల ఆందోళనలో దూరడం ద్వారా సమస్యకు రాజకీయం పులిమారు. రాహుల్‌కు సమస్యల పట్ల చిత్తశుద్ది కనిపించడం లేదు. పార్లమెంటులో చర్చించి, ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన పెద్దమనిషి రాజకీయ డ్రామాకు తెరతీసారు. ఇకపోతే అధికార పార్టీ నేతలు చేస్తున్న వాదనలో పసలేదు. నీట్ పేపర్ లీక్ అంశంపై కాంగ్రెస్ పార్టీ విద్యార్థుల భవిష్యత్తుతో రాజకీయాలు చేస్తోందని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తీవ్ర విమర్శలు చేశారు. ప్రభుత్వం పార్లమెంట్‌లో చర్చకు సిద్ధంగా ఉన్నప్పటికీ కాంగ్రెస్ రాజకీయ ప్రదర్శనకే ప్రాధాన్యత ఇచ్చిందని ఆరోపించారు. ప్రధాని నివాసం ఎదుట రాహుల్ గాంధీ నేతృత్వంలో జరిగిన నిరసనపై స్పందించిన బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్, ఇది భారత రాజకీయ చరిత్రలో ఒక చీకటి రోజని పేర్కొంటూ ప్రజాస్వామ్య సంప్రదాయాలను కాంగ్రెస్ ఉల్లంఘించిందని విమర్శించారు. విమర్శించ డానికి ఎన్నయినా చెప్పవచ్చు. నిజానికి నీట్ అంశంపై చర్చను ఎజెండాలో పెట్టివుంటే సమస్య వచ్చి ఉండేది కాదు. ఎందుకు అజెండాలో పెట్టలేదో ముందుగా కేంద్రం వివరణ ఇవ్వాలి.

మొత్తంగా ఇప్పుడు తప్పెవరిదంటే..అధికార పార్టీదే అని చెప్పాలి. సమస్యపై చిత్తశుద్ధి లేకపోవడం వల్లనే దేశ రాజధాని ఢిల్లీ ఆందోళనలతో అట్టుడుకుతోంది. సీజేపీ, కాంగ్రెస్ ధర్నాలతో హైటెన్షన్ నెలకొంది. విద్యార్థులపై లాఠిచార్జ్‌కు నిరసనగా.. ప్రధాని నివాసం దగ్గర 3 గంటలపాటు కాంగ్రెస్ మెరుపుధర్నా నిర్వహించింది. పార్లమెంటు వాయిదా తర్వాత పాదయాత్ర చేసిన కాంగ్రెస్ ఎంపీలు.. నేరుగా ప్రధాని నివాస దగ్గరకు వెళ్లి ధర్నా నిర్వహిచారు. నీట్ పేపర్ లీక్‌పై ప్రధాని, హోంమంత్రి, విద్యాశాఖ మంత్రి రాజీనామాకు రాహుల్ డిమాండ్ చేశారు. కాగా.. రాహుల్, ప్రియాంక సహా.. ఆందోళనకారులను అదుపులోకి తీసుకున్న పోలీసులు.. ఆ తర్వాత రాత్రి విడుదల చేశారు. 'చలో సంసద్' మార్చ్ సందర్భంగా కాక్రోచ్ జనతా పార్టీ నిరసనకారులపై పోలీసుల చర్యలు, కాంగ్రెస్ ధర్నా.. తర్వాత కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మంగళవారం తొలిసారిగా స్పందించారు. ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ విద్యార్థులను రాజకీయ సాధనంగా వాడుకుంటున్నాయని ఆరోపించారు.

# చలో సంసద్‌పై పోలీసుల లాఠిన్యం అత్యవసర చర్చకు సుప్రీం తిరస్కరణ

కాక్రోచ్ జనతాపార్టీ 'చలో సంసద్' మార్చ్‌లో భాగమైన నిరసనకారులపై పోలీసు లాఠీఛార్జ్‌కు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. అయితే.. దాని అత్యవసర విచారణకు అత్యున్నత న్యాయస్థానం నిరాకరించింది. కోర్టు సమయాన్ని వృథా చేయొద్దని.. అలాగే పిటిషనర్ కూడా తన సమయాన్ని వృథా చేసుకోవద్దని ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ సూచించారు. నిరసనకారులపై పోలీసు చర్యకు సంబంధించిన వీడియోల గురించి పిటిషనర్ తరపు న్యాయవాది ప్రస్తావించగా..'మాకు వీడియోలు చూసే సమయం లేదు' అని సీజేఐ వ్యాఖ్యానించారు. ఈ పిటిషన్ అత్యవసర విచారణకు దిల్లీ హైకోర్టు కూడా నిరాకరించిన సంగతి తెలిసిందే. ఈ అంశంలోకి తమను లాగొద్దని వ్యాఖ్యానించింది. దాంతో ఈ వ్యవహారం సుప్రీంకోర్టుకు చేరింది. ఈ లాఠీఛార్జిపై కోర్టు పర్యవేక్షణలో దర్యాప్తు జరిపించాలని పిటిషనర్ కోరారు. నీట్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, విద్యా వ్యవస్థలో సంస్కరణలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) చేపట్టిన చలో పార్లమెంటు తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. వేల మంది సీజేపీ మద్దతుదారులు పార్లమెంటువైపు దూసుకురావడం, బారికేడ్లను దాటి వెళ్లేందుకు ప్రయత్నించడంతో పోలీసులు అడ్డుకుని బాష్పవాయు గోళాలు ప్రయోగించడం, లాఠీఛార్జి చేయడంతో ఆ ప్రాంతం రణరంగాన్ని తలపించింది. పలుచోట్ల రాళ్లు రువ్వడం, ఘర్షణ పడటం, తోపులాటలతో అటు పోలీసులు, ఇటు ఆందోళనకారులు గాయపడ్డారు. చాలా మంది రక్తమోడుతున్న వీడియోలు వైరలయ్యాయి. వీటిని చూపుతూ విచారణ కోరారు. అయితే సుప్రీం ప్రధాన న్యాయమూర్తి వాటిని తిరస్కరించారు. అత్యవసరంగా చర్చించాల్సిన అవసరం లేదని తేల్చి చెప్పారు.

# బాసర ఆలయంలో వరుణయాగం వర్షాలు కురవాలని యాగ నిర్వహణ

చదువుల తల్లి కొలువైన బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవి అమ్మవారి సన్నిధిలో బుధవారం వరుణయాగం నిర్వహించారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు కురియక పోవడంతో వరుణ యాగం చేపట్టారు. ఆలయ స్థానాచార్యులు ప్రవీణ్ పాటక్, ప్రధాన అర్చకులు సంజీవ్ పూజారి ఆధ్వర్యంలో వరుణయాగాన్ని మంగళ వాయిద్యాలతో బాలలయం నుండి వైదికశాల ప్రవేశం అనంతరం గురు ప్రార్థన, వరుణయాగ సంకల్పం, గణపతి పూజ, పుణ్యాహవాచణం, నాంది ముఖం, నవగ్రహ మండప వరుణ కళశస్థాపన, అగ్ని ప్రతిష్ట, వరుణ జపములు స్థాపిత దేవతా పూజ హోమములు, నిర్వహించారు. ఆలయ ఈఓ అంజని దేవి మాట్లాడుతూ వర్షాలు బాగా కురిసి పాడి పంటలు పండి రాష్ట్ర,దేశ ప్రజలు అందరూ ఆనందంగా ఉండాలని దేవాదాయ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఈవో తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఈవో గంగ శ్రీనివాస్, సూపరింటెండెంట్ లు శివరాజ్, సంజీవ రావు, అర్చకులు, వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com